RNI Reg-No. 69176/96

# నేటి మనదేశమ్

తెలుగు దినపత్రిక

Published from Hyderabad and Medchal Malkajgiri
CIRCULATED THROUGHOUT TELANGANA STATE

సంపుటి :31 సంచిక : 247 హైదరాబాద్ సంపాదకులు: కె.ఎస్.రంగశాయి: శనివారం 11-04-2026 పేజీలు : 12 వెల: 1-00

## తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు శుభవార్త

2.1% డీఏను పెంపు



**హైదరాబాద్, ఏప్రిల్ 10 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఈ క్యాలెండర్ సంవత్సరం (2026) నుంచి 2.1% డీఏను పెంచుతున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

మిగతా 2లో..



## పదేళ్లలో తెలంగాణను ఆగం చేశారు

ఇప్పుడేమో ఘనకార్యాలు చేసినట్లు బిల్డప్.... హరీష్ రావు వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి జూపల్లి

**హైదరాబాద్, ఏప్రిల్ 10 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** గత ప్రభుత్వ నాయకులకు సరైన ఆలోచన, అవగాహన లేక రాష్ట్రానికి తీవ్ర నష్టం చేశారని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆరోపించారు. నీళ్లు లేని చోట మాత్రం పదేళ్లలో అనేక ప్రాజెక్టులు కట్టారని విమర్శించారు. కాళేశ్వరం ఇందుకు నిదర్శనమని

మిగతా 2లో..

## డిజిపి ఎదుట లొంగిపోయిన కేశాలు

మొత్తం 42 మంది ఆయుధాలతో లొంగుబాటు

వారికి పునరావాసం కల్పిస్తామన్న శివధర్ రెడ్డి





**హైదరాబాద్, ఏప్రిల్ 10 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** తెలంగాణ పోలీసుల ఎదుట మావోయిస్టు అగ్రనేత, పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ డిప్యూటీ కమాండర్ సోడిమల్ల కేశాలు లొంగిపోయారు. అతనితోపాటు మొత్తం 42 మంది మావోయిస్టులు సరెండర్ అయ్యారు. ఛత్తీస్‌గఢ్- తెలంగాణ సరిహద్దుల్లోని కర్రెగుట్టల నుంచి వచ్చి వీరంతా లొంగిపోయారు. ములుగు, భూపాలపల్లి మీదుగా పోలీసుల వద్దకు వెళ్లి లొంగిపోతున్నట్లు ప్రకటించారు. అనంతరం సరిహద్దుల నుంచి పోలీసులు వీరిని వాహనాల్లో హైదరాబాద్‌కు తరలించారు. మావోయిస్టు నేత హిడ్మా గెరిల్లాను వదిలి దండకారణ్య స్పెషల్ జోన్ కమిటీకి వెళ్లిన తర్వాత బెటాలియన్ బాధ్యతలను బద్సే దేవాకు, కేశాలుకు అప్పగించారు. అయితే, కొన్ని రోజుల కిందటే కమాండర్ దేవా.. తెలంగాణ పోలీసుల ఎదుట లొంగుపోయారు. ఆ తర్వాత బెటాలియన్ బాధ్యతలు నిర్వహిస్తున్న సోడిమల్ల కేశాలు సైతం తాజాగా శుక్రవారం లొంగిపోయారు. ఇతనికి సోడిమల్ల అలియాస్ కేశాలు అలియాస్ నిఖిల్ వంటి పేర్లున్నాయి. ఈ మేరకు తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించారు.మొత్తం 42 మంది మావోయిస్టులు ఆయుధాలతో లొంగిపోయినట్లు తెలిపారు. వీరిలో గెరిల్లా బెటాలియన్ కమాండర్ సోడిమల్ల అలియాస్ కేశాలు అలియాస్ నిఖిల్ ఉన్నారని వెల్లడించారు. తెలంగాణ పోలీసుల ఎదుట ఆయుధాలు, బంగారంతో లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిసినట్లు చెప్పారు. 36 తుపాకులు, ఐదు ఏకే 47లు, నాలుగు ఎస్ఎల్ఆర్‌లు, 1,007 తూటాలతో పోలీసులు ముందు మావోలు లొంగిపోయినట్లు పేర్కొన్నారు. అలాగే 800 గ్రాముల బంగారం సైతం అప్పగించినట్లు వెల్లడించారు. వీరి లొంగుబాటుతో అత్యంత కీలకమైన పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ పూర్తిగా కనుమరుగైనట్లు డీజీపీ శివధర్ రెడ్డి ప్రకటించారు.గత

మిగతా 2లో..

## రష్యాలో చిక్కుకుపోయిన 26 మంది భారతీయులు

సుప్రీం కోర్టులో పిటిషన్



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 10 (ఆర్ఎన్ఎ):** రష్యాలో చిక్కుకుపోయిన 26 మంది భారతీయులను స్వదేశానికి సురక్షితంగా తీసుకొచ్చేలా కేంద్రాన్ని ఆదేశించాలని కోరుతూ సుప్రీం కోర్టు (రాబజూతీవఎవ జశీబతీ)లో పిటిషన్ దాఖలైంది. దీనిని పరిశీలించిన న్యాయస్థానం విచారణకు అంగీకరించింది. అయితే, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని వీరిని రష్యా (=బంంఖు)కు పంపించిన కొందరు ఏజెంట్లు.. వారిని తప్పుదోవ పట్టించారనే ఆరోపణలున్నాయి. ఆ తర్వాత పుతిన్ సైన్యంతో కలిసి ఉక్రెయిన్ యుద్ధంలో పాల్గొనేలా వారిపై ఒత్తిడి తెచ్చారని సమాచారం. రష్యాలో 26 మంది భారతీయులు చిక్కుకుపోయారని, వారి ఆచూకీ తెలుసుకోవడానికి దౌత్యపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ బాధిత కుటుంబాలు సుప్రీం కోర్టును ఆశ్రయించాయి. మాస్కో నిర్బంధంలో ఉన్న వారి ప్రస్తుత పరిస్థితి ఏంటనే విషయాన్ని తెలియజేయాలని అందులో పేర్కొన్నాయి. ఉక్రెయిన్‌తో

మిగతా 2లో..

## ఆపరేషన్ డ్రగ్ ఫ్రీ సిటీపై ఫోకస్

రౌడీ షీటర్లకు డ్రగ్ టెస్టులతో విస్తుపోయే నిజాలు... 75శాతం మంది రౌడీషీటర్లు గంజాయి బానిసలుగా గుర్తింపు

**హైదరాబాద్, ఏప్రిల్ 10 (ఆర్ఎన్ఎ):** హైదరాబాద్ నగరంలో శాంతిభద్రతల పరిరక్షణెళి ధ్యేయంగా పోలీసులు చేపట్టిన 'ఆపరేషన్ డ్రగ్ ఫ్రీ సిటీ' ఇప్పుడు పెను సంచలనం సృష్టిస్తోంది. రౌడీషీటర్ల ఆగడాలకు అడ్డుకట్ట వేసేందుకు నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ తీసుకున్న సాహసోపేత నిర్ణయం ఇప్పుడు నేరగాళ్ల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తోంది. భాగ్యనగరంలో పెరుగుతున్న నేరాలకు మత్తు పదార్థాలే కారణమని గుర్తించిన పోలీసులు, రౌడీషీటర్ల పని పట్టేందుకు సరికొత్త వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రౌడీషీటర్లను పిలిపించి వారికి డ్రగ్ కిట్స్ ద్వారా పరీక్షలు నిర్వహించడంతో విస్తుపోయే నిజాలు వెలుగు చూశాయి. సీపీ సజ్జనార్ ఆదేశాలతో రౌడీషీటర్లకు డ్రగ్ టెస్టులు నిర్వహించారు. నగరంలో ప్రస్తుతం 1,300 మందికి పైగా రౌడీషీటర్లు ఉన్నారు. వారిలో 250 మందికిపైగా డ్రగ్ టెస్టులు నిర్వహించారు. 190 మందికి గంజాయి పాజిటివ్ వచ్చినట్లు పోలీసులు నిర్ధారించారు. ఈ రౌడీషీటర్లకు గంజాయి ఎక్కడి నుంచి సరఫరా అవుతోంది? దీని వెనుక ఉన్న ప్రధాన ముఠాలు ఎవరు? అనే కోణంలో





పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. పాజిటివ్ వచ్చిన వారిని వెంటనే రీహ్యాబిటేషన్ కేంద్రాలకు తరలిస్తూనే, నగరంలో ఈ మత్తు నెట్‌వర్క్‌ను పూర్తిగా ఛేదించేందుకు పోలీసులు రంగంలోకి దిగారు. నగర ప్రజల భద్రత కోసం ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని పోలీసు ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోని రౌడీషీటర్లందరినీ నిశితంగా గమనిస్తున్న పోలీసులు, వారి ప్రవర్తనలో మార్పులు రావడానికి ప్రధాన కారణం మత్తు పదార్థాలని తేల్చారు. కమిషనరేట్ పరిధిలో సుమారు 1300 మంది రౌడీషీటర్లు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. మొదటి విడతలో సుమారు 250 మందికి డ్రగ్ పరీక్షలు నిర్వహించారు. పరీక్షలు చేసిన 250 మందిలో ఏకంగా 190 మందికి పాజిటివ్ వచ్చినట్లు సమాచారం. అంటే సుమారు 75శాతం మంది రౌడీషీటర్లు మత్తుకు బానిసైనట్లు

మిగతా 2లో..

## రాజ్యసభ సభ్యుడిగా నితీశ్ ప్రమాణం



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 10 (ఆర్ఎన్ఎ):** బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ శుక్రవారం రాజ్యసభ సభ్యునిగా ప్రమాణస్వీకారం చేశారు. రాజ్యసభ ఛైర్మన్ సి.పి రాధాకృష్ణన్ తన ఛాంబర్‌లో నితీష్‌కుమార్ చేత ప్రమాణస్వీకారం చేయించారు. నితీష్‌కుమార్ హిందీలో ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి, రాజ్యసభ నేత జెపి నడ్డా, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, న్యాయశాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్‌లు హాజరయ్యారు. అలాగే జెడియు నేత, ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సంజరు కుమార్ ఝా, కాంగ్రెస్ నేత జైరాం రమేష్, బిజెపి ఎంపి మాజీ కేంద్రమంత్రి అయిన రాజీవ్ ప్రతాప్ రూడీ తదితరులు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యారు. ఎన్‌డిఎ తదుపరి బీహార్ సిఎం ఎవరనేది త్వరలోనే వెల్లడించనుంది. బహుశా ఏప్రిల్ 14న కొత్త ముఖ్యమంత్రిని ఎన్‌డిఎ ఎన్నుకునే అవకాశం ఉంది.

## పిచ్చి వాగుడు వాగితే ఖబర్దార్

■అంగన్‌వాడీలకు సెల్‌ఫోన్లపై దుష్ప్రచారమా

■మండిపడ్డ మంత్రి సీతక్క



**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 10 (ఆర్ఎన్ఎ):** అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేయడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని స్త్రీ శిశు సంక్షేమ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి సీతక్క అన్నారు. అంగన్వాడీ అంటే అమ్మఒడి అంటూ సీతక్క అభివర్ణించారు. మినీ అంగన్వాడీలను కాంగ్రెస్ ప్రభుత్వం అప్ గ్రేడ్ చేసిందని.. ఆ టీచర్లకు ఇప్పుడు రూ.2 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్లు కూడా ఇస్తున్నామని పేర్కొన్నారు. అంగన్వాడీలకు గతంలో సెలవులు కూడా ఉండేవి కాదని.. కాంగ్రెస్ సర్కార్‌లో వారికి

మిగతా 2లో..


## మహిళలకు రూ.3వేలు, ఆరు నెలల్లో యూసీసీ అమలు

బెంగాల్‌లో 'సంకల్ప్ పత్ర' పేరుతో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా భాజపా మ్యానిఫెస్టో

**కలకత్తా, ఏప్రిల్ 10 (ఆర్ఎన్ఎ):** పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో భాజపా తన మ్యానిఫెస్టోను విడుదల చేసింది. 'సంకల్ప్ పత్ర' పేరుతో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా శుక్రవారం దీన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వంపై అమిత్‌షా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ ప్రభుత్వ 15 ఏళ్ల పాలన పశ్చిమబెంగాల్‌కు ఒక పీడకల అని అభివర్ణించారు. రాష్ట్ర ప్రజలు ప్రస్తుతం భయంతో జీవిస్తున్నారని.. వారు మార్పు కోరుకుంటున్నారని అమిత్‌షా అన్నారు. తాము అధికారంలోకి వచ్చాక బెంగాల్‌లోని అన్నివర్గాలను నిరాశ నుంచి బయటపడేస్తామన్నారు. పంట నష్టాల కారణంగా సతమతమవుతున్న రైతులు, నిరుద్యోగ యువత, భయంతో జీవిస్తున్న మహిళలకు కొత్త దారి చూపిస్తామన్నారు. కాగా.. బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు ఏప్రిల్ 23, 29న రెండు విడతలుగా జరగనున్నాయి. మే 4న ఓట్ల లెక్కింపు ఉండనుంది.

**మ్యానిఫెస్టోలోని ముఖ్యాంశాలు..**

- గోవుల అక్రమ రవాణాపై కఠిన చర్యలు



- బెంగాల్‌లో చొరబాటుదారులపై జీరో టోలరెన్స్
- ఆరు నెలల్లో ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ) అమలు
- ఉద్యోగులకు 7వ వేతన సంఘం అమలు
- ఐదేళ్లలో కోటి కొత్త ఉద్యోగాలు
- స్వయంఉపాధి అవకాశాలు
- నిరుద్యోగ యువతకు నెలకు రూ.3వేలు
- మహిళలకు ప్రతినెలా రూ.3వేలు ఆర్థిక సాయం
- మహిళల కోసం ప్రత్యేక పోలీస్ బెటాలియన్లు
- రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు

## యమునా నదిలో పడవ బోల్తా..

పలువురి మృతి



**మథుర, ఏప్రిల్ 10 (ఆర్ఎన్ఎ):** ఉత్తర్‌ప్రదేశ్‌లోని మథురలో పెను విషాదం చోటుచేసుకుంది. బృందావన్‌లోని యమునా నదిలో పడవ బోల్తా పడిన ఘటనలో పదుల సంఖ్యలో పర్యాటకులు గల్లంతయ్యారు. రంగంలోకి దిగిన పోలీసులు స్థానికుల సహాయంతో ఘటనాస్థలంలో ముమ్మరంగా సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. ఈ ఘటనలో ఆరు మృతదేహాలను వెలికి తీయగా.. 17 మందిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చి

మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయిలు

## తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు శుభవార్త

ప్రకటించారు. ఇంతకు ముందు 50.7% డీఏ ఉండగా.. ఇప్పుడు అది 52.8%కి పెరిగింది. పెరిగిన డీఏ జనవరి 1, 2026 నుంచి అమల్లోకి రానుంది. పెరిగిన డీఏ ద్వారా ఆర్టీసీపై ప్రతి నెల రూ.2.82 కోట్ల అదనపు భారం పడనుంది. డీఏ పెంపు సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, ఇతర ఉన్నతాధికారులు కృతజ్ఞతలు తెలిపారు.

## డిజిపి ఎదుట లొంగిపోయిన కేశాలు

ఏడాదిన్నర కాలంలో 763 మంది మావోయిస్టులు లొంగిపోయినట్లు డీజీపీ శివధర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం 42 మంది మావోయిస్టులు ఆయుధాలతో సహా డీజీపీ ఎదుట లొంగిపోయారు. వీరిలో బెటాలియన్ డిప్యూటీ కమాండర్ కేశాలు కూడా ఉన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో కూంబింగ్ పెరగడంతో మావోయిస్టులు తెలంగాణ పోలీసులను ఆశ్రయించారు. లొంగిపోయిన వారిలో ఒక్కరు మాత్రమే తెలంగాణకు చెందివారు కాగా.. ఎక్కువమంది ఛత్తీస్‌గఢ్‌కు చెందినవారే. 'లొంగిపోయిన వారికి పునరావాస ప్యాకేజీ కింద రూ.1.93 కోట్లు అందజేస్తున్నాం. సీఎం ఆదేశాల మేరకు ఆరోగ్యకార్డులు అందజేస్తాం. తెలంగాణకు చెందిన వాళ్లు సెంట్రల్ కమిటీలో 11 మంది ఉండేవారు. ఇప్పుడు ఇద్దరున్నారు. స్టేట్ కమిటీలో తెలంగాణ వాళ్లు 24 మంది ఉండేవారు. ఇప్పుడు ఇద్దరే ఉన్నారు. వాళ్లు కూడా లొంగిపోవాలని పిలుపునిస్తున్నాం అని డీజీపీ శివధర్‌రెడ్డి పేర్కొన్నారు.

## రష్యాలో చిక్కుకుపోయిన 26 మంది భారతీయులు

రష్యా చేస్తోన్న యుద్ధంలో వీరు పాల్గొనాల్సి వచ్చిందని.. కొందరు గాయపడటం, మరికొందరు నిర్బంధంలో ఉన్నట్లు తెలిసిందని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. పిటిషనర్ల విజ్ఞప్తిని పరిశీలించిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం.. కేంద్రాన్ని వివరణ కోరింది. ఈ పిటిషన్‌ను పరిశీలించి, కేంద్రం నుంచి సూచనలు తీసుకుంటామని ప్రభుత్వ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు తెలియజేశారు. ఇందుకు అంగీకరించిన న్యాయస్థానం.. ఈ నెల చివరలో దీనిపై విచారణ చేపడతామని తెలిపింది.

## పిచ్చి వాగుడు వాగితే ఖబర్దార్

సెలవులు ఇస్తున్నట్లు మంత్రి సీతక్క వెల్లడించారు. అంగన్వాడీ కేంద్రాలను ఏర్పాటు చేసిన ఘనత మాజీ ప్రధాని, దివంగత ఇందిరా గాంధీకి దక్కుతుందని ప్రశంసించారు. మహిళా శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్‌లో అంగన్వాడీ టీచర్లకు మంత్రి సీతక్క స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేశారు. స్మార్ట్ ఫోన్ల పంపిణీ సందర్భంగా తనపై వస్తున్న ఆరోపణలను సీతక్క ఖండించారు. తనపై కొంతమంది పిచ్చి వాగుడు వాగుతున్నారని ఆగ్రహించారు. అసత్య ప్రచారాలతో అబద్ధాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. సెల్ ఫోన్ల కొనుగోలుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆన్ లైన్ టెండర్లు వేసిందని.. ఎక్కడా అవినీతి జరగలేదన్నారు. కేంద్రం ఇచ్చిన గైడ్ లైన్ల ద్వారా మాత్రమే రూ.11,600 తక్కువ రేటుతో సెల్ ఫోన్లు ఇస్తున్నామని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం ఫోన్లు కొన్నది రూ.11 వేలకే అయితే రూ.14 వేలకు కొన్నట్లుగా ప్రచారం చేస్తున్నారని ఆగ్రహించారు సీతక్క. పేదలకు మంచి చేసే తమ లాంటి వాళ్ల మీద చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్న వారికి లీగల్ నోటీసులు ఇస్తామని మంత్రి హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏ పని చేసినా గత ప్రభుత్వ పాలకులకు నిద్రపట్టడం లేదని విమర్శించారు. నిజాలు ఉంటే నిరూపించాలని, అంతేగాని బట్ట కాల్చి మీద వేస్తామంటే ఊరుకునే పరిస్థితి లేదని మంత్రి సీతక్క హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

## యమునా నదిలో పడవ బోల్తా..

ఆస్పత్రికి తరలించినట్లు జిల్లా మెజిస్ట్రేట్ చంద్ర ప్రకాశ్ సింగ్ తెలిపారు. వీరంతా పంజాబ్‌కు చెందిన వారని తెలుస్తోంది. వేగంగా వీస్తున్న గాలుల కారణంగా నది మధ్యలో పడవ అదుపు తప్పిందని.. అనంతరం సీ ఘాట్ వద్ద ఉన్న పాంటూన్ వంతెనను ఢీకొట్టడంతో బోల్తా పడినట్లు ప్రాథమిక నివేదికలో తేలిందన్నారు. ఈ ఘటనలో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది

**ప్రధాని మోదీ దిగ్భ్రాంతి**

పడవ ప్రమాదంపై ప్రధాని నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని స్థానిక యంత్రాంగాన్ని ఆదేశించారు.

## ఆపరేషన్ డ్రగ్ ఫ్రీ సిటీపై ఫోకస్

స్పష్టమవుతోంది. పాజిటివ్ వచ్చిన వారిలో ఎక్కువ మంది గంజాయికి అలవాటు పడినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. నేరస్థులను కేవలం జైలుకు పంపడం ద్వారా మార్పురాదని సీపీ సజ్జనార్ భావించారు. ఈ సమస్యను మూలాల నుంచి తొలగించాలని నిర్ణయించారు. డ్రగ్స్ పాజిటివ్ వచ్చిన రౌడీషీటర్లను పోలీసులు వెంటనే రీహాబిలిటేషన్ కేంద్రాలకు తరలిస్తున్నారు. వారిని మత్తు నుంచి బయట పడేసి, సాధారణ పౌరులుగా మార్చడమే దీని ముఖ్య ఉద్దేశం. వెస్ట్ జోన్ పరిధిలో 20 మందికి పాజిటివ్ రావడంతో బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో వారిని ఉంచి విచారిస్తున్నారు. రౌడీషీటర్లకు గంజాయి, ఇతర డ్రగ్స్ ఎక్కడి నుంచి అందుతున్నాయి?, వీటి వెనుక ఉన్న ప్రధాన నిందితులు ఎవరు? అనే కోణంలో పోలీసులు కూపీ లాగుతున్నారు. మత్తు పదార్థాల ప్రభావంతో రౌడీషీటర్లు విచక్షణ కోల్పోయి దాడులు, హత్యలు, బెదిరింపులకు పాల్పడుతున్నట్లు పోలీసులు గుర్తించారు. మత్తులో ఉన్నప్పుడు నేరం చేసేందుకు ఏమాత్రం వెనుకాడకపోవడంతో భాగ్యనగరంలో అశాంతి నెలకొంటోంది. ఈ క్రమంలో డ్రగ్ టెస్టులు నిర్వహించడం ద్వారా వారిని కట్టడి చేయడమే కాకుండా, మత్తు నెట్‌వర్క్‌ను ఛేదించవచ్చని పోలీసులు భావిస్తున్నారు. హైదరాబాద్ నగరాన్ని డ్రగ్స్ రహితంగా మార్చేందుకు ఈ ఆపరేషన్ నిరంతరం కొనసాగుతుందని పోలీసులు స్పష్టం చేశారు. కేవలం రౌడీషీటర్లే కాకుండా, డ్రగ్స్ సరఫరా చేసే పెడ్లర్లపై కఠినమైన పీడీ యాక్ట్ ప్రయోగించేందుకు సిద్ధమవు తున్నారు. నగరంలో శాంతికి విఘాతం కలిగించే వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని పోలీసులు స్పష్టం చేశారు. ముఖ్యంగా యువతను పక్కదారి పట్టిస్తున్న మత్తు మహమ్మారిని అంతం చేసేందుకు ప్రజలు కూడా సహకరించాలని సూచించారు.

# పదేళ్లలో తెలంగాణను ఆగం చేశారు

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. పలమూరులో పదేళ్లుగా ఒక్క పని చేయలేదని అన్నారు. బీఆర్ఎస్ పార్టీకి ధనిక రాష్ట్రం అప్పగిస్తే, రూ.8 లక్షల కోట్లు ఎందుకు అప్పు చేశారని విమర్శించారు. పాలమూరు ప్రాజెక్టు కాలువలకు ఇంకా అనుమతే రాలేదన్న జూపల్లి.. పాలమూరు ప్రాజెక్టుపై రాజకీయాలు చేస్తోంది మీరా? మేమా? అని నిలదీశారు. పాలమూరు ప్రాజెక్టును 80శాతం పూర్తి చేశామని అబద్దాలు చెబుతున్నారని మండిపడ్డారు. అబద్దాలతోనే పాలన చేశారని, ప్రజలను మోసం చేశారని అన్నారు. హరీష్ వ్యాఖ్యలపై మంత్రి మండిపడ్డారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పనులు 80 శాతం పూర్తయ్యాయని హరీశ్‌రావు చెబుతున్న మాటల్లో ఏమాత్రం వాస్తవం లేదని మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. రూ.80 వేల కోట్ల అంచనా వ్యయం ఉన్న ప్రాజెక్టులో కేవలం రూ.25 వేల కోట్లు ఖర్చు చేసి 80 శాతం పనులు ఎలా పూర్తి చేశారని నిలదీశారు. కనీసం కాలువల నిర్మాణం పూర్తి చేయలేదని, భూసేకరణ చేపట్టలేదని, పరిపాలనా అనుమతులు కూడా లేవని విమర్శించారు. ఎన్నికల ముందు హడావుడిగా పంపులు ఆన్ చేసి ప్రజలను వంచించారు తప్ప, ఒక్క ఎకరాకైనా నీళ్లు ఇచ్చారా? అని ప్రశ్నించారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం పాలమూరుపై రూ. 7 వేల కోట్లు ఖర్చు చేస్తే, ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు రూ. 8,300 కోట్లు వెచ్చించాయని గుర్తు చేశారు. గొల్లపల్లి రిజర్వాయర్ భూసేకరణలో భాగంగా 2.5 శాతం మంది రైతులకు మాత్రమే నష్టం వాటిల్లుతోందని... కానీ 97.5 శాతం మంది రైతులకు ప్రయోజనం చేకూరుతోందని తెలిపారు.

## నేడు ఇస్లామాబాద్‌లో శాంతి చర్చలు

### నగరంలో రెడ్ అలర్ట్ ప్రకటన... భారీగా బందోబస్తు ఏర్పాటు

**ఇస్లామాబాద్,ఏప్రిల్10(ఆర్ఎన్ఎ):** అమెరికా-ఇరాన్ కాల్పుల విరమణకు అంగీకరించినా.. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మాత్రం తొలగిపోలేదు. సీజ్‌ఫైర్ వేళ.. శాంతి చర్చలకు పాకిస్థాన్ ఆతిథ్యం ఇస్తోంది. ఏప్రిల్ 11న శనివారం రాజధాని ఇస్లామాబాద్‌లో ఈ చర్చలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ హై అలర్ట్‌లోకి వెళ్లిపోయింది. ప్రభుత్వ భవనాలు, కీలక రహదారి మార్గాల వద్ద భద్రతా బలగాలు పహారా కాస్తున్నాయి. రాజధానిలోని రెడ్‌జోన్ చుట్టూ కట్టుదిట్టమైన భద్రత కొనసాగుతోంది. అక్కడ పరిమిత సంఖ్యలోనే జనసంచారం కనిపిస్తోంది. ఇస్లామాబాద్‌లో దేశ పార్లమెంట్, కీలక ప్రభుత్వ కార్యాలయాలు, లగ్జరీ హోటళ్లు, ఎంబసీలు, విదేశీ సంస్థల కార్యాలయాలున్న ప్రాంతాన్ని రెడ్‌జోన్‌గా పిలుస్తారు. ఈ చర్చల నేపథ్యంలో గురువారం, శుక్రవారం ఇస్లామాబాద్‌లో సెలవు ప్రకటించారు. దుకాణాలు మూతపడ్డాయి. తమ మధ్యవర్తిత్వంతోనే రెండు వారాల పాటు కాల్పుల విరమణ జరిగిందని చెప్పిన పాకిస్థాన్ . ఇప్పుడు ఇరుదేశాల మధ్య శాంతిచర్చలకు ఆతిథ్యం ఇస్తోంది. ఉపాధ్యక్షుడు జేడీవాన్స్ నేతృత్వంలోని బృందం అమెరికా తరఫున చర్చల్లో పాల్గొననున్నట్లు తెలుస్తోంది. ఇక ఇరాన్ వైపు నుంచి విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ, పార్లమెంట్ స్పీకర్ ఘాలిబాఫ్ పాక్ బయల్దేరారంటూ అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఈ వార్తలను ఇరాన్ ఖండించింది. వారిద్దరూ తమ రాజధాని టెహ్రాన్‌లోనే ఉన్నారని చెప్పింది. ఒకవేళ చర్చలంటూ జరిగితే.. హర్మూజ్‌పై నియంత్రణ, తమ దేశంపై ఉన్న ఆంక్షల నుంచి ఉపశమనం, తన మిత్రపక్షాలపై దాడులు చేయకూడదంటూ 10 పాయింట్ల డిమాండ్ల పైనే ఇరాన్ పట్టుబట్టే అవకాశం ఉంది. ఇక, లెబనాన్‌లోని ఇరాన్ మిత్రపక్షం హెజ్‌బొల్లా గ్రూప్‌పై ఇజ్రాయెల్ దాడులు మాత్రం ఆగడం లేదు. సీజ్‌÷ర్ ప్రకటన తర్వాతే అక్కడ మారణహోమం సృష్టించింది. అమెరికా-ఇరాన్ మధ్య ఉన్న అపనమ్మకం, ఇజ్రాయెల్ దూకుడు కారణంగా ఈ చర్చల్లో పురోగతిని ఆశించలేమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## తదుపరి డిజిపిగా సివి ఆనంద్ ?


### పభుత్వ పరిశీలనలో ఆయన పేరు



**హైదరాబాద్, ఏప్రిల్ 10 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్రానికి కొత్త పోలీస్ బాస్ నియామక ప్రక్రియ తుది దశకు చేరుకుంది. 1991వ బ్యాచ్‌కు చెందిన సీనియర్ ఐపీఎస్ అధికారి సి.వి. ఆనంద్ తెలంగాణ రాష్ట్ర తదుపరి పూర్తిస్థాయి డీజీపీగా బాధ్యతలు చేపట్టే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని సమాచారం. ప్రస్తుతం రాష్ట్రంలో ఇన్-చార్జ్ డీజీపీగా కొనసాగుతున్న బి. శివధర్ రెడ్డి ఈ నెల 31న పదవీ విరమణ చేయనుండటంతో, ఆ స్థానంలో శాశ్వత ప్రాతిపదికన కొత్త అధికారిని నియమించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఈ నియామకం కోసం రాష్ట్రం పంపిన ఐదుగురు అధికారుల జాబితాను పరిశీలించిన యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ , ముగ్గురు అధికారులతో కూడిన ప్యానెల్‌ను రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. ఆ జాబితాలో సి.వి. ఆనంద్‌తో పాటు కేంద్ర ఇంటలిజెన్స్ బ్యూరో స్పెషల్ డైరెక్టర్‌గా ఉన్న వినాయక ప్రభాకర్ ఆప్టే , తెలంగాణ జైళ్ల శాఖ డీజీగా ఉన్న సౌమ్య మిశ్రాల పేర్లు ఉన్నాయి. అయితే, ప్రస్తుత డీజీపీ శివధర్ రెడ్డి పేరు ఈ సిఫార్సు జాబితాలో లేకపోవడంతో ఆయన పదవీ విరమణ అనివార్యం కాగా, సీనియారిటీ , రాష్ట్రంలో సుదీర్ఘ కాలం వివిధ హోదాల్లో పనిచేసిన అనుభవం దృష్ట్యా సి.వి. ఆనంద్ పేరుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. గతంలో రెండుసార్లు డీజీపీ పదవికి ఆయన పేరు పరిశీలనలోకి వచ్చినప్పటికీ సాంకేతిక కారణాల వల్ల అవకాశం దక్కలేదు, కానీ ఈసారి సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం శాశ్వత ప్రాతిపదికన ఆయన నియమితులయ్యే అవకాశం ఉంది. ఈ నియామకానికి సంబంధించిన అధికారిక ఉత్తర్వులు ఈ నెల 14వ తేదీ తర్వాత వెలువడే సూచనలు కనిపిస్తున్నాయి. ఒకవేళ సి.వి. ఆనంద్ బాధ్యతలు చేపడితే, ఆయన పదవీ కాలం 2028 మే వరకు ఉంటుంది. మరోవైపు, మహిళా అధికారులకు కూడా ప్రాధాన్యత ఇస్తూ హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఒక మహిళా డీజీ స్థాయి అధికారిని నియమించాలని ప్రభుత్వం యోచిస్తోంది. హైకోర్టు ఆదేశాల ప్రకారం ఏప్రిల్ 13 నాటికి డీజీపీ నియామకంపై తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉండటంతో, త్వరలోనే రాష్ట్ర పోలీస్ శాఖలో ఈ కీలక మార్పు చోటుచేసుకోనుంది.

## అన్నా.. నన్ను దేవుడే పంపిండు... మీతో కలిసి పని చేయమని చెప్పిండు

### ఎర్రవల్లిలో కెసిఆర్‌తో జీవన్ రెడ్డి భేటీ... ఆప్యాయంగా ఆలింగనం చేసుకుని పలకించిన కెసిఆర్



**గజ్వేల్, ఏప్రిల్ 10 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి కేసీఆర్‌ను పలకరిస్తూ భావోద్వేగానికి లోనయ్యారు. ' అన్నా.. నన్ను దేవుడే పంపిండు. మీతో కలిసి పని చేయమని' అంటూ కేసీఆర్‌ను ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరిని నిరసిస్తూ కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన జీవన్ రెడ్డి , కుమారులు, జగిత్యాల జడ్పీ మాజీ చైర్ పర్సన్ వసంత సురేశ్ దంపతులు కేసీఆర్‌ను కలిసినవారిలో ఉన్నారు. ఈ సందర్భంగా ఇరువురు పలు అంశాలపై చర్చించారు. తాజా రాజకీయాలు, కాంగ్రెస్ తీరును ఆయన కెసిఆర్‌తో పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎర్రవెల్లిలోని కేసీఆర్ నివాసానికి తొలిసారి వచ్చిన జీవన్ రెడ్డిని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్, ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎల్ రమణ, ఎమ్మెల్యే డా. కె.సంజయ్, మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, మాజీ ఎమ్మెల్యే కె. విద్యాసాగర్ రావు, పార్టీ నేతలు గ్యాదరి బాలమల్లు, మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు.' తెలంగాణకు నష్టం జరుగుతున్న సమయంలో మీతో కలిసి పనిచేయాల్సిన అవసరమున్నదని, మీతో కలిసి పనిచేయమని దేవుడే నన్ను మీదగ్గరికి పంపించిండు. చాలా గ్యాప్ తర్వాత ఇన్నాళ్ల కైనా మీతో కలిసిపనిచేసే అవకాశం రావడం సంతోషంగా ఉంది' అంటూ మనసులోని మాటను వ్యక్తం చేశారు. ఈ సంధ్బంగా జీవన్‌రెడ్డిని కేసీఆర్ సన్మానించారు. జీవన్ రెడ్డి కూడా కెసిఆర్‌కు శాలువా కప్పి సన్మానించారు. కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేతగా ఉండి, తెలంగాణ తనానికి దర్పణంగా నిలిచే జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరడం, కేసీఆర్‌ను 'అన్నా' అని సంబోధిస్తూ భావోద్వేగానికి లోనవ్వడం చూస్తుంటే.. రాబోయే రోజుల్లో రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు సంభవించబోతున్నాయని స్పష్టమవుతోంది. ముఖ్యంగా ఉత్తర తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి ఈ చేరిక ఒక పెద్ద ఊతమివ్వనుంది.

## హెచ్‌ఐవి రక్తం ఎక్కించిన ఘటన... ఆత్మహత్య చేసుకున్న యువతి

**హైదరాబాద్, ఏప్రిల్ 10 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ప్రేమించిన అమ్మాయికి హెచ్‌ఐవీ రక్తం ఎక్కించిన ఘటనలో సదరు యువతి రమణి(23) ఆత్మహత్య చేసుకుంది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. మేడ్చల్ జిల్లా అన్నోజిగూడ రాజీవ్ గృహకల్పలోని తమ ఇంట్లో రమణి ఆత్మహత్యకు పాల్పడింది. పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ ఘటన తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన రమణి.. ఎదులాబాద్‌లోని ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ చదువుతోంది. అయితే, సమీప బంధువైన మనోహర్‌తో ఆమెకు నిశ్చితార్థం చేశారు కుటుంబసభ్యులు. పెళ్లికి అంతా సిద్ధమైన తర్వాత వైద్య పరీక్షల్లో అతనికి ఎయిడ్స్ ఉందని తేలింది. దీంతో యువతి కుటుంబసభ్యులు మనోహర్‌తో పెళ్లికి నిరాకరించారు. ఇది మనసులో పెట్టుకున్న నిందితుడు తనను వివాహం చేసుకోవాలని రమణిని పలుమార్లు బలవంతం చేశాడు. ఆమె ఒప్పుకోక పోవడంతో ఈ ఏడాది మార్చి 11న ఇంట్లో యువతి ఒంటరిగా ఉన్న సమయంలో వచ్చి బలవంతంగా హెచ్‌ఐవీ రక్తాన్ని ఎక్కించాడు. అనంతరం మనోహర్ అక్కడ్నుంచి పారిపోయాడు.

## నేడు లేదా రేపు ఇంటర్ ఫలితాలు

**హైదరాబాద్, ఏప్రిల్ 10 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** తెలంగాణ ఇంటర్మీడియట్ ఫలితాల విడుదలపై నెలకొన్న ఉత్కంఠకు తెరపడనుంది. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం, రాష్ట్ర విద్యాశాఖ ఏప్రిల్ 12న ఆదివారం ఫలితాలను వెల్లడించేందుకు రంగం సిద్ధం చేసినప్పటికీ, పలు జాతీయ స్థాయి నివేదికల ప్రకారం ఒక రోజు ముందే అంటే ఏప్రిల్ 11న శనివారం కూడా ఫలితాలు వచ్చే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది. ఈ ఏడాది ఫిబ్రవరి 26 నుంచి మార్చి 18 వరకు జరిగిన వార్షిక పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 9.9 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. ప్రథమ , ద్వితీయ సంవత్సరాల ఫలితాలను ఒకేసారి విడుదల చేసేందుకు బోర్డు అన్ని కసరత్తులు పూర్తి చేసింది. విద్యార్థులు తమ ఫలితాలను విడుదలైన వెంటనే అధికారిక వెబ్‌సైట్లలో హాల్ టికెట్ నంబర్‌ను నమోదు చేసి మార్కుల మెమోను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

## కాలిన నోట్ల కట్ట ల వ్యవహారం

### పదవికి రాజీనామా చేసిన జస్టిస్ యశ్వంత్ వర్మ

**న్యూఢిల్లీ,ఏప్రిల్10(ఆర్ఎన్ఎ):** అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ తన పదవికి రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పంపారు. ఢిల్లీలోనితన నివాసంలో కాలిన నోట్ల కట్టలు దొరికిన ఘటనలో ఆయనను తొలగించేందుకు అభిశంసన ప్రక్రియకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే తాజా పరిణామం చోటుచేసుకుంది. గతేడాది మార్చి 14న ఢిల్లీ హైకోర్టు జడ్జిగా ఉన్న సమయంలో జస్టిస్ వర్మ నివాసంలో భారీగా నోట్ల కట్టలు బయటపడటం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. దీని ఫలితంగా 2025 జులైలో లోక్‌సభలో 145 మంది, రాజ్యసభలో 63 మంది ఎంపీలు ఆయనపై అభిశంసన తీర్మానానికి నోటీసులు ఇచ్చారు. దీంతో లోక్‌సభ స్పీకర్ ఆరోపణలపై దర్యాప్తు చేసేందుకు ముగ్గురు సభ్యులతో కూడిన విచారణ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ ఏర్పాటును జస్టిస్ వర్మ సుప్రీంకోర్టులో సవాలు చేశారు. అయితే, ఆయన పిటిషన్‌ను జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ సతీశ్ చంద్ర శర్మలతో కూడిన ధర్మాసనం తోసిపుచ్చింది. అంతకుముందు సుప్రీంకోర్టు అంతర్గత కమిటీ ఇచ్చిన నివేదికను సవాల్ చేసినా ఆయనకు చుక్కెదురైన విషయం తెలిసిందే. దీంతో ఇక లాభం లేదనుకుని ఆయన రాజీనామా చేసినట్లు తెలుస్తోంది.

## 13 ఏళ్ల బాలికపై లైంగిక దాడి

**హైదరాబాద్, ఏప్రిల్ 10 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** నగరంలోని కాచిగూడలో దారుణం చోటు చేసుకుంది. 13 ఏళ్ల బాలికపై 15 ఏళ్ల బాలుడు లైంగికదాడికి పాల్పడ్డాడు. ఇన్‌స్టాగ్రామ్‌లో బాలికకు పరిచయమైన నిందితుడు.. ఆమెతో స్నేహం పెంచుకొని లైంగిక దాడి చేశాడు. ఈ కేసులో బాలుడిని అరెస్టు చేసిన పోలీసులు.. అతడిని జువైనల్ హోమ్‌కు తరలించారు.

## ఆటోకు మంగ్లీ ఎక్స్‌ప్రెస్ పేరు

### అభిమాని ప్రేమకు గాయని ఫిదా

**హైదరాబాద్, ఏప్రిల్ 10 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** తెలంగాణ జానపద గీతాలకు ప్రత్యేక గుర్తింపు తెచ్చిన ప్రముఖ గాయని మంగ్లీ అభిమానుల మనసు గెలుచుకుంది. తాజాగా ఆమె ఓ అభిమానికి ఇచ్చిన సర్ప్రైజ్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మంగ్లీకి వీరాభిమాని అయిన ఓ ఆటో డ్రైవర్ తన ఆటోకు 'మంగ్లీ ఎక్స్‌ప్రెస్' అని పేరు పెట్టి తన అభిమానాన్ని ప్రత్యేకంగా చూపించాడు. ఇదే ఆటోను రోడ్డుపై చూసిన మంగ్లీ, అతన్ని సర్ప్రైజ్ చేయాలని నిర్ణయించుకుంది. కొంత దూరం ఆ ఆటోను ఫాలో అయిన ఆమె, ట్రాఫిక్ సిగ్నల్ వద్ద ఆ ఆటో డ్రైవర్ దగ్గరకు వెళ్లి పలకరించింది. అకస్మాత్తుగా తన అభిమాన గాయని ఎదురుగా రావడంతో ఆ ఆటోవాలా ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. మంగ్లీ అతనితో కలిసి సెల్ఫీ దిగడం, కాసేపు మాట్లాడడం ఆ అభిమానికి మరపురాని క్షణంగా మారింది. ఈ సంఘటనకు సంబంధించిన వీడియోను మంగ్లీ తన సోషల్ మీడియాలో షేర్ చేస్తూ భావోద్వేగ పోస్ట్ పెట్టింది. 'ఈ రోజు నా మనసు ఎంతో కదిలిపోయింది. ఒక అభిమాని తన ఆటోపై నా పేరును 'మంగ్లీ ఎక్స్‌ప్రెస్'గా రాసుకోవడం చిన్న విషయం అనిపించినా, అది నాకు ఎంతో విలువైనది. ఆయనకు నా హృదయపూర్వక ధన్యవాదాలు. మీ ప్రేమే నాకు ప్రేరణ' అంటూ రాసుకొచ్చింది. ఈ వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతూ, మంగ్లీ పెద్దమనసుకు నెటిజన్లు ప్రశంసిస్తున్నారు. నడిరోడ్డుపై అభిమానితో కలిసిపోవడం ఆమె వినమ్రతను చాటిందని కామెంట్లు చేస్తున్నారు.

## ఏదుల రిజర్వాయర్ భూసేకరణ కోసం ఎంతో కష్టపడ్డా

### మాజీ మంత్రి సింగరెడ్డి నిరంజన్ రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 10 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ఏదుల రిజర్వాయర్ భూసేకరణ కోసం తాను ఎంతో కష్టపడ్డానని, భూమి ఇవ్వాలని రైతుల కాళ్లు మొక్కుతా అని విజ్ఞప్తి చేసినట్లు మాజీ మంత్రి సింగరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాలమూరు-రంగారెడ్డిలో భాగమైన ఏదుల రిజర్వాయర్ భూసేకరణ కోసం నేనొక్కడినే 73 సార్లు వెళ్లి రైతులను కలిశానని గుర్తు చేశారు. ప్రతిసారి వెళ్లి రైతులతో ఓపికతో కూర్చొని రైతులకు నచ్చజెప్పాను. ఒక్కో సందర్భంలో రాత్రి 10 అయ్యేది అన్నారు. వలస పోయిన పాలమూరుకు నీళ్లు వస్తే బాగు పడుద్దని, రైతులకు విజ్ఞప్తి చేసి కాళ్లు మొక్కుతానని విజ్ఞప్తి చేసి భూసేకరణ చేయించానని పేర్కొన్నారు. అంత ఓపికగా కూర్చుంటే రైతులు భూములు ఇచ్చారు.


**IN THE COURT OF THE HON'BLE**
**XXI JUNIOR CIVIL JUDGE,**
**CITY CIVIL COURTS, AT HYDERABAD**
**O.S.No. 536 of 2026**

Between :
Dammala Andalu .......... Plaintiff
AND
1) The Tahasildar, Khairatabad mandal, Hyderabad District

2) All concerned ......... Defendants

To,
All concerned

Please take notice that the above suit vide O.S. No. 536 of 2026 is filed by the plaintiffs against the defendants for declaration to declare her as legal heirs of deceased Late Dammala Laxminarayana Rao and Late Dammala Rajeshwari and Late Dammala Narasimha Raos and the said suit is posted on 29.04.2026 for your appearance and counter if any, therefore you are hereby called upon to appear either in person or through an advocate in the above suit before the above said court on 29.04.2026 at 10.30 AM failing which the suit will be decided on merits in your absence.

**//by order of the Hon'ble court//**

**K.HARISH KUMAR**
**Advocate**
**H.No. 4-38-10, Deenabandu Colony, Road No.15,**
**Jagadgirigutta, Hyderabad-72**
**Ph : 9618448171**

## నేటి మనదేశమ్ సంపాదకీయం

# మహిళా బిల్లుతో పాటు.. సమాజ రుగ్మతలపైనా చర్చించాలి!

భారతదేశం స్వాతంత్ర్యం సముపార్జించి 80వ ఏట అడుగిడబోతున్నాం. సాధించిన విజయాలకన్నా అపజయాలే ఎక్కువగా చర్చించుకోవాలి. దేశంలో నేటికి సరైన విద్యావైద్యం అందడం లేదు. పేదలు పేదలుగానే జీవిస్తున్నారు. గృహవసతి అందని ద్రాక్షగా మారింది. విద్య డబ్బున్న వారికే అందుబాటులో ఉంది. విద్యకోసం మధ్యతరగతి, పేదలు అప్పులు చేయాల్సి వస్తోంది. సరైతన వైద్యం అందుబాటులోకి రావడం లేదు. కనీసం జిల్లాకో మంచి కార్పోరేట్ తరహా ఆస్పత్రి కట్టలేకపోయారు. ఫీజు రియంబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ లాంటి పథకాలకు వేలకోట్లు వెచ్చిస్తున్న ప్రభుత్వాలు సొంతంగా ఆస్పత్రులను నిర్మించలేక పోతున్నాయి. అన్నింటికి మించి గంజాయి, డ్రగ్స్ విచ్చలవిడిగా వాడేస్తున్నారు. అత్యాచారాలకు లెక్కేలేదు. మహిళల భద్రత డొల్ల అని చెప్పకతప్పదు. అమ్మాయిల అపహరణ కేసులు పెరుగుతున్నాయి. సమజాన్ని పట్టిపపీడిస్తున్న ఈ సమస్యలపై నిరంతరం చర్చించాలి. నిర్మూలనకు చర్యలు తీసుకోవాలి. ఈ క్రమంలో మహిళల రిజర్వేషన్లను ముందుకు తీసుకెళ్లే ముఖ్యమైన బిల్లుపై చర్చించేందుకు, ఆమోదిం చేందుకు ఏప్రిల్ 16న పార్లమెంటు సమావేశం కానుంది. దీనికి చట్టబద్ధత కల్పించడం ద్వారా చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు అమలు కానున్నాయి. దీంతో ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న మహిళా రిజర్వేషన్ల క ల సాకారం కానుంది. 2029 ఎన్నికల నుంచి ఇది అమల్లోకి రానుంది. భారత్‌లోని కోట్లాది మహిళల ఆకాంక్షలకు ఇది ప్రతిబింబంగా చూడాలి. మహిళలు అభివృద్ధి సాధించినప్పుడే సమాజం పురోగమి స్తుందనే మన సుదీర్ఘ నాగరికతా స్ఫూర్తికి ఇది నిదర్శనం. దేశ జనాభాలో దాదాపు సగం మంది మహిళలే ఉన్నా వారికి ఇన్నాళ్లూ చట్టసభల్లో తగిన ప్రాతినిధ్యం దక్కలేదు. ఈ దేశానికి వారు అందిస్తున్న సేవలు అపారమైనవే కాదు... అమూల్యమైనవి. కూడా. అయినా ఇంకా చిన్నచూపు చూస్తూనే ఉన్నారు. పిల్లను క నే యంత్రాలుగా భావిస్తున్నారు. నిజానికి ప్రతిరంగంలోనూ మహిళలు సాధిస్తున్న అద్భుతమైన విజయాలకు ఎందరో దిక్సూచిగా నిలిచారు. శాస్త్ర, సాంకేతిక రంగాల నుంచి ఔత్సాహిక పారిశ్రామిక రంగం వరకు, క్రీడల నుంచి రక్షణ బలగాల వరకు, సంగీతం నుంచి లలితకళల వరకు దేశాభివృద్ధిలో మహిళలే అగ్రగామిగా ఉన్నారు. కొన్నేళ్లుగా చేసిన ప్రయత్నాలు స్త్రీ సాధికారత దిశగా అనుకూల వాతావరణాన్ని సృష్టించాయి. చదువుకునేందుకు విస్తృతంగా పెరిగిన అవకాశాలు, మెరుగైన ఆరోగ్య సేవలు, విస్తరించిన ఆర్థిక సమ్మిళితత్వం, అందుబాటులోకి వచ్చిన ప్రాథమిక అవసరాలు..ఆర్థిక, సామాజిక కార్యక్రమాల్లో మహిళల భాగస్వామ్యాన్ని విస్తృతం చేశాయి. అయినప్పటికీ.. సమాజంలో మహిళలు పోషిస్తున్న పాత్రకు అనుగుణంగా రాజకీయ రంగంలో, శాసనసభల్లో వారికి తగు ప్రాతినిధ్యం లభించలేదు. ఇది దురదృష్టకరం అని చెప్పుకోవాలి. దాదాపు 80 ఏళ్ల స్వాతంత్ర్యానంతరం ఇప్పుడు ఈ కల సాకారం కాబోతున్నది. పరిపాలనలో, నిర్ణయాధికారంలో మహిళలు భాగస్వాములైతే.. వారిదైన ఆలోచనలనూ, అనుభవాలనూ జోడించడం ద్వారా ప్రజోపయోగ చర్చలు, పాలనా సామర్థ్యం మరింత మెరుగవు తాయనడంలో సందేహం లేదు. రిజర్వేషన్ల బల్లు ఆఆమోదం దక్కాక రానున్న అంటే... 2029లో లోకసభ, వివిధ రాష్ట్రాల శాసనసభలకు ఎన్నికలు జరిగే నాటికి మహిళా రిజర్వేషన్లను అమలుచేయడం ఇక అనివార్యం కానుంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో మహిళలకు దక్కాల్సిన ప్రాధాన్యాన్ని అందించేందుకు గత ప్రభుత్వాలు కూడా దశాబ్దాలుగా తమవంతు ప్రయత్నం చేస్తూ వచ్చాయి. కమిటీలు ఏర్పాటయ్యాయి. ముసాయిదా బిల్లులను ప్రవేశపెట్టారు. కానీ అవేవీ కార్యరూపం దాల్చలేదు. అయినప్పటికీ... చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగాలన్న అంశంలో విస్తృత ఏకాభిప్రాయం వ్యక్తం అయింది. ఈ ఏకాభిప్రాయ స్ఫూర్తితోనే 2023 సెప్టెంబరులో నారీ శక్తి వందన్ అధీనియంను పార్లమెంటు ఆమోదించింది. భారత చరిత్రలో ఇదో సువర్ణాధ్యాయంగా చెప్పుకోవాలి. మహిళలను శక్తివంతంగా ఎదగడానికి ఇదో ప్రయత్నంగా చూడాలి. వారికి సమున్నత గౌరవం ఇచ్చే చర్యగా భావించాలి. మహిళలకు రిజర్వేషన్లు కల్పించే ఈ అవకాశం మన రాజ్యాంగ స్ఫూర్తికి నిదర్శనంగా చూడాలి. ఓ రకంగా ప్రపంచ దేశాలతో పోలిస్తే మనం ఎంతో ముందున్నామని చెప్పుకోవాలి. ఆచరణాత్మక రూపంలో సమానత్వానికి ప్రాతినిధ్యం ఉన్న సమాజాన్ని నిర్మించాలన్న మన రాజ్యాంగ నిర్మాతల ఆకాంక్షలను నెరవేర్చడంలో భాగంగా చేపడుతున్న ఈ ప్రయత్నం నిజంగా అభినందించదగ్గదే. శాసనవ్యవస్థల్లో మహిళల పాత్రను బలోపేతం చేయడం అంటే వారిని మనం గౌరవించుకోవడమే. వారి శక్తిని దేశానికి ఉపయోగించడమే అవుతుంది. ఒక ఇంటిని ఎలా అయితే మహిళ నిర్మిస్తుందో, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ప్రతి మహిళకు సమాన భాగస్వామ్యాన్ని అందించే సమాజాన్ని నిర్మించడంలో మనమంతా అవకాశం ఇవ్వాలి. నిజానికి ఇది ఎప్పుడో జరగాల్సిన సత్కార్యం. మహిళల ప్రాతినిధ్యాన్ని ముందుకు తీసుకెళ్లడంలో ఇప్పటికే జాప్యం జరిగింది. శాసన వ్యవస్థల్లో మహిళల భాగస్వామ్యాన్ని పెంపొందించాల్సిన అవసరాన్ని దశాబ్దాల కిందటే గుర్తించినా అడుగు ముందుకు వేయలేదు. ఈ అంశంపై చర్చించారు తప్ప చట్టం చేయలేదు. జనాభాలో సగ భాగంగా ఉన్న వారి ఆకాంక్షలను మన శాసన వ్యవస్థలు ప్రతిబింబించాల్సిన అవసరం ఉంది. మహిళా రిజర్వేషన్ బిల్లుకు లభించే ఆమోదంలో విస్తృత ఏకాభిప్రాయం ముఖ్యం. ఇక్కడ శశభిషలకు తావు లేకుండా ఏకగ్రీవంగా పార్లమెంట్ దీనిని ఆమోదించి తీరాలి. జాతీయ ప్రయోజనాలే పరమావధి అన్న సంకల్పంతో ముందుకు సాగాలి. భారతీయ మహిళల కోసం చేపడుతున్న ఈ ముఖ్యమైన కార్యక్రమానికి మద్దతు అందించాల్సి బాధ్యత అన్న పార్టీలకు ఉంది. ఇకపోతే ఇదే సందర్భంలో దేశాన్ని పట్టిపీడిస్తున్న కొన్న రుగ్మతలనైనా రూపుమాపేందుకు చర్చించాలి. దేశంలో వేళ్లూనుకు పోయిన కులవ్యవస్తపై చర్చంచాలి. కులాల వారీగా రిజర్వేషన్లు అనేవి ఉన్నా..కులాల ఉమ్ములాటలు ఆగడం లేదు. దేశ ప్రజలంతా సమానమే అన్న భావన రావాలంటే కుల వ్యవస్థను కూకటివేళ్లతో పెరికివేయాలి. ఈ విషయంపైనా ఇటీవల పలువురు ప్రముఖులు చర్చ లేవనెత్తారు. రాజకీయ పార్టీలు దూరదృష్టితో ఆలోచిస్తే..ఇదేమంత పెద్ద సమస్య కాబోదు.

## ప్రేమజంట ఆత్మహత్య

**ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి**

**పల్నాడు,ఏప్రిల్10(ఆర్ఎన్ఎ):** కొండవీడు కోటలో ఓ ప్రేమజంట ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. తమ ప్రేమ విహహాన్ని తల్లిదండ్రులు నిరాకరించడంతో తీవ్ర మనస్తాపం చెందిన ప్రేమజంట పురుగు మందు తాగి బలవన్మరణానికి పాల్పడింది. ఈ సంఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. యువతీ, యువకుడు ప్రేమించుకోగా.. వారి ప్రేమను పెద్దలు నిరాకరించారు. యువతికి తల్లిదండ్రులు వేరే వ్యక్తితో వివాహం జరిపించారు. దీంతో ఆమె తీవ్రంగా మనస్తాపానికి గురైంది. పెళ్లి అయిన తర్వాత కూడా ప్రేమించిన వ్యక్తిని మరిచిపోలేక... భర్తను వదిలేసి ప్రేమికుడి వద్దకు వచ్చేసిందా యువతి. ఇద్దరు కలిసి జీవించాలని అనుకున్నప్పటికీ పెద్దలు తమ వివాహాన్ని అంగీకరించరని భావించిన ప్రేమజంట కఠిన నిర్ణయం తీసుకుంది.

# హరివంశ్ నారాయణ సింగ్ కు మరో ఛాన్స్

**రాష్ట్రపతి కోటాలో నామినేట్ చేసిన కేంద్రం... మరోమారు డిప్యూటీ ఛైర్మన్ అయ్యే అవకాశం**

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 10 (ఆర్ఎన్ఎ):** రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్‌గా హరివంశ్ నారాయణ్ సింగ్ కొనసాగే అవకాశముంది. అనుభవజ్ఞుడైన నాయకుడిగా, నిష్పక్షపాతంగా సభను నడిపించే సమర్థత కలిగిన వ్యక్తిగా ఆయనకు గుర్తింపు ఉంది. భారత పార్లమెంట్ ఎగువసభలో అత్యంత హుందాతనం గల నేతగా పేరుగాంచిన హరివంశ్.. మరోసారి రాజ్యసభ సభ్యుడిగా కొనసాగబోతున్నారు. మాజీ ప్రధాన న్యాయమూర్తి రంజన్ గొగోయ్ పదవీ విరమణతో ఏర్పడిన ఖాళీని భర్తీ చేస్తూ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయనను నామినేట్ చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 80 ప్రకారం.. సాహిత్యం, శాస్త్రం, కళలు, సామాజిక సేవ వంటి రంగాల్లో విశేష కృషి చేసిన 12 మందిని రాష్ట్రపతి రాజ్యసభకు నామినేట్ చేస్తారు. హరివంశ్ తనకున్న సుదీర్ఘ జర్నలిజం అనుభవం, సామాజిక స్పృహతో ఈ కోటాలో ఎంపికయ్యారు. బిహార్ నుంచి జేడీయూ తరపున ఎన్నికైన ఆయన సభ్యత్వ కాలం ఏప్రిల్ 9వ తేదీన ముగిసింది. సాధారణంగా పార్టీ కోటాలో సభ్యత్వం ముగిసిన తర్వాత తిరిగి పార్టీ టికెట్‌పైనే వస్తుంటారు. కానీ, కేంద్ర ప్రభుత్వం ఆయన సేవలను ప్రత్యేకంగా గుర్తించి రాష్ట్రపతి కోటా ద్వారా నేరుగా సభకు పంపడం గమనార్హం. రాజ్యసభ 13వ డిప్యూటీ ఛైర్మన్‌గా ఆయన పనిచేసిన తీరు



అమోఘం. క్లిష్టమైన బిల్లుల చర్చ సమయంలో సభలో గందరగోళం నెలకొన్నప్పుడు, ఆయన చూపిన ప్రతిభ, నిష్పక్షపాత నిర్ణయాలు అధికార, ప్రతిపక్షాల మన్ననలు పొందాయి. హరివంశ్ నారాయణ్ సింగ్‌ను మళ్లీ సభకు పంపడం వెనుక కేంద్ర ప్రభుత్వం కొన్ని కీలక వ్యూహాలను రచించిన్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఎగువ సభలో ప్రతిపక్షాల బలం గణనీయంగా ఉన్నప్పుడు, సభను సమర్థవంతంగా నడపగలిగే వ్యక్తుల అవసరం ప్రభుత్వానికి ఉంటుంది. హరివంశ్ ఆ విషయంలో ఇప్పటికే తన సత్తా చాటారు. తాజా నామినేషన్‌తో ఆయన మళ్లీ రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్‌గా ఎన్నికయ్యే అవకాశముంది. నామినేటెడ్ సభ్యుడిగా ఉంటూ ఈ బాధ్యతలు చేపడితే, అది సభకు మరింత గౌరవాన్ని తెస్తుందని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. సీనియర్ జర్నలిస్టుగా హరివంశ్‌కున్న విలువలు, రాజకీయాలకు అతీతంగా ఆయనకు ఉన్న ఆదరణ ప్రభుత్వానికి సానుకూల అంశమని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. రాజకీయాల్లో హుందాతనం తగ్గుతున్న కాలంలో, హరివంశ్ నారాయణ్ సింగ్ వంటి సీనియర్ల సేవలను వినియోగించుకోవడం ప్రజాస్వామ్యానికి శు భపరిణామమని తెలిపారు. రంజన్ గొగొయ్ స్థానంలో ఓ అనుభవజ్ఞుడైన పార్లమెంటేరియన్ రావడం సభ గౌరవాన్ని మరింత పెంచుతుందనడంలో సందేహం లేదని పేర్కొన్నారు. హరివంశ్ నారాయణ్ సింగ్ మళ్లీ డిప్యూటీ ఛైర్మన్ బాధ్యతలు చేపడితే.. సభలో చర్చల నాణ్యత మరింత మెరుగుపడుతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# వివాదంలో మోనాలిసా పెళ్లి

**పెళ్లినాటికి ఆమె మైనర్ అని గుర్తింపు.... భర్తపై ఫోక్సో కేసు నమోదు చేసిన పోలీసులు**



**లక్నో,ఏప్రిల్10(ఆర్ఎన్ఎ):** కుంభమేళాలో ఒక్క ఫోటోతో రాత్రికి రాత్రే సోషల్ మీడియా స్టార్‌గా మారిన గిరిజన యువతి మోనాలిసా ఇప్పుడు తీవ్ర వివాదంలో చిక్కుకుంది. ఆమె ప్రేమ వివాహం చట్టపరమైన సమస్యల్లో పడడంతో చర్చనీయాంశంగా మారింది. సోషల్ మీడియాలో వైరల్ అయిన మోనాలిసా, అనంతరం ఫర్మన్ ఖాన్ అనే వ్యక్తిని ప్రేమించి వివాహం చేసుకుంది. అయితే ఈ పెళ్లి చట్టబద్ధతపై అనుమానాలు వ్యక్తమవడంతో విచారణ ప్రారంభమైంది. జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ రంగంలోకి దిగి దర్యాప్తు చేపట్టగా, అసలు విషయం మోనాలిసా మైనర్ అని తేలింది. మహేశ్వర్ ప్రభుత్వ ఆసుపత్రి రికార్డుల ప్రకారం మోనాలిసా 2009 డిసెంబర్ 30న జన్మించినట్లు తేలింది. అంటే 2026 మార్చిలో వివాహం జరిగే సమయానికి ఆమె వయస్సు కేవలం 16 సంవత్సరాలు మాత్రమే. వివాహానికి కనీస వయస్సు లేకపోవడంతో, ఆమె భర్తపై పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. ఈ కేసులో మరో సంచలన అంశం కూడా బయటపడింది. పెళ్లి జరిపించేందుకు మోనాలిసా పుట్టిన తేదీని మారుస్తూ నకిలీ ధృవీకరణ పత్రాలు సృష్టించినట్లు దర్యాప్తులో తేలింది. 2008లో పుట్టినట్లు చూపిస్తూ తప్పుడు సర్టిఫికెట్ల ఆధారంగా కేరళలోని ఆలయంలో వివాహం నిర్వహించినట్లు అధికారులు గుర్తించారు. ఈ వ్యవహారంలో కొన్ని సంస్థల ప్రమేయం ఉన్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇది సాధారణ ప్రేమ వివాహం కాదని, ముందస్తుగా ప్రణాళికాబద్ధంగా చేసిన చర్యగా అధికారులు పరిశీలిస్తున్నారు. కేరళ నుంచి మధ్యప్రదేశ్ వరకు విస్తరించిన ఈ కేసును విచారణ బృందం కేవలం 72 గంటల్లోనే కీలకంగా ఛేదించింది. మహేశ్వర్ మున్సిపల్ అధికారులు ఇచ్చిన పాత జనన ధృవీకరణ పత్రాన్ని రద్దు చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. మోనాలిసా తల్లిదండ్రులు సమర్పించిన కుల ధృవీకరణ పత్రాల ద్వారా ఆమె షెడ్యూల్డ్ తెగకు చెందిన మైనర్ బాలిక అని కూడా నిర్ధారితమైంది. మైనర్ బాలికని వివాహం చేసుకున్నందుకు ఫర్మన్ ఖాన్ ప్రస్తుతం తీవ్రమైన చట్టపరమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నాడు. పోక్సో చట్టం కింద కేసు నమోదు కావడంతో అతనిపై కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

## ఆటోలో యువకుడి మృతదేహం

- ఉరేసుకున్నట్లుగా రాడ్‌కు శవం
- తమ కొడుకును హత్య చేశారని కుటుంబీకుల ఆరోపణ
- అనుమానాస్పద మృతిగా పోలీసుల దర్యాప్తు

**సూర్యాపేట,ఏప్రిల్10(ఆర్ఎన్ఎ):** సూర్యాపేట జిల్లా చివ్వెంల మండల పరిధిలో చోటుచేసుకున్న ఈ విషాద ఘటన స్థానికంగా కలకలం రేపింది. రత్నావత్ మణి భార్గవ్ అనే యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందడంపై అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఉదయం సమయంలో అటుగా వెళ్తున్న ప్రయాణికులు ఆటోలో ఒక వ్యక్తి ఉరి వేసుకుని ఉండటాన్ని గమనించి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న సూర్యాపేట జిల్లా పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేట జిల్లాలోని చివ్వెంల మండలం ఎంజీనగర్ తండా శివారులో రోడ్డు పక్కన నిలిపి ఉంచిన ఆటోలో ఓ యువకుడు విగతజీవిగా కనిపించడం కలకలం రేపింది. మృతుడిని రత్నావత్ మణి భార్గవ్‌గా గుర్తించారు. మృతుడు ఆటోలో ఉన్న ఇనుప రాడ్డుకు వేళాడుతూ కనిపించాడు. ఈ ఘటనపై ప్రస్తుతం సోషల్ మీడియా, స్థానికుల్లో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ఇది ఆత్మహత్యా లేక ఎవరైనా చంపి ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం చేశారా? అనే కోణంలో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మణి భార్గవ్‌కు ఎవరితోనైనా గొడవలు ఉన్నాయా? లేదా కుటుంబ సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా అన్నది ఇంకా తెలియాల్సి ఉంది. ఘటనా స్థలంలో వేలిముద్రలు, ఇతర ఆధారాలను సేకరించడానికి క్లూస్ టీమ్‌ను పోలీసులు రంగంలోకి దించినట్లు సమాచారం. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం సూర్యాపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పోస్టుమార్టం నివేదిక వస్తేనే మరణానికి గల అసలు కారణాలు తెలుస్తాయని పోలీసులు తెలిపారు. మణి భార్గవ్ మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్న పోలీసులు, అతను చివరిగా ఎవరితో మాట్లాడారు?, ఎవరితోనైనా ఛాటింగ్ చేశారా? అనే కాల్ డేటా రికార్డులను కూడా పోలీసులు పరిశీలిస్తున్నారు. మణి భార్గవ్ మరణ వార్త విన్న అతని తండా, కుటుంబంలో విషాద ఛాయలు అలముకున్నాయి. తమ కొడుకుది ఆత్మహత్య కాదని, దీని వెనుక ఏదో కుట్ర ఉందని వారు ఆరోపించారు. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# అధికారిక ప్రకటన రావాల్సి ఉంది

**తల్లీకూతుళ్ల హత్య కేసులో పురోగతి... భర్తే వారిని స్విమ్మంగ్ పూల్‌లో తోసేసి హత్య... ఆడపిల్లలు పుడుతున్నారని హత్యకు పన్నాగం**

**వరంగల్,ఏప్రిల్10(ఆర్ఎన్ఎ):** రాష్ట్రంలో సంచలనం సృష్టించిన తల్లీకూతుళ్ల హత్య కేసు దర్యాప్తులో పోలీసులు పురోగతి సాధించారు. ఈ కేసులో భర్తతో పాటు పదిమంది నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇద్దరు డాక్టర్లు బాల్నె పూర్ణిమ, ఎస్.రవళి పరారీలో ఉన్నారు. ఐనవోలు మండలం పున్నేలులో ఈనెల 1న భార్య, ఇద్దరు కూతుళ్లను భర్త స్విమ్మింగ్ పూల్‌లో నెట్టేసి చంపేసిన ఘటన సంచలనం రేపింది. భార్యకు ఆడపిల్లలే పుడుతున్నారని భర్త అజారుద్దీన్ ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు.అప్పటికే భార్య ఫరహాత్ గర్భవతి. ఫరహాత్‌కు గతంలోనూ రెండు అబార్షన్లు చేయించాడు అజారుద్దీన్. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు.. తల్లీకూతళ్ల హత్యకు సహకరించిన కుటుంబ సభ్యులతో పాటు లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన సిబ్బంది, అబార్షన్లు చేసిన డాక్టర్లను నిందితులుగా తేల్చారు. కొడుకే పుట్టాలన్న కోరికతో నిందితుడు అజారుద్దీన్.. భార్య, ఇద్దరు కూతుళ్లను చంపేశాడని సీపీ సన్‌ప్రీత్ సింగ్ తెలిపారు. అప్పటికే భార్యకు లింగ నిర్ధారణ పరీక్షలు చేయించి రెండు అబార్షన్లు చేయించాడని.. మరోసారి భార్య ఫరహాత్ గర్భం దాల్చడంతో ఆమెకు మళ్లీ ఆడపిల్లే పుడుతుందన్న భయంతో చంపేసినట్లు వివరించారు. ఓ బాలికను వివాహం చేసుకోవాలని అనుకున్నాడని.. పథకం ప్రకారమే భార్య, పిల్లలను తన స్విమ్మింగ్ పూల్‌కు తీసుకెళ్లి నీళ్లలో ముంచి చంపేసినట్లు చెప్పారు. అయితే.. అనుమానాస్పద మృతిగా నమోదైన ఈ కేసులో.. సెక్షన్లను మార్చి నిందితులకు కఠిన శిక్షపడేలా చేస్తామని తెలిపారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాలని సిఫార్సు చేస్తామన్నారు. లింగనిర్ధారణ పరీక్షలు, అబార్షన్లు చేసిన వారిపై గతంలోనూ కేసులున్నాయని సీపీ పేర్కొన్నారు.

## మరోమారు షాకిచ్చిన పసిడి ధర

న్యూఢిల్లీ,ఏప్రిల్10(ఆర్ఎన్ఎ): పసిడి ప్రియులకు మరోసారి షాకిస్తూ బంగారం, వెండి ధరలు భారీగా పెరిగాయి. అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో దేశీయ మార్కెట్‌లో పసిడి పరుగు కొనసాగుతోంది. తాజాగా 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధరపై ఏకంగా రూ.1,520 పెరగడంతో, ప్రస్తుతం రూ.1,53,000 మార్కుకు చేరుకుంది. 22 క్యారెట్ల పసిడి ధర కూడా రూ.1,400 మేర ఎగబాకి, 10 గ్రాముల ధర రూ.1,40,250 వద్ద కొనసాగుతోంది. పసిడితో పాటే వెండి కూడా అదే స్థాయిలో దూసుకుపోతోంది.

# కాళేశ్వరాన్ని రెండేళ్లుగా ఎందుకు నానబెట్టారు.... ఇప్పుడే రిపేర్లు చేయడంలో ఆంతర్యం ఏమిటో

**మీడియా సమావేశంలో జాగృతి అధ్యక్షురాలు కవిత**

**హైదరాబాద్,ఏప్రిల్10(ఆర్ఎన్ఎ):** కాళేశ్వరాన్ని వినియోగంలోకి తేవాలని ప్రభుత్వం నిర్ణయించడాన్ని స్వాగతిస్తున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. రెండున్నరేళ్లు దారుణంగా వ్యవహరించి పంటలు ఎండబెట్టారని ఆరోపించారు. ఇప్పటికే ఈ న ఇర్ణయం తీసుకుని ఉంటే రైతులకు మేలు జరిగి ఉండేదని అన్నారు. హైదరాబాద్‌లో కవిత మీడియాతో మాట్లాడుతూ..కమిషన్ల కోసమే ఇప్పుడు కాళేశ్వరానికి మరమ్మతులు అంటున్నారని మండిపడ్డారు. మున్సిపల్, అర్బన్ ఫారెస్ట్రీలో తీవ్రమైన అవినీతి జరుగుతోందన్నారు. రియల్ ఎస్టేట్ కోసం ఫ్యూచర్ సిటీ పేరుతో హైదరాబాద్‌కు నష్టం చేయవద్దని కోరారు. అలాగే జీహెచ్‌ఎంసీలో తీవ్ర అవినీతి జరుగుతోందని కవిత ఆరోపించారు. అనేక గ్రామాలు జీహెచ్ఎంసీ పరిధిలో కలిసినా సరైన అభివృద్ధి జరగడం లేదని విమర్శించారు. హెచ్ఎండీఏ పరిధిలో 35 వేల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను అమ్మకానికి పెట్టారని తెలిపారు. ఆ మొత్తాన్ని హైదరాబాద్ అభివృద్ధికి ఉపయోగించలేదని కవిత ఆరోపించారు. హెచ్ఎండీఏకు ఛైర్మన్‌గా, వైస్ ఛైర్మన్‌గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని గుర్తు చేశారు. 2017 నుంచి 2021 వరకు 480 కోట్ల రూపాయల పనులను నామినేషన్ పద్ధతిలో కాంట్రాక్టులు ఇచ్చారని కవిత తెలిపారు. రేవంత్ రెడ్డి సీఎం అయిన తర్వాత మరో 1,140 కోట్ల రూపాయలను అదే పద్ధతిలో కాంట్రాక్టులు ఇచ్చారని వెల్లడించారు.



ఇది ఆర్థిక శాఖ నిబంధనలకు వ్యతిరేకమని చెప్పుకొచ్చారు. రూ.50 కోట్ల టెండర్ వేస్తే దాదాపు 50 శాతం తిరిగి ప్రభుత్వానికి ఆదాయం వచ్చే అవకాశం ఉంటుందని.. కానీ నామినేషన్ పద్ధతిలో ఇలాంటి లాభం లేకపోవడం అవినీతికి దారితీస్తోందని ఆరోపించారు. నర్సరీ డిపార్ట్‌మెంట్‌లో పని చేస్తున్న 6 వేల మంది స్కిల్డ్ లేబర్‌కు 23,800 రూపాయలు ఇవ్వాల్సి ఉందని కవిత తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్డు వ్యవహారంలో ఒక కంపెనీపై సీఎం రేవంత్ రెడ్డి సిట్ వేయించారని.. తర్వాత ఏమైందో తెలియాలని ప్రశ్నించారు. ఔటర్ రింగ్ రోడ్డులో గత ప్రభుత్వం ఇచ్చిన కాంట్రాక్టును రేవంత్ రెడ్డి సిఎం అయ్యాక కూడా కొనసాగిస్తున్నారని విమర్శించారు. దీనిపై ఆరోపణలు చేసిన రేవంత్ దీనిని ఎలా కొనసాగిస్తారని అన్నారు. ప్లానింగ్ డిపార్ట్‌మెంట్‌పై ముఖ్యమంత్రి దృష్టి పెడుతున్నారని.. సీఎం దగ్గర బ్యాగులు మోసే వ్యక్తి చెప్పినట్టు మాత్రమే పనులు జరుగుతున్నాయని కవిత ఆరోపించారు. జీహెచ్ఎంసీ అంటే గుంపు మేస్త్రి పాలనలో జరుగుతున్న మహా అవినీతి అని వ్యాఖ్యానించారు. అవినీతి కోసమే సీఎం 'ఫ్యూచర్ సిటీ' అంటున్నారని కవిత అన్నారు. నెల 25వ తేదీన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 21 కమిటీలు వేశామని కవిత చెప్పారు. 500 మంది వలంటీర్లు సేవలు అందిస్తారని తెలిపారు. మహిళా బిల్లు అమలు కాకపోవడంతో 12 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో మహిళలు నష్టపోయారని చెప్పారు. 2027 జనగణన తర్వాత మహిళా రిజర్వేషన్లు అమలు చేస్తే న్యాయం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతున్నట్లు చెప్పారు. ధర్మపురి అరవింద్‌లో పురుష అహంకారం కనిపిస్తోందని.. ప్రజలు ఆయన్ను ఎప్పుడో మర్చిపోయారని కవిత వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రజల పక్షాన పోరాటం చేస్తున్నాను... ఎవరో చెప్తే పార్టీ పెట్టే స్థాయిలో లేను' అని కవిత స్పష్టం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను కేరళం ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని తాము వీడియో రిలీజ్ చేశామని కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు.

# జామపండు, జామ ఆకు మధుమేహాన్ని నయం చేయగలదు

## - ఆరోగ్యాన్ని కాపాడుతుంది ఇది మంచి ఆలోచన



సహజంగా కొన్ని రకాల పండ్లు సీజనల్‌గా పండుతుంటాయి. అయితే యూనివర్స్ పండుగా సంవత్సర మొత్తం మనకు కనబడే పండు జామ పండు. జామకాయలో అనేక ఔషధ మరియు ఆరోగ్య ప్రయోజనాలకు ప్రసిద్ధి చెందింది. ఈ సూపర్ ఫ్రూట్ ప్రయోజనాల్లో ఒకటి దయాబెటిస్ నిర్వహణ మరియు నివారణలో ప్రయోజనకరంగా ఉండే యాంటీ దయాబెటిక్ ప్రభావం కలిగి ఉంటుంది.

జామకాయ పండు మాత్రమే కాదు, దాని ఆకులు హైపోగ్లైసీమిక్ లేదా గ్లూకోజ్-తగ్గించే ప్రభావాన్ని కలిగి ఉంటాయి. రక్తంలో చక్కెర, శరీర కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడానికి అనేక విధాలుగా ఉపయోగిస్తారు.

ఈ వ్యాసంలో, జామపండు (పండు,ఆకులు రెండూ), దయాబెటిస్ మధ్య అనుబంధాన్ని చర్చిస్తాము. పరిశీలించండి. ఈ తీపి,రుచికరమైన పండ్లను మీ దయాబెటిస్ భోజనంలో చేర్చడం మర్చిపోవద్దు.

**జామకాయలో న్యూట్రిషన్లు (పండు మరియు ఆకులు)**

జామకాయలో అధిక మొత్తంలో ఆస్కార్బిక్ ఆమ్లం ఉంటుంది, అంటే 100 గ్రాముకు 50-300 మి.గ్రా. ఇందులో బీటా కెరోటిన్, లైకోపీన్, లుటీన్, గామా కెరోటిన్, బీటా-క్రిప్టోక్సంతిన్, క్రిప్టో ఫ్లావిన్, రూబిక్సంతిన్ మరియు నియోక్రోమ్ వంటి అనేక కెరోటినాయిడ్లు (ఒక రకమైన యాంటీఆక్సిడెంట్లు) ఉన్నాయి.

ఆంథోసైనిన్స్, మైరిసెటిన్ ,ఎలాజిక్ ఆమ్లం వంటి ఫినోలిక్ సమ్మేళనాలు జామ పండ్లలో అధిక మొత్తంలో ఉన్నాయి, వీటిలో డైటరీ ఫైబర్ , ఇనుము, కాల్షియం, మెగ్నీషియం, భాస్వరం వంటి కొన్ని ముఖ్యమైన ఖనిజాలు ఉన్నాయి.

జామ ఆకులు అనేక సూక్ష్మ, స్థూల పోషకాలు, బయోయాక్టివ్ సమ్మేళనాల గొప్ప వనరులు. జామ ఆకులలో 18.53 శాతం ప్రోటీన్, 103 మి.గ్రా విటమిన్ సి, 1717 మి.గ్రా గాలిక్ ఆమ్లం ఉన్నట్లు ఒక అధ్యయనం వెల్లడించింది.

జామ ఆకులలోని బయోయాక్టివ్ సమ్మేళనాలు క్వెర్సెటిన్, ఫ్లేవనాయిడ్లు, గల్లిక్ ఆమ్లం, కెఫిక్ ఆమ్లం, ఫెర్యులిక్ ఆమ్లం, కాటెచిన్, కెంప్ఫెరోల్, ఎపికాటెచిన్, హైపెరిన్లతో పాటు పాలిసాకరైడ్లు, ప్రోటీన్లను కలిగి ఉంటాయి.

రోజువారి ఆహారంలో టమోటో జ్యూస్ కూడా తీసుకుంటే బరువు తగ్గుతారు, రోగనిరోధక శక్తి పెరుగుతుంది. రోజువారి ఆహారంలో టమోటో జ్యూస్ కూడా తీసుకుంటే బరువు తగ్గుతారు. రోగనిరోధక శక్తి పెరుగుతుంది.

**జామపండ్లు , దయాబెటిస్**



అనేక అధ్యయనాలు రోజువారీ పండ్ల వినియోగం దయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గిస్తుందని చూపించాయి. ఒక అధ్యయనం దయాబెటిస్ ఉన్నవారిలో జామకాయ రక్తంలో చక్కెరను తగ్గించడం గురించి, వారి కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంతో పాటు గుండె జబ్బులు వంటి దయాబెటిస్ సంబంధిత సమస్యలకు ప్రధాన కారణం.

జామకాయ (పై తొక్క లేకుండా) గ్లూకోజ్ స్థాయిని నిర్వహించడానికి సహాయపడుతుంది:

యువతలో దయాబెటిస్‌ను నివారించడానికి దీన్ని రోజువారీ డైట్‌లో చేర్చుకుంటే సరిపోతుంది ...!యువతలో దయాబెటిస్‌ను నివారించ డానికి దీన్ని రోజువారీ డైట్‌లో చేర్చుకుంటే సరిపోతుంది ...!

**అధిక ఫైబర్ కంటెంట్**

జామకాయ గుజ్జులో అధిక మొత్తంలో పెక్టిన్ (ఒక రకమైన డైటరీ ఫైబర్) ఉంటుంది, ఇది ప్రేగుల ద్వారా గ్లూకోజ్ గ్రహించడాన్ని ఆలస్యం చేస్తుంది, తద్వారా శరీరంలో చక్కెర పెరుగుదల లేదు. ఇది గ్లూకోస్ టాలరెన్స్ మెరుగుపరచడానికి, దయాబెటిస్ ప్రమాదాన్ని నివారించడానికి లేదా పరిస్థితిని నిర్వహించడానికి సహాయపడుతుంది. వర్షాకాలం మధుమేహ వ్యాధిగ్రస్తులకు కష్టమైన సమయం ఈ విషయాలను నిర్లక్ష్యం చేయకూడదువర్షాకాలం మధుమేహ వ్యాధిగ్రస్తు లకు కష్టమైన సమయం ఈ విషయాలను నిర్లక్ష్యం చేయకూడదు.

**ఫ్లేవనాయిడ్లు సమృద్ధిగా ఉంటాయి**

జామకాయలో ఫ్లేవనాయిడ్ గ్లైకోసైడ్లు పుష్కలంగా ఉన్నాయి, ఇవి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ చర్యలతో కూడిన సమ్మేళనాలు. జామ పండ్లలోని కొన్ని ముఖ్యమైన యాంటీ-దయాబెటిక్ ఫ్లేవనాయిడ్లు స్ట్రిక్టినిన్, ఐసోస్ట్రిక్టినిన్ మరియు పెడున్‌కులాగిన్, ఇవి శరీరంలో ఇన్సులిన్ సున్నితత్వాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. యాంటీఆక్సిడెంట్లు ప్యాంక్రియాటిక్ కణాలను ఫ్రీ రాడికల్స్ దెబ్బ తినకుండా నిరోధించడంలో సహాయపడతాయి. తద్వారా ఇన్సులిన్ ఉత్పత్తి,పనితీరు మెరుగుపడుతుంది. అలాగే, పండ్లలోని టానిక్ , గాలిక్ యాసిడ్ యాంటీ గ్లైకేషన్ ప్రభావాన్ని కలిగి ఉంటుంది, ఇది వాస్కులర్ సమస్యల ప్రమాదాన్ని నివారించడంలో సహాయపడుతుంది

**మెగ్నీషియం గొప్ప మూలం**

పచ్చి జామకాయలో పండిన రూపాలతో పోలిస్తే మెగ్నీషియం అధిక స్థాయిలో ఉంటుంది. యుఎస్‌డిఎ ప్రకారం, 100 గ్రా జామకాయలో 22 మిల్లీగ్రాముల మెగ్నీషియం ఉంటుంది. ఖనిజ మెగ్నీషియం ఇన్సు లిన్‌ను నియంత్రించడంలో పరిధీయ కణజాలాలు, గుండె కణజాలాలు, అస్థిపంజర కణజాలం, కొవ్వు కణజాలంలోకి ప్రవేశించడానికి వీలు కల్పించడంలో గొప్ప పాత్ర పోషిస్తుంది, తద్వారా రక్తంలో చక్కెర తగ్గుతుంది తద్వారా మధుమేహాన్ని నిర్వహిస్తుంది. మెగ్నీషియం తక్కువగా తీసుకోవడం దయాబెటిస్ ప్రమాదం లేదా దాని సమస్యలతో సంబంధం కలిగి ఉంటుంది.

**గమనిక:** కొన్ని అధ్యయనాలు పై తొక్క లేని జామకాయను పీల్ తో జామకాయతో పోల్చితే దయాబెటిస్ ను నిర్వహించడానికి మరింత



ప్రభావవంతంగా ఉంటుందని చెబుతున్నాయి. అలాగే, పండిన జామకాయతో పోలిస్తే పచ్చిజామకాయ ప్రభావవంతంగా ఉంటుంది.

**జామకాయ ఆకులు, దయాబెటిస్**

జామకాయ ఆకులను ప్రపంచవ్యాప్తంగా అనేక ఉపఉష్ణమండల ప్రాంతాల్లో జానపద ఔషధంగా ఉపయోగిస్తారు. జామ ఆకుల ప్రాథమిక ప్రయోజనాల్లో ఒకటి దయాబెటిస్ నిర్వహణ. జామ ఆకులు దయాబెటిక్ వ్యతిరేక ప్రభావాన్ని కలిగి ఉన్నప్పటికీ మధుమేహం ఉన్నవారికి సురక్షితమైనవిగా, ప్రభావవంతంగా పరిగణించబ డుతున్నప్పటికీ, ఈ ప్రకటనను నిరూపించడానికి మరిన్ని ఆధారాలతో ఈ ప్రాంతంలో పరిశోధనలు కొనసాగుతున్నాయి.

**భోజనం తరువాత గ్లూకోజ్పెరుగుదలను తగ్గిస్తుంది**

జామ ఆకులను వేడి నీటిలో వేసి ఉడికించి ఈ నీటిని తయారుచేసిన జామఆకు టీ లో ఎలాజిక్ ఆమ్లం, సైనడిన్, ఇతర పాలీఫెనా ల్స్‌తో కూడి ఉంటుంది. వినియోగం తరువాత, ఇది దయాబెటిస్ నిర్వహణలో ప్రయోజనకరంగా ఉండే ఉపవాసం రక్తంలో గ్లూకోజ్‌ను తగ్గించడంతో పాటు, పోస్ట్‌ప్రాండియల్ లేదా భోజనం తర్వాత రక్తంలో చక్కెరను 37.8 శాతం తగ్గిస్తుంది.

**దయాబెటిస్ సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తుంది**

కొన్ని అధ్యయనాలు 5-7 వారాల పాటు జామ ఆకు టీ తీసుకోవడం ఇన్సులిన్ నిరోధకతను మెరుగుపరచడానికి, నెఫ్రోపతి, ఊబకాయం వంటి దయాబెటిస్ సమస్యల పురోగతిని తగ్గించటానికి సహాయ పడుతుందని చెబుతున్నాయి.

**కాలేయం, మూత్రపిండాల పనితీరును మెరుగుపరుస్తుంది**

జామ ఆకుల దీర్ఘకాలిక వినియోగం ఇన్సులిన్ ఉత్పత్తిని పెంచుతుంది, కణాలు గ్లూకోజ్ వినియోగం, కాలేయం, మూత్రపిండాల పనితీరును పెంచుతుంది, శరీరంలో అధిక గ్లూకోజ్ కారణంగా దీని పనితీరు క్షీణిస్తుంది.

**జామకాయను తినడానికి ఉత్తమ సమయాలు**

గ్లూకోజ్ స్థాయిలను తగ్గించడానికి ప్రతి భోజనం తర్వాత జామకాయ టీ తినాలని నిపుణులు సూచిస్తున్నారు. మీరు జామ పండ్లను తీసుకుంటుంటే, ఖాళీ కడుపుతో తినకండి, ఎందుకంటే ఇది ఆమ్ల స్వభావం కలిగి ఉంటుంది. కడుపులో ఆమ్ల ఉత్పత్తిని పెంచుతుంది. అందువల్ల, జామకాయ తినడానికి ఉత్తమ సమయం భోజనాల మధ్య ఉంటుంది. జామకాయ రసం భోజనంతో తాగడం కూడా ఉత్తమం.

**గమనిక:** దయాబెటిస్ ఉన్న గర్భిణీ స్త్రీలు వైద్య నిపుణుడిని సంప్రదించిన తర్వాత మాత్రమే జామ టీ తీసుకోవాలి.

**నిర్ధారణ**

దాని సీజన్ ముగిసేలోపు జామకాయను ఆస్వాదించండి, దాని అద్భుతమైన పోషక ప్రయోజనాలను పొందండి.

# తక్కువ నీటితో ఎకరానికి మూడు కోట్లు ఆదాయం ఇచ్చే సాగు మీకోసం..!

రైతులు సాధారణంగా సీజనల్ పంటల సాగులో ఎన్నో సమస్యలను ఎదుర్కొంటూ ఉంటారు. అలాంటి సమయంలో తక్కువ నీటితో అధిక ఆదాయం అందించే పంట కోసం అన్వేషణ కొనసాగుతోంది. ఇందులో ముందంజలో ఉన్న పంట శ్రీగంధం (చందనం). ఇది అరుదైన, విలువైన చెట్టు. తక్కువ నీటితో, తక్కువ ఎరువులతో పెరిగే ఈ మొక్కలు ఎకరానికి మూడు కోట్ల రూపాయల వరకు ఆదాయం తీసుకురావడం విశేషం. మొక్కలు నాటిన మూడేళ్ల తర్వాత నీటి అవసరం మరింత తగ్గుతుంది. దాదాపు 12 నుంచి 15 ఏళ్లలో ఈ చెట్లు కోతకు సిద్ధమవుతాయి. శ్రీగంధం చెట్లు ఇతర చెట్ల వేర్ల నుండి పోషకాలు తీసుకునే స్వభావం కలిగి ఉండటంతో, వీటి మధ్యలో ఇతర ఉపపంటలను సాగుచేయొచ్చు. ఇది ప్రధానంగా శ్రీగంధం వృద్ధికి తోడ్పడటంతో పాటు, రైతులకు అదనపు ఆదాయం కూడా కలిగిస్తుంది. అయితే, ఈ చెట్లు విలువైనవిగా ఉండటంతో దొంగల భయం ఎక్కువ. ముఖ్యంగా ఆరేళ్ల తర్వాత చెట్లను రక్షించేందుకు సీసీ కెమెరాలు అమర్చడం అవసరం. చెట్లు పూర్తిగా ఎదిగిన తర్వాత ఒక్కో చెట్టు నుండి సుమారు 15 నుంచి 20 కేజీల గంధపు చెక్క లభిస్తుంది. ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం ఒక్క కేజీకి రూ.5,000 నుంచి



రూ.12,000 వరకు ఉండటంతో, ఒక్కో చెట్టు కనీసం లక్ష రూపాయల వరకు ఆదాయం ఇస్తుంది. ఒక ఎకరా భూమిలో దాదాపు 300 చెట్లు నాటితే, సుమారు మూడు కోట్ల రూపాయల వరకు ఆదాయం పొందవచ్చు. ఫామ్‌హౌస్‌లు ఏర్పాటు చేసే వారికి, మెట్ట ప్రాంతాల్లోని రైతులకు ఇది ఒక అద్భుతమైన పెట్టుబడి అవకాశంగా మారింది. సాధారణంగా సాగు చేసే పంటల కంటే శ్రీగంధం సాగు తక్కువ పెట్టుబడి, తక్కువ శ్రమతో ఎక్కువ ఆదాయం కలిగించే పంటగా నిలుస్తోంది. దీని వల్ల గ్రామీణ యువత కూడా వ్యవసాయం వైపు తిరిగి, దీర్ఘకాలిక ఆదాయం లక్ష్యంగా సాగు పథకాలు రూపొందించుకోవచ్చు.

# గోదావరి పుష్కరాల్లో ప్రత్యేక సదుపాయాలు

### పుష్కరాల ఏర్పాట్లపై సి.ఎస్ సమీక్ష

**హైదరాబాద్,ఏప్రిల్ 10 (ఆర్ఎన్ఎ):** రానున్న గోదావరి నదీ పుష్కరాలకు హాజరయ్యే భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు కలుగకుండా విస్తృత ఏర్పాట్లు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు ఆదేశించారు. గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై గురువారం సచివాలయంలో సమావేశం జరిగింది. దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, కమిషనర్ హనుమంత రావు, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, నిజామాబాద్ కందకుర్తి



నుండి బాసర, భద్రాచలం వరకు 8 జిల్లాల్లో గోదావరి నదీ పరివాహక ప్రాంతం ఉందని, ఈ జిల్లాల్లో పుష్కర స్నానాలకై పెద్ద సంఖ్యలో ప్రజానీకం వచ్చే అవకాశం ఉన్నందున పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ పుష్కర ఏర్పాట్లపై ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రిగారు తగు సూచనలు చేశారని, వారి ఆదేశాలకు అనుగుణంగా పుష్కర ఏర్పాట్లపై తగు ప్రతిపాదనలను రూపొందించి, గోదావరి పుష్కరాలపై ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీకి సమర్పించాలని సూచించారు. పుష్కర ఏర్పాట్లపై చేపట్టాల్సిన పనులపై ఇప్పటికే నియమించిన ఈ.ఎన్.సి.లు, చీఫ్ ఇంజనీర్ల కమిటీ ప్రతిపాదిత పుష్కర పనులను పరిశీలించాలని సూచించారు.

# సెల్ఫీ పిచ్చి ముగ్గురు యువతుల ప్రాణాలు తీసింది

### జలపాతం వద్ద సెల్ఫీ దిగుతూ ముగ్గురు మృత్యువాత

### మరొకరు ప్రాణాపాయ స్థితిలో ఆస్పత్రిలో చికిత్స

**అల్లూరి,ఏప్రిల్10 (ఆర్ఎన్ఎ):** సరదాగా ఫోటోలు, సెల్ఫీలు తీసుకోవాలని యువత పడుతున్న ఆరాటం వారి ప్రాణాల మీదకు తెస్తోంది. సెల్ఫీ మాయలో పడి తమ వైపు పొంచి ఉన్న ముప్పును తెలుసుకోలేక అనేక మంది యువత ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు ఎన్నో. అల్లూరి జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. అనంతగిరి మండలం మూలగుమ్మిలో సెల్ఫీ దిగుతూ నలుగురు బాలికలు జలపాతంలో పడిపోయారు. ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా.. మరో బాలిక అంజలి పరిస్థితి విషమంగా ఉంది. బాలికను అనంతగిరి మండలం లుంగపర్తి ఆసుపత్రికి తరలించారు. మృతులు త్రిష (17), రత్నకుమారి (16), పవిత్ర (16)ను హుకుంపేట మండలం జుంబువలస వాసులుగా స్థానికులు గుర్తించారు. ఇటీవలే వీరంతా ఇంటర్మీడియట్ పరీక్షలు రాశారు. సెల్ఫీ పిచ్చి వీరిని ప్రమాదంలోకి నెట్టేసింది. తాజాగా అల్లూరి జిల్లాలోనూ ఇలాంటి ఘటనే చోటు చేసుకుంది. సెల్ఫీ సరదా ముగ్గురు యువతుల ప్రాణాలను బలిగొంది. అనంతగిరి మండలం వాలాసి పంచాయతీ మల్లంగుమి గ్రామ సమీపంలో ఉన్న జలపాతం వద్ద నలుగురు యువతులు సరదాగా సెల్ఫీలు తీసుకుంటున్నారు. ఇంతలోనే ప్రమాదవశాత్తు జలపాతంలో పడిపోయారు. వారిలో ముగ్గురు అమ్మాయిలు మృతి చెందగా... మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. ముగ్గురమ్మాయిలు జలపాతం సమీపంలో నిలిచి ఉండగా.. మరొక అమ్మాయి సెల్ఫీ తీస్తుండగా ప్రమాదం జరిగింది. వెంటనే అప్రమత్తమైన స్థానికులు నలుగురు అమ్మాయిలను రక్షించేందుకు ప్రయత్నించారు. కానీ అప్పటికే ముగ్గురు యువతులు మరణించారు. ఓ యువతిని రక్షించి ఆస్పత్రికి తరలించగా.. ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మృతులు బూర్జ పంచాయతీ జంబు వలస గ్రామానికి చెందిన త్రిష, పవిత్ర, రత్నకుమారిగా గుర్తించారు. అంజలి అనే మరో యువతి ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. యువతుల మృతితో జంబు వలస గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# నల్లగొండలో నకిలీ నోట్ల వ్యాపారం

### మాటువేసి దుండుగుడి పట్టివేత

**నల్లగొండ,ఏప్రిల్ 10 (ఆర్ఎన్ఎ):** కష్టపడకుండానే, ఏ పని చేయకుండానే సంపాదించాలనే ధోరణితో కొందరు కేటుగాళ్లు అమాయకులను మోసం చేస్తున్నారు. కొందరు పెట్టుబడుల పేరుతో, ఆన్ లైన్ బెట్టింగ్ పేరుతో మోసం చేస్తుంటే.. ఈ కేటుగాడు లక్ష అసలుకు 5 లక్షల దొంగనోట్లు ఇస్తానని చెప్పి సామాన్యులను మోసం చేస్తున్నాడు. నల్లగొండ జిల్లాలో నకిలీ నోట్లతో మోసాలకు పాల్పడుతున్న వ్యక్తిని గురువారం పోలీసులు అరెస్టు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. నకిలీ కరెన్సీ తో మోసం చేసిన నిందితుడిని తిప్పర్తి పోలీసులు అరెస్ట్ చేశారు. అమాయకులను టార్గెట్ చేసి నకిలీ 500 నోట్లతో మోసాలకు పాల్పడుతున్నట్లు పోలీసులు గుర్తించారు. వాట్సాప్ గ్రూప్‌ల ద్వారా పరిచయాలు పెంచుకుని నేరాలు పాల్పడుతున్నట్లు తెలిపారు. లక్ష రూపాయల అసలు కరెన్సీకి 5 లక్షల నోట్ల ఆఫర్ పేరుతో మోసం చేసినట్లు చెప్పారు. నల్ల కాగితాన్ని కెమికల్‌తో అసలు నోట్లలా చూపిస్తూ మోసాలకు పాల్పడుతున్నాడు. నోట్ల కట్టలలో పైభాగంలో ఒరిజినల్ నోట్లు లోపల నల్ల కాగితాల కట్టలతో చూపించి మోసం చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మల్లేపల్లి వారిగూడేనికి చెందిన వంగూరి జానయ్య మోసానికి గురవడంతో పోలీసులను ఆశ్రయించాడు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు.. ట్రాప్ వేసి తిప్పర్తి రైల్వే స్టేషన్ వద్ద నిందితుడిని పట్టుకున్నారు. నిందితుడి నుంచి బ్లాక్ కలర్ కాగిత కట్టలు, కెమికల్ బాటిల్ స్వాధీనం చేసుకున్నారు. రెడ్‌మీ మొబైల్ ఫోన్, నాలుగు అసలు 500 నోట్లు కూడా స్వాధీనం చేసుకున్నారు. ప్రధాన నిందితుడు సల్మాన్ ఉమా డాలియా అలియాస్ గోయిట సోంగలో అనే వెస్ట్ ఆఫ్రికా, మాలి దేశానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. నిందితుడు పరారీలో ఉన్నట్లు చెప్పారు. రెండేళ్ల క్రితం భారత్‌కు వచ్చిన నిందితుడు బెంగళూరులో నివసిస్తూ వ్యాపారం చేస్తున్నాడు. నకిలీ కరెన్సీ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ శరత్ చంద్ర పవార్ సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు, లావాదేవీలపై వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. కేసు ఛేదించిన డీఎస్పీ శివరాం రెడ్డి, సీఐ కొండల్ రెడ్డి, ఎస్ఐ వి. శంకర్, సిబ్బందిని ఈ సందర్భంగా ఎస్పీ అభినందించారు.

# పాకిస్థాన్‌పై మాకు నమ్మకం లేదు

### ఇజ్రాయిల్ రాయబారి రూవెన్ అజార్ సంచలన వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ,ఏప్రిల్10(ఆర్ఎన్ఎ):** అమెరికా-ఇరాన్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందానికి ఇజ్రాయెల్ కూడా మద్దతు పలికిన సంగతి తెలిసిందే. అయితే ఈ ఒప్పందంలో మధ్యవర్తిత్వ పాత్ర పోషించిన పాకిస్థాన్‌పై తమకు నమ్మకం లేదని ఆ దేశ రాయబారి పేర్కొన్నారు. భారత్‌లోని ఇజ్రాయెల్ రాయబారి రూవెన్ అజార్ తాజాగా మాట్లాడుతూ.. శాంతి చర్చల్లో పాక్ పాత్రపై సందేహం వ్యక్తం చేశారు. పాకిస్థాన్‌ను తాము విశ్వసించలేమని, అమెరికా తన స్వప్రయోజనాల కోసం ఆ దేశాన్ని మధ్యవర్తిగా ఉపయోగించు కోవాలని నిర్ణయించుకుందని తాను భావిస్తున్నట్టు అజార్ పేర్కొన్నారు. ఏదేమైనా ఇరాన్‌లో తాము అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు అమెరికాతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే అమెరికా-మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందానికి ఇజ్రాయెల్ మద్దతు ఇస్తోందన్నారు. కాల్పుల విరమణ ఒప్పందం ఇరాన్ వరకే పరిమితం అని, లెబనాన్‌పై తమ దాడులు కొనసాగుతాయని ఇజ్రాయెల్ రాయబారి వెల్లడించారు. ఇరాన్‌పై జరిపిన ఆపరేషన్‌కు, లెబనాన్‌కు ఎలాంటి సంబంధమూ లేదని తెలిపారు. దక్షిణ లెబనాన్ ప్రాంతం నుంచి హెజ్‌బొల్లా మౌలిక సదుపాయాలను పూర్తిగా తొలగించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.

# శంషాబాద్‌లో భారీగా డ్రగ్స్ స్వాధీనం

**హైదరాబాద్,ఏప్రిల్ 10 (ఆర్ఎన్ఎ):** గంజాయి, డ్రగ్స్ నిర్మూలన కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నప్పటికీ డ్రగ్స్ దందాకు అడ్డుకట్ట పడటం లేదు. ఈగల్ టీం, పోలీసులు నిర్వహిస్తున్న తనిఖీల్లో తరచూ డ్రగ్స్ పట్టుబడుతూనే ఉన్నాయి. శంషాబాద్ ఎయిర్ పోర్టులో మరోసారి భారీగా డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు కస్టమ్స్ అధికారులు. గురువారం శంషాబాద్ ఎయిర్ పోర్టులో రూ. 4.6 కోట్ల విలువ చేసే 13.2 కిలోల డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకాక్ నుంచి థాయ్ ఎయిర్ వేస్ ఫ్లైట్ లో వచ్చిన ప్రయాణికుడి బ్యాగ్ తనిఖీ చేయగా గాంజా లభ్యమైనట్లు తెలిపారు అధికారులు. అతడి నుంచి 13.2 కిలోల హైడ్రోఫోనిక్ గాంజా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు అధికారులు.ప్రయాణికుడితో పాటు డ్రగ్స్ నెట్వర్క్ నిర్వహిస్తున్న మరో నిందితుడిని కూడా అరెస్ట్ చేసినట్లు తెలిపారు కస్టమ్స్ అధికారులు. 2025-26 సంవత్సరంలో మొత్తం 160 కిలోల హైడ్రోఫోనిక్ గంజా స్వాధీనం చేసుకొని 30 మందిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు కస్టమ్స్ అధికారులు.

# వరి కొనుగోలు మరో 2 నెలలు పెంచాలి: కేంద్రానికి మంత్రి ఉత్తమ్ లేఖ

**హైదరాబాద్,ఏప్రిల్ 10 (ఆర్ఎన్ఎ):** వరి కొనుగోలు సమస్యలపై కేంద్ర ప్రభుత్వానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లేఖ రాసారు. ఈ సీజన్‌లో మరో రెండు నెలల గడువు పెంచాలని కోరారు. రబి 2024-25కు 5 లక్ష మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్ టార్గెట్ పెట్టాలని..ఎఫ్‌సీఐ రా రైస్ టార్గెట్ తగ్గించాలని సూచించారు మంత్రి ఉత్తమ్. 8.45 లక్ష మెట్రిక్ టన్నుల రైస్ డెలివరీ ఇంకా పెండింగ్ ఉందని.. ఇప్పటికే గడువు ముగిసిన క్రమంలో మరో 60 రోజులు గడువు పెంచాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఐదు శాతం బ్రోకెన్స్‌తో బాయిల్డ్ రైస్ సరఫరాకు మిల్లర్ల అంగీకారం తెలిపినట్లు పేర్కొన్నారు. 2025-26కు బాయిల్డ్ రైస్ టార్గెట్ 20 నుంచి 40 ఒఓ౯ులకు పెంచాలని డిమాండ్ చేశారు. పెరిగిన ఉత్పత్తికి సరిపడా టార్గెట్లు లేవని రాష్ట్రం ఆందోళనలో ఉందని అన్నారు. కేంద్రం టార్గెట్లు తగ్గించడంతో నిల్వలు పెరుగుతున్నాయని.. రైతులకు భరోసా కల్పించేందుకు నిరంతర కొనుగోలు అవసరం ఉందని.. అదనపు ప్యాడీతో రాష్ట్రంపై భారీ ఆర్థిక భారం పడుతుందని పేర్కొన్నారు.మరో 2 నెలల గడువు పెంచాలని కోరారు.

## కుతకుతలాడిపోతున్న బాలీవుడ్



ఒక భాష నుంచి రికార్డ్ బ్రేకింగ్ హిట్ వస్తే.. ఆ భాషకు సంబంధించిన ఫిలిం ఇండస్ట్రీ గర్వంతో తలెత్తుకుంటుంది. 'బాహుబలి' సినిమా వచ్చినపుడు తెలుగు సినీ పరిశ్రమ ఎంత గర్వించిందో తటటలిసిందే. కానీ బాలీవుడ్ మాత్రం 'దురంధర్' సినిమా విషయంలో ఎంతమాత్రం ప్రౌడ్‌గా ఫీలవ్వకపోవడం ఆశ్చర్యం కలిగించే విషయం. గత ఏడాది డిసెంబరులో 'దురంధర్' రిలీజై సెన్సేషన్ క్రియేట్ చేసినపుడు కానీ.. గత నెలలో 'దురంధర్-2' విడుదలై అంతకుమించిన ప్రభంజనం రేపినపుడు కానీ.. బాలీవుడ్ ప్రముఖులు పెద్దగా స్పందించింది లేదు. హృతిక్ రోషన్ మినహాయిస్తే.. 'దురంధర్' రిలీజైనపుడు బాలీవుడ్ నుంచి ఈ సినిమాను కొనియాడుతూ సోషల్ మీడియా పోస్టులు పెట్టిన వాళ్లు లేరు. హృతిక్ సైతం ఈ సినిమాను పొగుడుతూనే.. కౌంటర్లు వేశాడు. ఇక 'దురంధర్-2' విడుదల సమయంలో ఈ మాత్రం స్పందన కూడా లేదు. సౌత్ నుంచి రాజమౌళి, మహేష్ బాబు, అల్లు అర్జున్ సహా ఎంతోమంది ఈ సినిమాను ఆకాశినికెత్తేశారు. తాజాగా సందీప్ రెడ్డి వంగ 'దురంధర్-2' గురించి పెట్టిన పోస్టు.. దానికి దర్శకుడు ఈ చిత్ర దర్శకుడు ఆదిత్య ధర్ ఇచ్చిన రిప్లై హాట్ టాపిక్‌గా మారాయి. 'దురంధర్', 'దురంధర్-2' చిత్రాలను ప్రాపగండా ఫిలిమ్స్ అంటూ ముద్ర వేసి మౌనం వహిస్తున్న బాలీవుడ్ ప్రముఖులందరికీ సందీప్ రెడ్డి మామూలు కౌంటర్ ఇవ్వలేదు. సందీప్ అంటే ముందు నుంచి బాలీవుడ్ జనాలకు నచ్చదు. కబీర్ సింగ్, యానిమల్ సినిమాలను అక్కడి వాళ్లు ఓన్ చేసుకోలేదు. కానీ ఆ చిత్రాలతో ప్రేక్షకులను మెప్పించి బ్లాక్ బస్టర్లు కొట్టాడు సందీప్. ఈ సినిమాలను డీగ్రేడ్ చేయాలిన చూసిన ఫిలిం క్రిటిక్స్‌ను సందీప్ ఎలా ఆటాడుకున్నాడో తెలిసిందే. ఆదిత్య ధర్ సినిమాలను సైతం ఇలాగే ఫిలిం క్రిటిక్స్ టార్గెట్ చేశారు. వాళ్లకు తన సినిమా బాక్సాఫీస్ ఫలితంతోనే జవాబు చెప్పాడు ఆదిత్య. ఈ ఇద్దరు దర్శకుల సక్సెస్‌ను చూసి బాలీవుడ్ ఓర్చుకోలేకపోతోందన్నది స్పష్టం. వాళ్లు భారీ విజయాలు అందుకోవడమే కాదు.. బాలీవుడ్ లిబరల్ బ్యాచ్‌కు ఇచ్చిన కౌంటర్లు కూడా ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి.

## 'జననాయగన్' నిర్మాత పరిస్థితేంటి?



తమిళంలో సూపర్ స్టార్ రజినీకాంత్ ఉండగా ఆయన్ని మించిన స్టార్ రాడని అంతా అనుకున్నారు. ఆయన సినిమాల బడ్జెట్లు, బిజినెస్, వసూళ్లు ఆ స్థాయిలో ఉండేవి. కానీ విజయ్ గత దశాబ్ద కాలంలో ఇంతింతై అన్నట్లు ఎదిగిపోయి.. రజినీనే మించిపోయాడు. తమిళంలో నంబర్ వన్ హీరోగా ఎదిగాడు. అలాంటి హీరోతో తన చివరి సినిమాను ప్రొడ్యూస్ చేసే అవకాశం దక్కించుకున్న నిర్మాత నారాయణను చూసి ఎంతో లక్కీ అనుకున్నారు. కర్ణాటకకు చెందిన ఈ నిర్మాత కేవీఎన్ ప్రొడక్షన్స్ బేనర్లో విజయ్ చివరి చిత్రం 'జననాగయన్'ను ప్రొడ్యూస్ చేశాడు. ఈ సినిమా ద్వారా ఆయన తక్కువలో తక్కువ రూ.100 కోట్ల లాభం అందుకుని ఉంటాడని అంచనా వేశారు. ఈ సినిమా అనుకున్న ప్రకారం జనవరి 9న రిలీజ్ అయి ఉంటే అంతకుమించే లాభం వచ్చేదేమో. కానీ సెన్సార్ సమస్యల కారణంగా ఆ చిత్రం అనూహ్యంగా వాయిదా పడిపోవడంతో నిర్మాత పరిస్థితి తీవ్ర ఇబ్బందికరంగా మారింది. వాయిదా వల్ల బయ్యర్లు వెనక్కి తగ్గారు. సమయానికి రావాల్సిన డబ్బులు రాలేదు. ఓటీటీ సంస్థ కూడా డీల్ క్యాన్సిల్ చేసింది. వడ్డీల భారం మీద పడి నిర్మాతకు రావాల్సిన లాభమంతా ఆవిరైపోయే పరిస్థితి తలెత్తింది. ఇప్పటిదాకా జరిగిందంతా ఒకెత్తయితే.. ఇప్పుడు జరుగుతున్న నష్టం మరో ఎత్తు. సినిమా ఎప్పుడు రిలీజైతే అప్పుడు బాగానే డిమాండ్ ఉంటుందని.. పెట్టిన పెట్టుబడి అంతా వెనక్కి వచ్చేలా బిజినెస్ జరుగుతుందని ఆశిస్తూ వచ్చాడు నిర్మాత. కానీ ఇప్పుడు ఈ సినిమా ఆన్ లైన్లో లీక్ అయిపోయింది. ముందు ఐదు నిమిషాల్ ఎపిసోడ్ మాత్రమే బయటికి వచ్చింది. తర్వాత చూస్తే మొత్తం లీక్ అయిపోయింది. పైరసీ వెబ్ సైట్ల ద్వారా పెద్ద ఎత్తున డౌన్ లోడ్స్ జరుగుతున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. దీని వల్ల జరిగే నష్టం అంతా ఇంతా కాదు. పైరసీ వెర్షన్స్ ఆన్ లైన్ నుంచి డెలీట్ చేయించేందుకు ఎంత గట్టి ప్రయత్నం జరుగుతున్నా సరే లాస్ పెద్దగానే ఉండబోతోంది. సినిమా బిజినెస్ మీద ఇది తీవ్ర ప్రభావమే చూపేలా ఉంది. ఇటు బయ్యర్లు, అటు ఓటీటీ, శాటిలైట్ ఛానెళ్లు ఇప్పుడు అనుకున్న దాని కంటే తక్కువకే సినిమాను అడుగుతారనడంలో సందేహం లేదు. దీని వల్ల నిర్మాతకు భారీ నష్టం తప్పేలా లేదు. మొత్తానికి విజయ్ చివరి చిత్రంతో జాక్ పాట్ కొట్టాడనుకున్న నిర్మాత.. ఇప్పుడు భారీ నష్టాల పాలయ్యేలా కనిపిస్తున్నాడు. ఈ పరిస్థితుల్లో విజయ్ తన ప్రొడ్యూసర్‌ను ఎంతమేర ఆదుకుంటాడో చూడాలి.




## అతిథి చాలా పెద్ద రిస్కు చేస్తున్నాడు



ఈ మధ్య రీ రిలీజుల ట్రెండ్ కొత్త పోకడలు పోతోంది. మొదలైనప్పుడు కేవలం తెలుగు రాష్ట్రాలకు పరిమితం చేయడం దగ్గరి నుంచి ఇప్పుడు ఓవర్సీస్ లో అడ్వాన్స్ ప్రీమియర్లు వేయడం దాకా హడావిడి మాములుగా ఉండటం లేదు. అయితే అన్నింటికీ ఒకే ఫలితం రావడం లేదు. ఖలేజా మంచి లాభాలు ఇస్తే అతడు కొంచెం పోరాడాల్సి వచ్చింది. వీటి మెయిన్ రిలీజ్ లో బాక్సాఫీస్ రిజల్ట్స్ రివర్స్ లో వచ్చిన సంగతి తెలిసిందే. మే 29 గ్రాండ్ గా అతిథి రాబోతోంది. అనూహ్యంగా ఈసారి అతిథి టీమ్ కొన్ని ప్రయోగాలు చేస్తోంది. ఎడిటింగ్ ప్యాట్రన్ మార్చి న్యూ ఫీల్ వచ్చేలా ప్లాన్ చేస్తున్నారట. అంతే కాదు రీ రికార్డింగ్, డిఐ, రీ స్టోరింగ్ లాంటి చర్యల్లోనూ కొత్త ట్రెండ్ సృష్టించే దిశగా ఏర్పాట్లు చేసుకున్నట్టు తెలిసింది. అయితే ఇక్కడో రిస్క్ ఉంది. నోస్టాల్జియా ఫ్యాన్స్ ఎప్పుడూ ఒరిజినల్ నే కోరుకుంటారు. ఆ మధ్య సూర్య సికందర్ ని ఇలాగే మార్పులు చేసి తమిళంలో మళ్ళీ విడుదల చేస్తే ఆశించినంత గొప్ప స్థాయిలో ఫలితం రాలేదు. మాయాబజార్, షోలే లాంటి క్లాసిక్స్ కి బ్యాక్ గ్రౌండ్ స్కోర్ మొత్తాన్ని మళ్ళీ రీ రికార్డింగ్ చేయించడం అధిక శాతం కల్ట్ లవర్స్ కి నచ్చలేదు. దీని వల్ల వాటి ఆత్మ దెబ్బ తిందని ఫీలవుతూ ఉంటారు. అయితే అతిథి విషయంలో ఈ ఎక్స్ పరిమెంట్ ని సమర్థిస్తున్న వాళ్ళు లేకపోలేదు. అతిథి ఫ్లాప్ అవ్వడానికి కారణం స్క్రీన్ ప్లే అని, కొంచెం నిడివి తగ్గించి, ట్విస్టులను సరిగ్గా ప్రెజెంట్ చేసి ఉంటే పెద్ద హిట్టయ్యేదని మహేష్ బాబు అభిమానులు భావించడం చూశాం. మరి నిజంగా ఆ స్థాయిలో కొత్త కట్ రెడీ చేసి మెప్పిస్తారా లేక ఊరికే ప్రమోషన్ అటెన్షన్ కోసం ఇలాంటి ఫీలర్లు వదులుతున్నారా అనేది థియేటర్ లో చూశాకే క్లారిటీ వస్తుంది. టీజర్ లో అయితే అన్నంత పని చేసినట్టే కనిపిస్తోంది. అయితే మణిశర్మ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ని కొత్తగా వినడంతో పాటు కొన్ని కీలక మార్పులనైతే చూడబోతున్నాం అన్న మాట. సురేందర్ రెడ్డి దర్శకత్వం వహించిన అతిథిని మహేష్ బాబు అన్నయ్య స్వర్గీయ రమేష్ బాబు నిర్మించడం విశేషం.

## తండెల్ దర్శకుడి సినిమాకు పెద్ద బ్రేక్?



చేసినవి తక్కువ సినిమాలే అయినా దర్శకుడిగా మంచి గుర్తింపే ఉంది చందూ మొండేటికి. తొలి చిత్రం 'కార్తికేయ'తోనే అతను బలమైన ముద్ర వేశాడు. ఆ తర్వాత 'సవ్యసాచి'తో నిరాశపరిచినా.. ఆపై కార్తికేయ-2, తండేల్ చిత్రాలతో విజయాలందుకున్నాడు. చందూతో ఈసారి ఒక భారీ యానిమేషన్ సినిమా చేయడానికి టాలీవుడ్ అగ్ర నిర్మాతల్లో ఒకరైన 'సితార ఎంటర్టైన్మెంట్స్' నాగవంశీ రెడీ అయ్యాడు. గత ఏడాది యానిమేషన్ మూవీ 'మహావతార నరసింహ' భారీ విజయాన్నందుకున్న నేపథ్యంలో అదే తరహాలో ఆంజనేయుడి కథతో 'వాయుపుత్ర' తీయాలని వీళ్లిద్దరూ సంకల్పించారు. దాదాపు ఏడాది నుంచి ఈ ప్రాజెక్టు మీద పని చేస్తున్నాడు చందూ మొండేటి. ఈ ప్రాజెక్టు గురించి నాగవంశీ మీడియా ముందు కూడా ఎంతో ఎగ్జైట్ అయ్యాడు. త్వరలో అనౌన్స్‌మెంట్ గ్లింప్స్ వస్తుందని కూడా గతంలో చెప్పాడు. కానీ ఇప్పుడేమో ఈ ప్రాజెక్టుకు బ్రేక్ పడిందంటూ వార్తలు వస్తున్నాయి. ఈ యానిమేషన్ మూవీని చందూ విజన్‌కు తగ్గట్లు తీయాలంటే బడ్జెట్ కొంచెం ఎక్కువే అవుతుందని.. కానీ బిజినెస్ పరంగా ఆ బడ్జెట్‌ను వర్కవుట్ చేయడం కష్టమని భావిస్తున్నారట. ఇటీవల డిజిటల్ మార్కెట్ బాగా దెబ్బ తినేయడం వల్ల అనుకున్న రేట్లు రావట్లేదు. నాగవంశీ సినిమాలను రెగ్యులర్‌గా కొనే ఓటీటీ సంస్థ.. 'వాయుపుత్ర'కు ఆఫర్ చేసిన రేటు ప్రకారం ఈ సినిమా బడ్జెట్‌ను వర్కవుట్ చేయడం సాధ్యం కాదనే నిర్ణయానికి వచ్చారట. ఈ సినిమాను క్యాన్సిల్ చేయడం కాదు కానీ.. హోల్డ్‌లో పెట్టినట్లు తెలుస్తోంది.



# బిజినెస్ న్యూస్



## మళ్లీ తెరపైకి టాటా సన్స్ వ్యవహారం.. లిస్టింగ్‌కు జైకొట్టిన ఎస్‌పీ గ్రూప్




టాటా సన్స్ లిస్టింగ్ వ్యవహారం మళ్లీ తెరమీదకు వచ్చింది. దీన్ని లిస్టింగ్ చేయాలా? వద్దా? అనే అంశంపై టాటా గ్రూప్‌లో ఉన్న అభిప్రాయభేదాలు మరోసారి బయటపడ్డాయి. ఇప్పటికే టాటా ట్రస్ట్ ట్రస్టీ అయిన వేణు శ్రీనివాసన్ లిస్టింగ్‌కు బహిరంగంగా మద్దతు పలకగా.. మొదటి నుంచీ ఈ విషయంలో అనుకూలంగా ఉన్న షాపూర్జీ పల్లోంజీ గ్రూప్ లిస్టింగ్‌కు జైకొట్టింది. దీంతో ప్రస్తుతం ఈ బంతి ఆర్‌బీఐ కోర్టులో పడింది. టాటా సన్స్‌ను సకాలంలో లిస్టింగ్ చేయడం అనేది కేవలం నియంత్రణ సంస్థల నిబంధన మాత్రమే కాదని, అది ఒక అవసరమని షాపూర్జీ పల్లోంజీ గ్రూప్ ఛైర్మన్ షాపూర్జీ పల్లోంజీ మిస్త్రీ పేర్కొన్నారు. ఇది కార్పొరేట్ పాలనను బలోపేతం చేసి, పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంచుతుందన్నారు. ఇవే టాటా గ్రూప్‌కు మూలస్తంభాలు అని పేర్కొన్నారు. లిస్టింగ్ ద్వారా రిటైల్ పెట్టుబడిదారులకు మేలు జరుగుతుందన్నారు. టాటా ట్రస్ట్‌లకు స్థిరమైన డివిడెండ్ ఆదాయం లభిస్తుందని, తద్వారా వారు మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టవచ్చని మిస్త్రీ అభిప్రాయపడ్డారు. ఈ విషయంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుంచి స్పష్టమైన దిశానిర్దేశం కోసం తాము ఎదురుచూస్తున్నామని ఆయన చెప్పారు.

టాటా సన్స్‌ను అప్పర్ లేయర్ నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ (బీదీఖీజ)గా ఆర్‌బీఐ గుర్తించింది. దీని ప్రకారం టాటా సన్స్‌ను లిస్ట్ చేయాల్సి ఉంటుంది. టాటా సన్స్‌లో మెజారిటీ వాటా కలిగిన (66 శాతం) టాటా ట్రస్ట్స్‌కు లిస్టింగ్ చేయడం ఏమాత్రం ఇష్టం లేదు. టాటా ట్రస్ట్ లిస్టింగ్ వల్ల సంస్థపై ట్రస్ట్ నియంత్రణ తగ్గి, బయటి వ్యక్తుల జోక్యం పెరుగుతుందనేది ట్రస్ట్ ఛైర్మన్ నోయల్ టాటా, మరికొందరు ట్రస్టీల ఆందోళన. అయితే, షాపూర్జీ పల్లోంజీ గ్రూప్ మాత్రం మొదటి నుంచీ లిస్టింగ్‌కు అనుకూలంగా ఉంది. తీవ్ర ఆర్థిక ఒత్తిళ్లలో ఉన్న ఈ గ్రూప్.. టాటా సన్స్‌లో తనకున్న 18.37% వాటాలను తనఖా పెట్టింది. వాటిని విడిపించుకోవడానికి టాటా సన్స్ లిస్టింగ్ కోసం ఒత్తిడి తెస్తోంది. అయితే, అప్పర్ లేయర్ ఎన్‌బీఎఫ్‌సీకి సంబంధించి ఆర్‌బీఐ త్వరలో సవరించిన సర్క్యులర్‌ను జారీ చేయనుంది. కంపెనీ విజ్ఞప్తిని దృష్టిలో పెట్టుకుని మినహాయింపు ఇస్తుందా? లేదా లిస్టింగ్ చేయాల్సిందేనని చెబుతుందా? అనేది వేచి చూడాలి.

## ఆల్‌టైమ్ గరిష్ఠానికి సిప్ పెట్టుబడులు




మ్యూచువల్ ఫండ్ పథకాల్లోకి మార్చి నెలలో సిప్ పెట్టుబడులు రికార్డు స్థాయిలో నమోదయ్యాయి. ఫిబ్రవరి నెలలో సిప్ రూపంలో రూ.29,845 కోట్లు రాగా.. మార్చిలో సిప్ ఇన్‌ఫ్లోలు 8 శాతం వృద్ధితో రూ.32,087 కోట్లుగా నమోదయ్యాయి. గతేడాది మార్చిలో నమోదైన రూ.25,925 కోట్లతో పోలిస్తే ఈ తరహా పెట్టుబడుల్లో 24 శాతం వృద్ధి నమోదైంది. ఈ మేరకు అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా మార్చి నెల గణాంకాలను శుక్రవారం వెలువరించింది. భౌగోళిక ఉద్రిక్తతలు కొనసాగుతున్నా ఈక్విటీ ఆధారిత మ్యూచువల్ ఫండ్స్‌లోకి నిధులు ప్రవాహం కొనసాగింది. అంతకుముందు నెలతో పోలిస్తే 56 శాతం వృద్ధితో రూ.40,450 కోట్లు పెట్టుబడులు వచ్చినట్లు యాంఫీ వెల్లడించింది. మార్కెట్ ఒడుదొడుకులు, అంతర్జాతీయంగా అనిశ్చితులు కొనసాగిన ప్పటికీ ఈక్విటీ పథకాల పట్ల నమ్మకాన్ని ఇది తెలియజేస్తోందని యాంఫీ పేర్కొంది. ముఖ్యంగా ఫ్లెక్సీ క్యాప్, మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ పథకాల్లోకి ఎక్కువ నిధులు వెళ్లాయి. ఫ్లెక్సీ క్యాప్ ఫండ్స్‌లోకి అత్యధికంగా రూ.10వేల కోట్లు, స్మాల్ క్యాప్ ఫండ్స్‌లోకి రూ.6,263 కోట్లు, మిడ్ క్యాప్ ఫండ్స్‌లోకి రూ.6,063 కోట్లు చొప్పున పెట్టుబడులు వచ్చాయి. డివిడెండ్ ఈల్డ్, ఈక్విటీ లింక్డ్ సేవింగ్స్ స్కీమ్ ఫండ్స్ నుంచి నిధులు తరలివెళ్లాయి. అదే సమయంలో గోల్డ్ ఈటీఎఫ్‌ల్లోకి రూ.2,266 కోట్ల మేర పెట్టుబడులు వచ్చాయి. ఫిబ్రవరితో (రూ.5,255 కోట్లు) పోలిస్తే తగ్గుముఖం పట్టాయి. మొత్తంగా మ్యూచువల్ ఫండ్స్ పథకాల నుంచి మార్చి నెలలో రూ.2.4 లక్షల కోట్ల మేర పెట్టుబడులు తరలిపోయాయి. అత్యధికంగా డెట్ మ్యూచువల్ ఫండ్స్ నుంచి రూ.2.95 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులు తరలిపోవడం ఇందుకు కారణం. ఫిబ్రవరి నెలలో రూ.94,530 కోట్ల పెట్టుబడులు తరలివచ్చాయి. మ్యూచువల్ ఫండ్ పరిశ్రమ నిర్వహణలోని ఆస్తుల విలువ (ఏాఖవీ) ఫిబ్రవరిలో రూ.82.03 లక్షల కోట్లుగా ఉండగా.. రూ.73.73 లక్షల కోట్లకు తగ్గుముఖం పట్టింది.

## బ్యాంకింగ్ బ్యాకప్.. భారీ లాభాల్లో ముగిసిన సూచీలు




దేశీయ మార్కెట్లు శుక్రవారం భారీ లాభాల్లో ముగిశాయి . బ్యాంకింగ్ రంగం నుంచి లభించిన మద్దతు, అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాలతో మన సూచీలు రాణించాయి. దాంతో సెన్సెక్స్ 918 పాయింట్లు లాభపడి 77,550 వద్ద ముగిసింది. నిఫ్టీ 275 పాయింట్లు ఎగబాకి, 24,050 వద్ద స్థిరపడింది. క్రితం సెషన్‌లో 76,631 వద్ద ముగిసిన సెన్సెక్స్.. నేటి ట్రేడింగ్‌లో 77,121 వద్ద ప్రారంభమైంది. ఒక దశలో 77,622 వరకు ఎగబాకింది. నిఫ్టీ సూచీలో ఏషియన్ పెయింట్స్, ఐషర్ మోటార్స్, ఐసీఐసీఐ బ్యాంక్, శ్రీరామ్ ఫైనాన్స్, బజాజ్ ఆటో షేర్లు రాణించాయి. కోల్ ఇండియా, సన్ ఫార్మా, ఇన్ఫోసిస్, టీసీఎస్, టెక్ మహీంద్రా షేర్లు నష్టపోయాయి. డాలర్ పోలిస్తే రూపాయి మారకం విలువ 92.73గా ఉంది. బ్యాకింగ్ షేర్లలో భారీ కొనుగోళ్లే నేటి లాభాలకు ప్రధాన కారణం. ఇక, దక్షిణ కొరియా కొస్పి, జపాన్ నిక్కీ సహా పలు ఆసియా మార్కెట్లు లాభాల్లో కదలాడాయి. నేడు ఒక దశలో రూపాయి కోలుకోవడం కూడా కలిసొచ్చింది.

## మొబైల్ యూజర్లకు షాక్.. మళ్లీ ధరలు పెంచిన శాంసంగ్



దక్షిణ కొరియా మొబైల్ తయారీ దిగ్గజం శాంసంగ్ (ఖుఎంబఅస్త్ర) మరోసారి తన స్మార్ట్‌ఫోన్ ధరలను పెంచేసింది. ఫిబ్రవరి నెలలో ఒకసారి పలు ఎంట్రీ లెవల్, మిడ్ రేంజ్ స్మార్ట్‌ఫోన్లపై ధరలను పెంచిన ఈ సంస్థ.. తాజాగా ఎంపిక చేసిన ఫోన్ల ధరలను సవరించింది. గెలాక్సీ ఏ, ఎఫ్ సిరీస్ మోడళ్లు ఇందులో ఉన్నాయి. ఈ మేరకు టిప్‌స్టర్ అభిషేక్ యాదవ్ సదరు ధరల పట్టికను ఎక్స్‌లో షేర్ చేశారు. పెరిగిన ధరలు నేటినుంచే అమల్లోకి రానున్నాయి.

ఏయే స్మార్ట్‌ఫోన్లపై ఎంతంటే..?

టిప్‌స్టర్ వెల్లడించిన వివరాల ప్రకారం.. గెలాక్సీ ఏ06 స్మార్ట్‌ఫోన్ ధరను దాదాపు శాంసంగ్ రూ.1000 పెంచేసింది. దీంతో బేస్ వేరియంట్ ధర రూ.13,499కు చేరింది. ఏ07 స్మార్ట్‌ఫోన్‌పై రూ.1250 పెంచింది. దీంతో దీని ప్రారంభ ధర రూ.10,999 నుంచి ప్రారంభం కానుంది. గెలాక్సీ ఏ17 స్మార్ట్‌ఫోన్‌పై వేరియంట్‌ను బట్టి రూ.1000 నుంచి రూ.1500 మేర పెంచింది. దీంతో టాప్ వేరియంట్ ధర రూ.27,999కు చేరింది. శాంసంగ్ ఏ36పై రూ.1500 నుంచి రూ.3000, గెలాక్సీ ఏ56 స్మార్ట్‌ఫోన్‌పై రూ.2000 నుంచి రూ.3500 చొప్పున పెంచింది.

ఈ మోడళ్ల పైనా..

రెండ్రోజుల క్రితం కూడా కొన్ని స్మార్ట్‌ఫోన్ ధరలను శాంసంగ్ సవరించింది. గెలాక్సీ ఎం36, గెలాక్సీ ఎఫ్ 36 స్మార్ట్‌ఫోన్లపై రూ.1000 చొప్పున పెంచింది. గెలాక్సీ ఎం6, ఎఫ్06 స్మార్ట్‌ఫోన్లపై రూ.1500 నుంచి రూ.2000 మేర పెంచింది. గెలాక్సీ ఎం 07, గెలాక్సీ ఎఫ్07 మోడళ్లపై రూ.1900 వరకు రేట్లను సవరించింది. ఈ ధరలు ఏప్రిల్ 8 నుంచే అమల్లోకి వచ్చాయి.

# సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులను కొత్త టెండర్ పిలిచి కార్మికులందరినీ విధుల్లోకి తీసుకోవాలి.



**మందమర్రి ఏప్రిల్ 10 నేటి మనదేశమ్ ప్రతినిధి :**శుక్రవారం ఎస్ సి కె ఎస్ సి ఐ టి యు ఆధ్వర్యంలో జరుగుతున్న పోరాటం 5వ రోజు మందమర్రి బస్టాండ్ ఏరియాలో ప్లకార్డులు పట్టుకొని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ కేవీస్ సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు దూలం శ్రీనివాస్ మాట్లాడుతూ 220 కుటుంబాలను రోడ్డుపాలు చేయడం అంటే పట్టణ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయటమే కొత్త ఉద్యోగాలు కల్పించారు, ఉన్న ఉద్యోగాలు ఊడుతుంటే మాట్లాడరు ఇదే నా పాలకుల తీరు అని అన్నారు. 220 మంది ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల కుటుంబాలను రోడ్డు పాలు చేయడం అంటే మందమర్రి పట్టణ ఆర్థిక వ్యవస్థ పై దెబ్బ కొట్టడమే అవుతుందని హెచ్చరించారు. పాలకులు కొత్త పరిశ్రమలు తెచ్చి, ఇప్పుడు ఉపాధి చేస్తున్న కార్మికులు ఉపాధి పోయి రోడ్డుపాలు అవుతుంటే కూడా కనీసం స్పందించకపోవడం ఈ కార్మిక వర్గానికి పాలకులు ఇస్తున్న విలువేంటో అర్థమవుతుందని తెలిపారు. 220 మంది ఉపాధి ఈ పట్టణానికి, ఈ పట్టణంలో జీవిస్తున్న అనేకమంది చిరు వ్యాపారులకు తీవ్రమైన నష్టాన్ని కలిగించే విధంగా మారుతున్న పాలకులు స్పందించకుంటే ప్రజలు, కార్మికులు ఎవరికి తమ గోడును చెప్పుకోవాలనారు. ఓట్లేసి గెలిపించిన ప్రజలు, కార్మికులు ఇబ్బందులు పడుతుంటే పాలకులు ఎందుకు మౌనంగా ఉంటున్నారు. సింగరేణి యాజమాన్యం సైతం గత 12 సంవత్సరాలుగా అంకిత భావంతో విధులు నిర్వహిస్తున్న కార్మికులను ఒక్కసారిగా రోడ్డుపాలు చేయడం దీనిపై ఇప్పటివరకు స్పందించకపోవడం ఎంతవరకు సబబు. ఇప్పటికైనా ప్రజా పాలకులు, సింగరేణి యాజమాన్యం స్పందించి సమస్యకు పరిష్కారం చూపించే విధంగా, తిరిగి కార్మికులను విధులకు తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ప్రజా మద్దతుతో ప్రజా పోరాటంగా మలిచి ఉద్యమం వస్తామని హెచ్చరిస్తున్నామనారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బోథ్ అటవీ కార్యాలయంలో ఏసీబీ దాడి

**-లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ఇద్దరు అధికారులు**




**ఆదిలాబాద్ ఏప్రిల్ 10 (నేటి మన దేశమ్ ప్రతినిధి).**లంచం తీసుకుంటూ అటవీ శాఖకు చెందిన ఇద్దరు అధికారులు అవినీతి నిరోధక శాఖ అధికారులకు చిక్కారు. బోథ్ రేంజ్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ టి.ప్రణయ్,జూనియర్ అసిస్టెంట్ ఎస్.పర్వురామ్ లను ఏసీబీ అధికారులు గురువారం రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.ఫిర్యాదుదారుడు హరిత హారం ప్రాజెక్టు కింద సరఫరా చేసిన నీటి బిల్లుకు సంబంధించిన రూ.5,09,000 పెండింగ్ చెక్కును క్లియర్ చేయడానికి అధికారి అనుకూలం చూపుతామని చెప్పి రూ.15,000 లంచం డిమాండ్ చేసి జూనియర్ అసిస్టెంట్ ద్వారా లంచం స్వీకరిస్తుండగా ఏసీబీ ఆదిలాబాద్ యూనిట్ అధికారులు ఉచ్చుపన్ని పట్టుకున్నారు.లంచం మొత్త రూ.15,000ను జూనియర్ అసిస్టెంట్ వద్ద నుంచి స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు.అధికార పదవిని దుర్వినియోగం చేసి అక్రమ లాభం పొందేందుకు ప్రయత్నించినట్లు విచారణలో తేలిందన్నారు.ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకుని కరీంనగర్‌లోని ప్రత్యేక ఏసీబీ కోర్టు న్యాయమూర్తి ముందు హాజరుపరిచినట్లు తెలిపారు.కేసు దర్యాప్తు కొనసాగుతోం దని,ఫిర్యాదుదారుడి వివరాలను భద్రతా కారణాల దృష్ట్యా వెల్లడించడం లేదని ఏసీబీ అధికారులు పేర్కొన్నారు.ప్రభుత్వ ఉద్యోగులు లంచం డిమాండ్ చేసిన సందర్భాల్లో ప్రజలు టోల్ ఫ్రీ నంబర్ 1064కు సమాచారం అందించాలని ఏసీబీ సూచించింది.ఫిర్యాదు దారుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అధికారులు తెలిపారు.

# జగిత్యాల మాజీ ఛైర్‌పర్సన్ జ్యోతి లక్ష్మణ్ కు తమిళనాడు ఎన్నికల్లో కీలక బాధ్యతలు.



**జగిత్యాల,ఏప్రిల్ 10(నేటి మన దేశమ్ ప్రతినిధి):** జగిత్యాల మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఆడవాల జ్యోతి లక్ష్మణ్‌కు తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కీలక బాధ్యతలు అప్పగించారు.వెలచ్చేరి శాసనసభ నియోజకవర్గానికి ఎన్నికల సమన్వయకర్తగా ఆమెను అఖిల భారత కిసాన్ కాంగ్రెస్ నియమించినట్లు ఏఐసీసీ వర్గాలు వెల్లడించాయి.ఈ బాధ్యతల్లో భాగంగా పార్టీ కార్యక్రమాల సమన్వయం, స్థానిక నాయకత్వంతో కలిసి పనిచేయడం, ప్రచార కార్యక్రమాల రూపకల్పన మరియు అమలు, అలాగే రైతులు మరియు గ్రామీణ ఓటర్లకు పార్టీ విధానాలను చేరవేయడం వంటి కీలక అంశాలను ఆమె నిర్వహించనున్నారు. అదేవిధంగా, కాంగ్రెస్ పార్టీ ఆలోచనలు, రైతు సమస్యలు మరియు పార్టీ అభ్యర్థి అజెండాను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆమె కీలక పాత్ర పోషించనున్నారు.ఈ నియామకం ఆమెకు ఉన్న అనుభవం మరియు పార్టీపై ఉన్న నమ్మకానికి గుర్తింపుగా పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. ఆమె నాయకత్వంలో వెలచ్చేరి నియోజకవర్గంలో పార్టీ బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# వేములవాడలో మెగా హీరో సాయి ధర్మ తేజ్ ప్రత్యేక పూజలు

**- భీమేశ్వరస్వామి దర్శనం, కోడె మొక్కులు చెల్లింపు**



**వేములవాడ, ఏప్రిల్ 10: నేటి మన దేశమ్ ప్రతినిధి** దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయానికి అనుబంధమైన భీమేశ్వరస్వామివారిని శుక్రవారం మెగా హీరో సాయి ధర్మ తేజ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి ఇష్టమైన కోడె మొక్కులు చెల్లించుకుని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ఈ సందర్భంగా అర్చకులు వేద పండితులు ఆలయ సంప్రదాయ ప్రకారం శాస్త్రి వచనాలతో స్వాగతం పలికారు. ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం సాయి ధర్మ తేజ్ మాట్లాడుతూ స్వామివారి దర్శనం ఎంతో బాగా జరిగిందని, చాలా ఆనందంగా ఉందని తెలిపారు. తాను తొలిసారిగా వేములవాడకు వచ్చి స్వామివారిని దర్శించుకున్నట్లు పేర్కొన్నారు. అనంతరం కొండగట్టు ఆంజనేయస్వామి దర్శనానికి వెళ్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య ఉన్నారు.

# జక్కుల వీరయ్య హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్‌గా ఘన విజయం

**అడ్వకేట్ల ఆధ్వర్యంలో గజమాలతో ఘన సన్మానం**



**హుజూర్ నగర్ ఏప్రిల్ 10 నేటి మనదేశమ్ ప్రతినిధి :**హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ కార్యవర్గ ఎన్నికల్లో వైస్ ప్రెసిడెంట్ (ఉపాధ్యక్షులు)గా ఎన్నికైన జక్కుల వీరయ్యని బార్ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ హాల్ లో తోటి న్యాయవాదులు ఆయనకు భారీ గజమాల వేసి,శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.?సన్మానం అనంతరం జక్కుల వీరయ్య గారు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి అత్యధిక మెజారిటీతో గెలిపించిన న్యాయవాద మిత్రులకు,పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు.న్యాయవాదుల సంక్షేమానికి,బార్ అసోసియేషన్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.?అసోసియేషన్ సభ్యుల మధ్య సమన్వయం పెంచేలా ప్రణాళికలు రూపొందిస్తామని ?జూనియర్ న్యాయవాదులకు అండగా ఉంటానని తెలిపారు.?ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సీనియర్ నాయకులు,తోటి న్యాయవాదులు మరియు పెద్ద సంఖ్యలో సభ్యులు పాల్గొని వీరయ్యకి మిఠాయిలు తినిపించి సంబరాలు జరుపుకున్నారు.కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు కొణతం శ్రీనివాస్ రెడ్డి,నగేష్ రాథోడ్,పల్లి అలెగ్జాండర్,కుక్కడపు సైదులు,గురుమూర్తి,నారాయణ రెడ్డి, విజయదుర్గ, పండ్ల నాగరాజు,ఉదారి యాదగిరి,పిన్నపురెడ్డి వెంకటరెడ్డి,శృతి,పెండెం సాయి,కందుల శంభిరెడ్డి,బ్రహ్మాచారి,చందు తదితర న్యాయవాద మిత్రులు పాల్గొన్నారు.

# 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా పోషణ పక్వాడ

**- అంగన్‌వాడీ టీచర్లకు సెల్‌ఫోన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: ఏప్రిల్ 10:( నేటి మన దేశం ప్రతినిధి)**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా99 రోజుల ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ కార్యాలయం అంగన్‌వాడీ టీచర్లకు సెల్‌ఫోన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నుంచి అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కార్యక్రమంలో పాల్గొని అంగన్‌వాడీ టీచర్లకు సెల్‌ఫోన్లను పంపిణీ చేశారు. డిజిటల్ సేవలను మెరుగుపరచడం, సమాచారాన్ని వేగంగా అందించడానికి ఈ సెల్‌ఫోన్లు ఎంతో ఉపయోగపడతాయని అలాగే "కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొస్తున్న పోషణ కార్యక్రమాలు గ్రామస్థాయిలో ప్రజలకు నిజమైన లాభం అందిస్తున్నాయి. ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండేలా ఈ పోషణ పక్వాడను ప్రజల ఉద్యమంగా మార్చుదాం" అని పిలుపునిచ్చారు. పిల్లల పోషణ, ఆరోగ్య సేవల అమలులో అంగన్‌వాడీ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ మరియు పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖామాత్యులు దనసరి అనసూయ సీతక్కతో పాటు అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్ పాల్గొన్నారు.పోషణ పక్వాడను ప్రజల ఆరోగ్య ఉద్యమంగా తీసుకుని ముందుకు సాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టమైన విధానంతో పనిచేస్తోంది. దేశవ్యాప్తంగా పోషణ అభియాన్ ద్వారా 2026 ఏప్రిల్ 9 నుంచి 23 వరకు పోషణ పక్వాడ నిర్వహిస్తూ, తల్లి--శిశు ఆరోగ్యం, పిల్లల మెదడు అభివృద్ధి, పోషకాహారంపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతోంది.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ,ప్రతి గ్రామంలో ప్రతి తల్లి, ప్రతి బిడ్డ ఆరోగ్యం కాపాడటం ప్రభుత్వ బాధ్యత. పోషకాహారం ప్రతి ఇంటికి చేరేలా చర్యలు తీసుకుంటున్నాం. అంగన్‌వాడి కేంద్రాలను బలోపేతం చేసి, రక్తహీనత, పోషకాహార లోపం పూర్తిగా తగ్గించే దిశగా పనిచేస్తున్నాం" అని తెలిపారు.ఆరోగ్యమైన తల్లి -- బలమైన బిడ్డ -- అభివృద్ధి చెందిన తెలంగాణ అనే లక్ష్యంతో ప్రభుత్వం దృఢ సంకల్పంతో ముందుకు సాగుతోంది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న అంగన్‌వాడీ సిబ్బంది ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు కృతజ్ఞతలు తెలిపారు.

# జ్యోతిరావు పూలే 199వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి.



**మందమర్రి ఏప్రిల్ 10 నేటి మనదేశమ్ ప్రతినిధి :**జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా ఘనంగా వేడుకలు నిర్వహించబడుతున్నాయి. ప్రతి సంవత్సరం ఏప్రిల్ 11న ఆయన జన్మదినాన్ని జయంతిగా జరుపుకుంటారు. శుక్రవారం మందమర్రి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అంబేద్కర్ యువజన సంఘం కన్వీనర్ మొయ్య రాంబాబు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సోత్కు సుదర్శన్ లు మాట్లాడుతూ..ఆయన సామాజిక సేవలు, ముఖ్యంగా మహిళా విద్య, సమాన హక్కు.జ్యోతిరావు పూలే భారతదేశంలో గొప్ప సామాజిక సంస్కర్తగా నిలిచారు. ఆయన మహిళల విద్య, దళితుల హక్కుల కోసం పోరాడుతూ సమాజంలో సమానత్వానికి పునాది వేశారు. ఈ జయంతి సందర్భంగా ప్రజలు ఆయన ఆలోచనలు, సేవలను గుర్తుచేసుకుంటూ సమాజంలో సమానత్వం, విద్య.ప్రాముఖ్యతను పెంపొందించుకోవాలని పిలుపునిస్తున్నారు. మందమర్రి పట్టణంలో శనివారం సాయంత్రం 6:30 నిమిషాలకు ఆయన జీవిత చరిత్ర చలనచిత్రాన్ని మార్కెట్ సెంటర్లో ప్రదర్శించనున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కొండిల్ల శ్రీనివాస్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్,పాత వీరస్వామి,కనకం రవీందర్ ,నేరువట్ల శ్రీనివాస్,పల్లె నర్సింగ్, సుందిళ్ల రాజయ్య ,అయిందాల సారయ్య ,శనిగారపు కుమారస్వామి,మూడారం శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ రహదారి సమీపంలో సానిటేషన్‌పై జిల్లా కలెక్టర్ ఆకస్మిక పరిశీలన



**కామారెడ్డి,ఏప్రిల్ 10.(నేటి మనదేశమ్ ప్రతినిధి)**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కలెక్టరేట్ రహదారి సమీపంలో శానిటేషన్ పరిస్థితులను శుక్రవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పరిసర ప్రాంతాల్లో శుభ్రత, చెత్త నిర్వహణ, డ్రైనేజీ వ్యవస్థలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. రోడ్డు పక్కన చెత్త , నీటి నిల్వలు వంటి తదితర వాటిని పరిశీలించి సంబంధిత మున్సిపల్ అధికారులు ఎప్పటికప్పుడు సానిటేషన్ పై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా నిరంతర శుభ్రత చర్యలు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా, పట్టణ పరిసరాల్లో పారిశుధ్యాన్ని కచ్చితంగా నిర్వహించడం ప్రజల ఆరోగ్యానికి అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. స్వచ్ఛమైన వాతావరణం కోసం అధికారులు సమన్వయము తో కలిసి పనిచేయాలని సూచించారు

# ప్రతి గడపకు నీళ్లు అందించడమే మా లక్ష్యం

**మున్సిపల్ ఫ్లోర్ లీడర్ 25 వార్డు కౌన్సిలర్ కోతిసంపత్ రెడ్డి**



**హుజూర్ నగర్ ఏప్రిల్ 10 నేటి మనదేశమ్ ప్రతినిధి :**మిషన్ భగీరథ పథకం ప్రారంభించిన రోజు నుండి ఈ రోజు వరకు కూడా నీళ్లు రాని గడపలకు నీళ్లు వచ్చే విధంగా చూడటానికి గడపగడపకు నీళ్లు రావాలనే సదుద్దేశంతో మహత్తర ప్రయత్నం కార్యరూపం దాల్చే విధంగా కృషి చేస్తున్నామని 25 వ వార్డు కౌన్సిలర్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కోతి సంపత్ రెడ్డి అన్నారు.. మూడో వార్డు కౌన్సిలర్ఁడ 25 వార్డు కోఆర్డినేటర్ సులువ నాగలక్ష్మి చంద్రశేఖర్ తో కలసి శుక్రవారం రోజున 25వ సీతారాం నగర్ లో జరుగుతున్న మిషన్ భగీరథ లీకేజ్ పనులను దగ్గర నుండి పర్యవేక్షించారు. అనంతరం వారు మాట్లాడుతూ మిషన్ భగీరథ పథకం ఏర్పాటు చేసిన దగ్గర నుండి సీతారామ నగర్ లో 25వార్డ్ లో దాదాపు 70 శాతం ఇళ్లకు నీళ్లు రాకపోవడం వలన ప్రతి సంవత్సరం వేసవిలో నీళ్ల కొరత ఏర్పడి ప్రజలు ఇబ్బందులు గురవుతున్న విషయాన్ని ముందే గ్రహించి,రాబోయే రోజుల్లో వేసవి సందర్భంగా మంచి నీళ్ల కొరత రావద్దు అనే ఉద్దేశ్యం తో మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ సహకారంతో మిషన్ భగీరథ కు సంబంధించిన పైప్ లీకేజీలను గత వారం రోజులు గా గడపగడపకు రిపేర్ చెపించడం జరుగుతుందనీ,ఈ ప్రయత్నంతో 25వ వార్డు సీతారాంనగర్ తో పాటు హుజుర్ నగర్ లో ప్రతి గడపకు నీళ్లు వచ్చే విధంగా చూడాలనేదే తమ లక్ష్యమని,దాని కోసం హుజుర్ నగర్ లో అన్ని వార్డ్ లలో ట్రాక్టర్ బ్రేకర్ ద్వారా నీళ్లు రానీ గడపల దగ్గర గుంటలు తీసి రిపేర్ చేయించడం జరుగుతుందని, అన్ని వార్డ్ లలో ప్రతి ఇంటికి నీళ్లు వచ్చే విధంగా చుస్తామని,ప్రజల మౌలిక సదుపాయాలైన నీళ్లు,డ్రైనేజ్,సీసీ రోడ్లు,విద్యుత్ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకుంటున్నామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు యాల్లావుల వీరయ్య,రజాక్ బాబా,ఓర్స్ వెంకన్న, తోట ఉపేందర్,మామిడి మరియన్న,పిల్లి శివ,దగ్గుపాటి రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణను పకడ్బందీగా అమలు చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల, ఏప్రిల్ 10, నేటి మనదేశమ్:**ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని మందమర్రి మండలం పొన్నారం గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, పారిశుద్ధ్య నిర్వహణ, సి.సి. రోడ్డు నిర్మాణ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. నిరుపేదలకు గూడు డు కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇండ్లు పొందిన లబ్ధిదారులు నిబంధనల ప్రకారం నిర్ణీత విస్తీర్ణంలో ఇండ్లు నిర్మించుకునేలా అధికారులు అవగాహన కల్పించాలని, ఇందిరమ్మ ఇండ్లకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఇసుకను సద్వినియోగం చేసుకునేలా లబ్ధిదారులకు వివరించాలని తెలిపారు. అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ప్రతిరోజు ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్తను వేరువేరుగా సేకరించి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. వేసవి అయినందున ప్రజలకు త్రాగునీటి సమస్యలు లేకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అనంతరం క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో అమృత్ 2.0 పథకంలో భాగంగా చేపట్టిన నీటి ట్యాంకుల నిర్మాణ పనులు, పైప్ లైన్ల ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ మారుతీ ప్రసాద్, మున్సిపల్ చైర్ పర్సన్ గొడిసెల సంధ్యారాణి లతో కలిసి పరిశీలించారు. పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జెడ్ పి హెచ్ ఎస్ ఉర్దూ మీడియం, డ్రైవర్స్ కాలని పాఠశాల లో డ్యూయల్ డెస్క్ బెంచీలు అందజేత

**కామారెడ్డి,ఏప్రిల్ 10.(నేటి మనదేశమ్ ప్రతినిధి)**శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మరియు కెపి రాజారెడ్డి జనసేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో జెడ్ పి ఎస్ ఎస్ ఉర్దూ మీడియం, డ్రైవర్స్ కాలని పాఠశాల లో డ్యూయల్ డెస్క్ బెంచీలు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు యం.శ్రీకాంత్, లక్ష్మారెడ్డి, నరేందర్ రెడ్డి, భాను, బీజేపీ నాయకులు విపుల్ జైన్,నీహాల్, వసీం, నవీన్, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు



# నూతన సివిల్ జడ్జిలకు బార్ అసోసియేషన్ సత్కారం




**గుంటూరు, ఏప్రిల్ 10 (నేటి మనదేశమ్)** : ఇటీవల గుంటూరు జిల్లాకు చెందిన న్యాయవాదులు జూనియర్ సివిల్ జడ్జిలుగా ఎంపికైన సందర్భంగా గుంటూరు బార్ అసోసియేషన్ గురువారం జిల్లా కోర్టు ప్రాంగణంలో అభినందన సభ నిర్వహించి సన్మానించారు. ఈ కార్యక్రమానికి గుంటూరు జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయి కళ్యాణ్ చక్రవర్తి హాజరై వారిని సన్మానించి మాట్లాడుతూ జూనియర్ సివిల్ జడ్జిలుగా ఎంపికైన వారు నిరంతరం నాలెడ్జ్ పెంచుకుంటూ, సమాజం మెచ్చుకునే విధంగా మంచి తీర్పులు వెలువరించాలని అన్నారు. కాకుమాను మండలం కొమ్మూరుకు చెందిన ఎస్.కె.రేష్మ మాట్లాడుతూ తాను వ్యవసాయ కుటుంబం నుండి వచ్చానని, తల్లిండ్రులు ఖాసిం, ఫిజీదా, ఆత్తమామలు ముజావర్, మౌలాలి, కుల్సూమ్ ప్రోత్సాహంతో విజయం సాధించానని చెప్పారు. అలాగే పొన్నూరు కోర్టులో అసిస్టెంట్ ప్రభుత్వ ప్లీడర్‌గా పనిచేస్తున్న ప్రముఖ న్యాయవాది వట్టికూటి లీలా ప్రసాద్ కుమార్తె వట్టికూటి దివ్యచౌదరి విశాఖ పట్నంలోని దామోదరం సంజీవయ్య నేషనల్ లా కాలేజిలో న్యాయ విద్య అభ్యసించి, తండ్రి వద్దే ప్రాక్టీస్ చేస్తూ జూనియర్ సివిల్ జడ్జిగా విజయం సాధించారు. చిలకలూరి పేటకు చెందిన సాతులూరు యమున, గుంటూరు బార్ అసోసియేషన్‌కు చెందిన అవ్వారి వెంకట నాగమహాలక్ష్మి గాయత్రి, బాపట్లకు చెందిన ఇమ్మిడిశెట్టి యలమందరావు, మంగళగిరి బార్ అసోసి యేషన్‌కు చెందిన లోకం సాయిశ్వేత జూనియర్ సివిల్ జడ్జి పోస్టులు పొందారు. వీరందర్నీ బార్ అసోసియేషన్ ఘనంగా సత్కరించింది. కార్యక్రమంలో గుంటూరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మదిరి నాగేశ్వరరావు, కార్యదర్శి వీరమణేంద్ర, ఉపాధ్యక్షురాలు రేవతి, కార్యవర్గ సభ్యులు, న్యాయమూర్తులు వివిఎల్ సత్యవతి, ఆర్.శరత్ బాబు, పెద్ద సంఖ్యలో న్యాయవాదులు హాజరై వారిని అభినందించారు.

# కార్యకర్తలతో ఎల్ కోట టీడీపీ క్యాంప్ కార్యాలయంలో సమావేశం

- కార్యకర్తలే పార్టీకి బలమైన పునాది అన్న ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి
- స్థానిక సంస్థల ఎన్నికల విజయంగా ప్రతి ఒక్కరూ పని చేయాలన్న ఎమ్మెల్యే కోళ్ల
- ప్రజల్లోకి సూపర్ సిక్స్ పథకాలు అమలు వాటి ద్వారా వచ్చే లబ్ధి తెలియజేయాలని పిలుపు





**కొత్తవలస (ఎల్.కోట) ఏప్రిల్ 10, నేటి మనదేశం ప్రతినిధి** :- ఎల్.కోట, శృంగవరపుకోట నియోజకవర్గం ఎల్.కోట టిడిపి క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి నియోజకవర్గ స్థాయి కార్యకర్తలతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..

నియోజకవర్గ అభివృద్ధిలోనూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలోనూ కార్యకర్తలు పోషిస్తున్న పాత్ర ఎంతో కీలకమని కొనియాడారు. అలానే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం నిరంతరం శ్రమిస్తున్న ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని ఆమె హామీ ఇచ్చారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గంలో ఉన్న అన్ని గ్రామ పంచాయతీలలో క్షేత్రస్థాయిలో చేపట్టబోయే సేవా కార్యక్రమాలు, పార్టీ బలోపేతంపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకు రావాలని, వాటి పరిష్కారానికి సత్వరమే చర్యలు చేపడతామని తెలిపారు. కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పనిచేసి నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో ముందంజలో ఉంచాలని ఆమె పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో పలువురు ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచులకు సన్మానం



**రౌతులపూడి, ఏప్రిల్ 10 (నేటి మనదేశమ్)** : మండలంలో పదవీ విరమణ పొందిన ఆయా పంచాయతీల మాజీ సర్పం చ్‌లను నియోజక వర్గ వైసిపి ఇన్‌ఛార్జ్ ముద్ర గడ గిరిబాబు సత్కరించారు. గురువారం వైసిపి రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి జమీలు నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులను సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచులుగా గ్రామాల అభివృద్ధికి చేసిన కృషిని గిరిబాబు అభినందించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి గొల్లు లక్ష్మణమూర్తి, వైసిపి మండల అధ్యక్షులు చింతకాయలు వీరవెంకట సత్యనారాయణ, నియోజవర్గ వైసిపి బిసి సెల్ అధ్యక్షులు సర్ణం శ్రీను, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# సౌర విద్యుత్‌తో పర్యావరణానికి మేలు



**కొత్తపేట (కోనసీమ) ఏప్రిల్ 10 (నేటి మనదేశమ్)** : ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై సోలార్ పలకలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా పర్యావరణానికి ఎటువంటి నష్టం లేకుండా విద్యుత్తు పొందవచ్చని ఎంఎల్ఎ బండారు సత్యానందరావు పిలుపునిచ్చారు. ముందుగా బిల్లకుర్రు సబ్‌స్టేషన్ వద్ద మోడేకుర్రు, గొలకోటివారిపాలెం గ్రామాలకు 24 గంటలు త్రీ ఫేస్ విద్యుత్ సరఫరా చేయడానికి రూ.1.50 కోట్లతో ఏర్పాటుచేసిన 11 కెవి లైన్ ట్రాన్స్‌ఫార్మర్లు, 11 కెవి బ్రేకర్‌ను ఆయన శుక్రవారం ప్రారంభించారు. అనంతరం కొత్తపేట గోగువారి పేటలో పిఎం సూర్యఘర్ పథకంలో భాగంగా ఏర్పాటు చేసిన సోలార్ విద్యుత్ యూనిట్ లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్‌టి లబ్ధిదారులకు పిఎం సూర్యఘర్ పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. పిఎం సూర్య ఘర్ తరపున ఎస్‌సి, ఎస్‌టి లబ్ధిదారులకు 2కెవి ఉచిత విద్యుత్ అందించాలనే లక్ష్యంతో, సోలార్ పలకలు ఇంటిపై అమరు స్తున్నారని అన్నారు. దీనితో ఉచిత విద్యుత్ పొందడంతో పాటు ఇంకా విద్యుత్ మిగిల్తే విద్యుత్ సంస్థలకు విక్రయించి ఆదాయం పొందడానికి అవకాశం ఉంటుందన్నారు. పిఎం సూర్య ఘర్ లో భాగంగా ఎస్‌సి, ఎస్‌టి లబ్ధిదారులకు 2కెవి విద్యుత్ సౌకర్యం కల్పనలో భాగంగా రూ.1.50లక్షల ఉచిత సౌర యూనిట్ ఏర్పాటు చేస్తారన్నారు. 2 కెవి కి సుమారు 240 యూనిట్లు విద్యుత్ ఉత్పత్తి అవుతుందని, ఎస్‌సి, ఎస్‌టిలు ఈ సౌర యూని ట్‌ను ఉచితంగా పొందవచ్చున్నారు. కొత్తపేట నియోజకవర్గంలో ఎస్‌సి, ఎస్‌టి వర్గాలకు చెందిన వారు ఉచిత విద్యుత్తు 200 యూనిట్లు విని యోగించుకుంటున్న వాళ్ళు మొత్తం 12,243 మందిని గుర్తించారన్నారు.

# మధ్యాహ్న భోజనం అమలు తీరును పరిశీలించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట, ఏప్రిల్ 10 (నేటి మనదేశమ్)** : కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం రాజపుడి హై స్కూల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు మధ్యాహ్న భోజనం పథకం అమలు విధానాన్ని తనిఖీ చేసినట్లు చెప్పారు. విద్యార్థులతో కలిసి స్వయంగా క్యూలైన్‌లో నిలబడిన ఎమ్మెల్యే.. భోజనం పెట్టించుకున్నారు. అనంతరం విద్యా ర్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులు అందరూ పాఠశాలలోనే భోజనం చేసేలా నిర్వాహకులు, ప్రధానోపాధ్యాయుడు, విద్యా కమిటీ ఛైర్మన్ బాజీ చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం చేయని పలువురు విద్యార్థులను కారణాలు అడిగి తెలుసుకున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే.. పాఠశాలలో ఉన్న 540 మంది విద్యార్థులకు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా ప్లేట్లను అందిస్తామన్నారు.

# ముఖ గుర్తింపు హాజరుపై కూలీలు అసహనం



**మక్కువ, ఏప్రిల్ 10 (నేటి మనదేశమ్)** : ఉపాధి హామీ పనిలో ముఖ ఆధారిత హాజరుపై కూలీలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. సర్వర్లు సక్రమంగా పనిచేయకపోవడం వల్ల కూలీలకు ఫేసియల్ యాప్ ద్వారా హాజరు సక్రమంగా తీసుకోవడం లేదు. దీంతో కూలీలు ఇబ్బందులు పడుతున్నారు. గురువారం మండలం లోని దబ్బగెడ్డలో బసందొరబంద చెరువులో ఈ ఏడాది మొదటిసారిగా ఉపాధి వేతనదారులకు పని కల్పించారు. దాదాపు 250 మంది వేతన దారులు పనికి వెళ్లారు. వీరందరికీ ఫేస్ రికగ్నైజ్డ్ హాజరుకు సిబ్బంది ఉపక్రమిం చినప్పటికీ ప్రయోజనం లేకపోయింది. ఇందులో 50 మందికి మాత్రమే హాజరు నమోదయింది. దీంతో మిగిలిన కూలీలు ఉసురుమంటూ వెనుతిరగాల్సి వచ్చింది. ఫలితంగా వేతనదారులంతా ఈ విధానం పై అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఎపిజివిబి ఖాతాలు ఇవ్వొచ్చుఎపిజివిబి ఖాతాదారులు గతంలో ఉన్న ఖాతా నెంబర్ కాకుండా కొత్తగా 15 అంకెలతో కూడిన కొత్త ఖాతా నెంబర్‌ను పొందుపరచాలని ఉపాధి హామీ సిబ్బంది వేతనదారులకు తెలిపారు. ఏ విధమైన అపోహాలు వద్దని ఈ అకౌంట్లో గతంలో మాదిరిగా డబ్బులు జమవుతాయని వేతనదారులకు భరోసా ఇచ్చారు.

# తప్పుల్లేకుండా మూల్యాంకన ప్రక్రియ జరగాలి : జెసి



**మన్యంజిల్లా, ఏప్రిల్ 10 (నేటి మనదేశమ్)** : పదో తరగతి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మూల్యాంకన ప్రక్రియలో ఎలాంటి తప్పులకు తావులేకుండా అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్‌రెడ్డి అధికారులను, ఉపాధ్యాయులను ఆదేశించారు. ప్రతి మార్కు విద్యార్థి భవిష్యత్తుకు కీలకమని, కోడింగ్, డీకోడింగ్ ప్రక్రియలో ఎక్కడా నిబంధనల ఉల్లంఘన జరగకూడదని స్పష్టం చేశారు. పట్టణంలోని డివివిఎం ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదో తరగతి మూల్యాంకన ప్రక్రియను (స్పాట్ వాల్యుయేషన్) జాయింట్ కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన వాల్యుయేషన్ కేంద్రంలోని ఉపాధ్యాయులు సమాధాన పత్రాలను దిద్దుతున్న తీరును పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నిర్దేశించిన సమయంలోగా పారదర్శకంగా మూల్యాంకనాన్ని పూర్తి చేయాలని అధికారులను కోరారు. ఎండ తీవ్రత దృష్ట్యా మూల్యాంకన కేంద్రంలో ఉపాధ్యాయులకు అవసరమైన మంచినీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు మరియు తగినంత గాలి, వెలుతురు ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. తనిఖీ కార్యక్రమంలో స్పాట్ వాల్యుయేషన్ అధికారులు, విద్యాశాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టెన్త్ మూల్యాంకన కేంద్రం వద్ద ఫ్యాప్టో నిరసన




**విజయనగరం, ఏప్రిల్ 10 (నేటి మనదేశమ్)** : రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 12వ పిఆర్‌సి కమిషన్‌ను నియమించి, 30శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలని డిమాండ్‌చేస్తూ ఫ్యాప్టో ఆధ్వర్యాన గురువారం విజయనగరంలోని పిఎస్ఆర్ పాఠశాలలో పదో తరగతి మూల్యాంకన కేంద్రం వద్ద ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల వరకు నిరసన కొనసాగించారు. ఈ సందర్భంగా ఫ్యాప్టో జిల్లా ఛైర్మన్ పాల్తేరు శ్రీనివాస్, సెక్రటరీ జనరల్ సిహెచ్ భాస్కరరావు, ఆర్థిక కార్యదర్శి డి. శ్యామ్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఉద్యోగులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని అన్నారు. మంచి పిఆర్‌సి ఇస్తామని, ఆలస్యం అయితే కరువు భత్యం ప్రకటిస్తామని, దీర్ఘకాలిక బకాయిలను చెల్లిస్తామని, సిపిఎస్/జిపిఎస్ స్థానంలో మెరుగైన పెన్షన్ విధానం తీసుకొస్తామని, పెండింగ్ డిఎలను విడుదల చేస్తామని హామీ ఇచ్చినా, ఇప్పటివరకు అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 12వ పిఆర్‌సి ఇప్పటికే మూడు సంవత్సరాలు ఆలస్యమైందని, కనీసం పిఆర్‌సి కమిషన్‌ను కూడా ప్రభుత్వం నియమించకపోవడం ఆందోళనకరమని అన్నారు. ప్రతిసారి పిఆర్‌సి ఆలస్యం వల్ల ఉద్యోగులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారని, వెంటనే 30శాతం మధ్యంతర భృతి మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సుమారు రూ.30 వేల కోట్ల బకాయిల చెల్లింపులకు స్పష్టమైన రోడ్ మ్యాప్ ప్రకటించి, విడతల వారీగా ఉద్యోగుల ఖాతాల్లో జమ చేయాలని కోరారు. నాలుగు డిఎలు పెండింగ్‌లో ఉంచడం అన్యాయమని, వెంటనే వాటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎస్, జిపిఎస్ విధానాలను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, మెమో 57 అమలు చేసి 2003 డీఎస్సీ ఉపాధ్యాయులను పాత పెన్షన్ కిందికి తీసుకురావాలని కోరారు. మున్సిపల్ ఉపాధ్యాయుల పిఎఫ్ సమస్యను పరిష్కరించి, అర్బన్ ఎంఈఓ పోస్టులను కేటాయించాలని సూచించారు. కేజీబీవీ, మోడల్ స్కూల్స్, గురుకులాలు, ఎయిడెడ్ పాఠశాలల సమస్యలను పరిష్క రించాలని కోరారు. కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు కె.విజయగౌరి, డి.ఈశ్వర రావు, జోగి నాయుడు, ఎల్. శివ ప్రసాద్, జి.సూర్య నారాయణ, ఎమ్.బల రామునాయుడు, ఎన్.వెంకట్ నాయుడు, వై.అప్పారావు, కె. శ్రీనివాస్ రావు, ఎన్.వి.పైడిరాజు, వి.రమణ, టి. సన్యాసి రాజు, యం. మదన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# యానాంలో పోలింగ్ ప్రశాంతం



**యానాం, ఏప్రిల్ 10 (నేటి మనదేశమ్)** : యానాం అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల పోలింగ్ ప్రక్రియ గురువారం స్వల్ప ఘటనల మినహా ప్రశాంతంగా జరిగింది. ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ శివరాజ్ మీనా పర్యవేక్షణలో 42 పోలింగ్ బూత్‌లలో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకూ పోలింగ్ జరిగింది. ఉదయం మందకొడిగా ప్రారంభ మైన పోలింగ్ గంట తరవాత ఊపందు కుందుకుంది. 9 గంటలకు 16.6 శాతం ఓటింగ్ నమోదు అయింది. 11గంటలకు 36.4 శాతం, మధ్యాహ్నం 1 గంటకు 57.12 శాతం, 3 గంటలకు 74.63 శాతం నమోదు అయ్యింది. సాయంత్రం 5 గంటలకు 89.80 శాతం నమోదు అయ్యింది. ఒంటి గంట తరువాత ఎండ తీవ్రత వల్ల కొన్ని పోలింగ్ బూత్‌ల వద్ద ఓటర్లు తగ్గినా 3 గంటల తరువాత నుంచి ఆయా పోలింగ్ బూత్‌ల వద్ద ఓటర్లు బారులు తీరారు. వృద్ధులు, వికలాంగులు సైతం సహాయకులతో బూత్‌లకు వచ్చి ఓటు హక్కును వినయోగించుకున్నారు. స్థానిక ఎంజిజి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో మహిళా ఎన్నికల సిబ్బందితో పింక్ బూత్‌ను, మెట్టకూరు లోని ప్రభుత్వ ఉన్నత పాఠ శాలలో యువ సిబ్బందితో యూత్ బూత్‌ను ఏర్పాటు చేశారు. పోలింగ్ సంద ర్భంగా పలు వీధుల్లో ఆయా పార్టీల కార్యకర్తలు హడావుడి చేయడం కనిపించింది. 93.35 శాతం పోలింగ్ నమోదుమొత్తం 93.35 శాతం పోలింగ్ నమోదైంది. 37,972 మంది ఓటర్లు ఉండగా 35,445 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి శివరాజ్ మీనా తెలిపారు.

# మొక్కజొన్న రైతులకు మద్దతుగా ప్రజా ప్రభుత్వం..

**కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి..**
**రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్..**



**ధర్మపురి, ఏప్రిల్ 10(నేటి మన దేశమ్ ప్రతినిధి)**: రబీ సీజన్ లో రైతులు పండించిన మొక్కజొన్న పంటకు మద్దతు ధర కల్పించాలని ప్రభుత్వం డీసీఎంఎస్ ల ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని, రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం ధర్మపురి వ్యవసాయ మార్కెట్ లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది రైతులు ధర్మపురి నియోజకవర్గంలో 25% అధికంగా మొక్కజొన్న సాగు చేశారని అన్నారు. ధర్మపురి నియోజకవర్గంలోని ధర్మపురి, వెల్గటూర్, బుగ్గారం, గొల్లపల్లి, పెగడపల్లి మరియు ఎండపల్లి మండలాల్లో సీజన్ లో 4898 ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగు చేశారని మంత్రి తెలిపారు. ఆరు మండలాల్లో సుమారుగా 1.46 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని వ్యవసాయ అధికారులు అంచనా వేశారని మంత్రి తెలిపారు. రైతులు పెద్ద ఎత్తున పంట సాగు చేసిన నేపథ్యంలో రైతులకు మద్దతు ధర కల్పించాలని ప్రభుత్వం మెక్కజోన్నల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి వివరించారు. రైతులు పండించిన పంటను దళారులు క్వింటాలుకు రూ. 1600 మాత్రమే చెల్లించి కొనుగోలు చేస్తున్నారని మంత్రి వివరించారు. రైతులకు మద్దతు ధర అందించాలని ప్రజా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తుందని మంత్రి తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాల్లో మొక్కజొన్నలు విక్రయించి క్వింటాలుకు రూ. 2400 మద్దతు ధర పొందాలని మంత్రి కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఏనాడు రైతుల సమస్యలు పట్టించుకోలేదని మంత్రి అన్నారు. ధాన్యం కొనుగోలు లో క్వింటాల్ కు నాలుగు కిలోల కోత విధించారని మంత్రి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గడిచిన రెండు సంవత్సరాలుగా ఎలాంటి కోత లేకుండా రైతులు పండించిన పూర్తి ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ ధర్మపురి మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుముల లావణ్య లక్ష్మణ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్, ధర్మపురి మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాను ఆరోగ్యవంతమైన సమాజంగా తీర్చిదిద్దుదాం- కలెక్టర్ రాజర్షి షా

**-స్టేడియంలో ప్రజలతో కలిసి యోగాసనాలు చేసిన కలెక్టర్**




**అదిలాబాద్ ఏప్రిల్ 10 (నేటి మన దేశమ్ ప్రతినిధి.** ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్పష్టం చేశారు. మారుతున్న జీవనశైలిలో పెరుగుతున్న మానసిక ఒత్తిడిని అధిగమించేందుకు, శారీరక, మానసిక సమతుల్యత సాధించేందుకు యోగా అత్యుత్తమ సాధనమని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక', 'తెలంగాణ రైజింగ్ 2047' కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం ఉదయం పట్టణంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో ప్రపంచ హోమియోపతి దినోత్సవం, ఆయుష్ డే సందర్భంగా 'హెల్త్ వీక్' వేడుకలలో యోగా శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్వయంగా పాల్గొని ప్రజలు, అధికారులు, విద్యార్థులతో కలిసి యోగాసనాలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "ఆరోగ్యం కోసం కలిసికట్టుగా.. విజ్ఞానంతో ముందుకు" జిల్లాను ఆరోగ్యవంతమైన సమాజంగా తీర్చిదిద్దేందుకు ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. యోగా ద్వారా శరీర దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతతను కూడా సాధించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, మున్సిపల్ చైర్మన్ బండారి అనూష ,రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి నరేందర్ రాథోడ్, ఇతర అధికారులు, వైద్య సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి సమాచారం ఇవ్వండి ...

**డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం...-సీఐ అశోక్ రెడ్డి .**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: ఏప్రిల్ 10: పినపాక నియోజకవర్గం (నేటి మన దేశమ్ ప్రతినిధి)** అశ్వాపురం మండల పోలీస్ శాఖ యువత ఆరోగ్యం, భద్రత మరియు భవిష్యత్తును కాపాడటానికి గంజాయి వినియోగం మరియు అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవడానికి కట్టుబడి ఉంది. డ్రగ్స్ దుర్వినియోగం ఒక తీవ్రమైన సామాజిక సమస్య. ఇది నిశ్శబ్దంగా యువత జీవితాలను నాశనం చేస్తూ కుటుంబాలను బలహీనపరుస్తుంది మరియు వ్యక్తులను నేరాల వైపు నడిపిస్తుంది. మన మండల ప్రజలకు సురక్షితమైన, డ్రగ్స్ రహిత వాతావరణాన్ని కల్పించడం పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యాలలో ఒకటి. గంజాయి లాంటి మహమ్మారి నుండి మన ఊరిని, యువత భవిష్యత్తుని కాపాడేందుకు గంజాయి వినియోగం లాంటి కార్యకలాపాలను గుర్తించి పూర్తిగా అరికట్టడానికి ప్రజల సహకారం ఎంతో అవసరం. బాధ్యత గల పౌరులు, యువజన నాయకులు, గ్రామ పెద్దలు మరియు ప్రజాప్రతినిధులు సమాజాన్ని రక్షించడంలో కీలక పాత్ర పోషించగలరు. అందువల్ల అశ్వాపురం మండల పోలీస్ శాఖ ప్రజలందరినీ గంజాయి వినియోగదారులు లేదా సరఫరా చేసే వ్యక్తుల గురించి విశ్వసనీయ సమాచారం అందించాలని కోరుతోంది. పోలీసులకు చర్యలు తీసుకునేందుకు ఉపయోగపడే సమాచారాన్ని అందించిన వారికి ?మంచి బహుమతి ఇవ్వబడుతుంది. సమాచారం ఇచ్చే వ్యక్తి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయి. ప్రజలు తమ సమాచారం ఈ ప్రత్యేక మొబైల్ నంబర్ ద్వారా అందించవచ్చు: ి87126 82093 ి.మీ చిన్న సమాచారం ఒక పెద్ద మార్పును తీసుకురాగలదు. మన యువతను కలిసి అశ్వాపురం మండలాన్ని పూర్తిగా డ్రగ్స్ రహిత మండలంగా కాపాడుకుందాం మార్చుకుందాం. ఇట్లు అశ్వాపురం పోలీస్ శాఖ

# కన్నతల్లిని కొట్టి ఇంట్లోంచి గెంటేసిన కర్కష కొడుకులు



**జగిత్యాల ఏప్రిల్ 10(నేటి మన దేశమ్ ప్రతినిధి)**: జగిత్యాల జిల్లా ధర్మపురి మండల కేంద్రానికి చెందిన చుక్క రమ (66), అనే వృద్ధ తల్లిని తండ్రి కర్మకాండ జరిగిన మరుసటి రోజే కొడుకులు చుక్క విజయ్, చుక్క భరత్ లు పోషించిక కొట్టి ఇంట్లోంచి గెంటి వేయగా చేయి విరిగిన పరిస్థితి లో జిల్లా కేంద్రం లోని సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ను ఆశ్రయించి, ఆయన సాయం తో ఆర్డీవో కు ఫిర్యాదు చేసింది. అనంతరం సీనియర్ సిటిజెన్స్ కార్యాలయంలో ఆ వృద్ధ తల్లి విలేకరులతో మాట్లాడుతూ నా భర్త అంత్యక్రియల, కర్మ కాండ ఖర్చులు సైతం కొడుకులు పెట్టక పోగా, చంపుతామని బెదిరించి కొట్టుతూ నా భర్త కట్టిన ఇంట్లోంచి చేయి విరిగినా గెంటి వేశారని, నా స్వంత డబ్బులు రూ. 3లక్షల తో పాటు 6తులాల బంగారు నగలు గుంజుకున్నారని రోదిస్తూ, వారిపై చర్యలు తీసుకోవాలని ఆర్డీవోను కోరానని, హరి అశోక్ కుమార్ సాయం తో ఎస్పీ కి సైతం ఫిర్యాదు చేస్తానని తెలిపింది. ఫిర్యాదు మేరకు వయో వృద్ధుల సంరక్షణ, పోషణ చట్టం సెక్షన్ 2(ఎ), సెక్షన్ 23 కింద కొడుకులపై కేసు నమోదు అయినట్లు, తల్లి దండ్రుల ను నిరాధరణ కు గురిచేసే వారికి 6నెలల జైలు శిక్ష విధించే అధికారం ఆర్డీవో కు ఉందని సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ అన్నారు. కార్యక్రమం లో వృద్ధుల చట్టం అధికారి పి. సి. హన్మంత్ రెడ్డి, తదితరులున్నారు.


# నూతన తాసిల్దారును మర్యాద పూర్వకముగా కలిసిన.. ఆదివాసి హక్కుల పోరాట సమితి.. తుడుం దెబ్బ నాయకులు




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: ఏప్రిల్ 10: పినపాక నియోజకవర్గం ( నేటి మన దేశమ్ ప్రతినిధి)** భద్రాది కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం, పినపాక మండల నూతన తాసిల్దారుగా శ్రీనివాస్ రెడ్డి కి, ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ శుభాకాంక్షలు తెలిపింది. ఈ సందర్భంగా ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు అలెం కోటి మాట్లాడుతూ..భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలంలో ఆదివాసి గిరిజనేతర్ల భూముల సమస్యలు ఉన్నాయని గుర్తు చేశారు. ఫారెస్ట్ఢ రెవెన్యూ జాయింట్ సర్వే సమస్యలు ఉన్నాయని తెలియపరిచారు. నాన్ ట్రేస్ వాళ్లకున్న పలుకుబడితో ప్రభుత్వ భూములు గిరిజనేతర్లు కబ్జా చేస్తా ఉంటే, పోరాడే వారిపై హక్కులు ఉన్నవారికి అధికారం లేకుండా అక్రమ కేసులు బనాయిస్తున్నారు. సివిల్ మ్యాటర్లో కచ్చితంగా ఫస్ట్ క్లాస్ తమరు పర్మిషన్ ఏజెన్సీ చట్టం ప్రకారంగా పోలీస్ వారు హోతి ఉత్సవం ప్రదర్శిస్తున్నారు. కావున తమరు చట్ట ప్రకారం తీసుకోవాలని గుర్తు చేశారు. ఆశ్రమ పాఠశాలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్ లో ఉంటున్న విద్యార్థులకు మెనూ ప్రకారంగా భోజనం నాణ్యతగా ఉండాలని వాటి నిత్యం పర్యవేక్షణ చెయ్యాలి అని గుర్తు చేశారు. మట్టి తోలకాలు, రకాలు అక్రమ ఇసుక రవాణా ప్రభుత్వ భూముల ఆక్రమణ జరిగే విషయాల్ని చర్చించారు. వీటిపై నూతనంగా నియమించబడిన తాసిల్దార్ మండల సమస్యలపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేసి చట్టపరంగా ముందుకెళ్తానని ప్రజల ఆశీస్సులు, పై అధికారుల సహకారాలు ఉంటే నేను శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజ్‌గిరిలో అభివృద్ధికి శ్రీకారం - బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

**నేరెడ్ మెట్, ఏప్రిల్ 10 నేటి మనదేశమ్ ప్రతినిధి :** మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు వేగం పెంచుతూ, ప్రజల సమస్యలపై స్పందన చూపుతున్నట్లు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మౌలాలి డివిజన్‌లో విస్తృతంగా పర్యటించిన ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అనంతరం మరణించిన వారి కుటుంబాలను పరామర్శించి వారికి మనోధైర్యం కల్పించారు. మౌలాలి డివిజన్‌లోని ప్రగతి నగర్‌లో రూ.29 లక్షల వ్యయంతో చేపట్టనున్న రహదారి నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అదేవిధంగా లక్ష్మీ నగర్‌లో రూ.9 లక్షలతో చేపట్టనున్న రోడ్డు పనులకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించడమే లక్ష్యంగా ఈ పనులు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీవాసులు, బిఆర్ఎస్ నాయకులు, అసిస్టెంట్ ఇంజనీర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మౌలాలి డివిజన్ భరత్ నగర్‌కు చెందిన కారింగుల రాణి గౌడ్ కుటుంబాన్ని, ఈస్ట్ మారుతి నగర్‌కు చెందిన భాగ్యానంద్ రావు కుటుంబాన్ని, వినాయక్ నగర్ డివిజన్ కాకతీయ నగర్‌కు చెందిన ప్రభాకర్ రెడ్డి కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేస్తూ ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల సుఖదుఃఖాల్లో ఎల్లప్పుడూ తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బద్దం పరుశురాం రెడ్డి, జేఏసీ వెంకన్న, ఏకే మురుగేష్, చిన్న యాదవ్, శ్రీధర్ గౌడ్, అమీనుద్దీన్, ఉస్మాన్, ఆదినారాయణ, వంశీ ముదిరాజ్, మారుతి ప్రసాద్, మారెడ్డి రాజశేఖర్ రెడ్డి, మహేష్, జోగు శీను, దినేష్, నవాబు, సాయికిరణ్, హబీబ్, గణేష్, మురళి నాయుడు, హరీష్ రెడ్డి, నర్సింగరావు, ఫరీద్, సురేష్, బాలకృష్ణ, పేపర్ శీను, బంగారు మల్లేష్, అరుణ్, వినీత్ తదితరులు పాల్గొన్నారు.



# వేములవాడలో 'కేసీఆర్ కప్' క్రికెట్ టోర్నీ ఏర్పాట్లు



**వేములవాడ, ఏప్రిల్ 10: నేటి మన దేశమ్ ప్రతినిధి** యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని బీఆర్ఎస్ నాయకులు సూచించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో నిర్వహించనున్న 'కేసీఆర్ కప్' క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాట్లలో భాగంగా శుక్రవారం రెండో బైపాస్‌లోని క్రీడా ప్రాంగణాన్ని పార్టీ నాయకులు పరిశీలించారు. బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పేరిట నియోజకవర్గ ఇంచార్జి చెల్మడ లక్ష్మీనరసింహారావు ఆధ్వర్యంలో ఈ టోర్నీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడల పట్ల ఆకర్షితులై ప్రతిభ చాటాలని సూచించారు. కేటీఆర్ యువతకు క్రీడల్లో మంచి అవకాశాలు కల్పిస్తున్నారని, వేసవి సెలవుల నేపథ్యంలో ఈ పోటీలు యువకులకు తమ ప్రతిభను మెరుగుపరుచుకునేందుకు వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు. టోర్నీలో విజేతలకు రూ.50 వేల ప్రథమ బహుమతి, రూ.25 వేల ద్వితీయ బహుమతితో పాటు షీల్డు అందజేయనున్నట్లు వెల్లడించారు. 28 వార్డులకు గాను ప్రతి రెండు వార్డులకు ఒక జట్టు చొప్పున మొత్తం 14 జట్లతో డ్రా తీసి షెడ్యూల్ ప్రకారం పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సీనియర్ క్రికెట్ క్రీడాకారుడు పెద్ది రాజు పర్యవేక్షణలో టోర్నీ జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ మాజీ చైర్మన్ ఏనుగు తిరుపతి రెడ్డి, రామతీర్థపు రాజు, మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, గోలి మహేష్, సిరిగిరి చందు, జోగిని శంకర్, గూడూరు మధు, వాసాల శ్రీనివాస్, గుడిసె సదానందం, రేగుల రాజేశం, మామిండ్ల కనకయ్య, పబ్బ మహేశ్, మిర్యాల సంతోష్, జంగిటి సంజీవ్, మంతెన సందీప్, లింగం రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ వైద్య విధానం ప్రపంచానికి ఆదర్శం

**జిల్లా కలెకర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల, ఏప్రిల్ 10, నేటి మనదేశమ్:** భారతీయ వైద్య విధానం ప్రపంచానికి ఆదర్శమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ప్రపంచ హోమియోపతి దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన ఉచిత మెగా ఆయుష్ వైద్య శిబిరానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, ప్రోగ్రాం అధికారులతో హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచానికి భారతీయ వైద్య విధానం ఆదర్శంగా నిలిచిందని, ఎన్నో రకాల వైద్య పద్ధతుల ద్వారా వ్యాధులను నయం చేసే విధానాలను అవలంబించడం జరుగుతుందని తెలిపారు. భారతీయ వైద్య వ్యవస్థలో హోమియో, ఆయుర్వేదం, యునాని, యోగ వంటి అనేక పద్ధతులలో వ్యాధులను నయం చేసేందుకు అవకాశం ఉందని తెలిపారు. కీళ్ల నొప్పులు, మధుమేహం, రక్త పటు వంటి దీర్ఘకాలిక వ్యాధులను హోమియోపతి, న్యాచురోపతి, యోగ వంటి విధానాల ద్వారా నియంత్రించవచ్చని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఆయుష్ వైద్యులు అందుబాటులో ఉన్నారని, ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. అతి సాధారణ ఖర్చులతో ప్రకృతికి దగ్గరగా యోగ, ఫిజియోథెరపీ ద్వారా అందించే చికిత్సకు మంచి ఫలితాలు లభిస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజా పలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రజల ఆరోగ్యం దృష్ట్యా పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని, గ్రామీణ స్థాయి నుండి పరిశుభ్రతపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలు పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమంలో స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని, మన జిల్లాను పరిశుభ్రంగా తీర్చిదిద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, వైద్యులు, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు కు కామారెడ్డిలో ఘన సన్మానం



**కామారెడ్డ్,ఏప్రిల్ 10.(నేటి మనదేశమ్ ప్రతినిధి)** బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు కామారెడ్డి వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం కి వచ్చిన సందర్భంగా వారికి ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షులు మొగిలిపల్లి భూమేష్ గుప్తా సంఘ సభ్యుల ఆధ్వర్యంలో వైశ్యులు ఘనంగా సన్మానం చేయడం జరిగింది. అనంతరం వారు రామారెడ్డి లో కల కాలభైరవ స్వామి దర్శనం కూడా చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు రమేష్ గుప్తా కామారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు నీలం చిన్న రాజులు, కూర శ్రీనివాస్, పి. శ్రీనివాస్ వలిపిశెట్టి భాస్కర్ బాల్దే విశ్వం, మొదలగు వారు పాల్గొన్నారు.

# కాళేశ్వరాన్ని రెండేళ్లుగా ఎందుకు నానబెట్టారు

- ఇప్పుడే రిపేర్లు చేయడంలో ఆంతర్యం ఏమిటో - గతంలోనే చేసివుంటే రైతులకు మేలు జరిగేది కదా
- కేవలం కమిషన్ల కోసమేనేమో అన్న అనుమానాలు - రియల్ ఎస్టేట్ కోసమే ఫ్యూచర్ సిటీ జపం
- జిహెచ్ఎంసిలో తీవ్ర అవినీతి జరుగుతోంది - మీడియా సమావేశంలో జాగృతి అధ్యక్షురాలు కవిత



**హైదరాబాద్, ఏప్రిల్ 10 :** కాళేశ్వరాన్ని వినియోగం లోకి తేవాలని ప్రభుత్వం నిర్ణయించడాన్ని స్వాగతి స్తున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. రెండున్నరేళ్లు దారుణంగా వ్యవహరించి పంటలు ఎండబెట్టారని ఆరోపించారు. ఇప్పటికే ఈ న ఇర్ణయం తీసుకుని ఉంటే రైతులకు మేలు జరిగి ఉండేదని అన్నారు. హైదరాబాద్‌లో కవిత మీడియాతో మాట్లాడుతూ..కమిషన్ల కోసమే ఇప్పుడు కాళేశ్వరానికి మరమ్మతులు అంటున్నారని మండిపడ్డారు. మున్సిపల్, అర్బన్ ఫారెస్ట్రీలో తీవ్రమైన అవినీతి జరుగుతోం దన్నారు. రియల్ ఎస్టేట్ కోసం ఫ్యూచర్ సిటీ పేరుతో హైదరాబాద్‌కు నష్టం చేయవద్దని కోరారు. అలాగే జీహెచ్ఎంసీలో తీవ్ర అవినీతి జరుగుతోందని కవిత ఆరోపించారు. అనేక గ్రామాలు జీహెచ్ఎంసీ పరిధిలో కలిసినా సరైన అభివృద్ధి జరగడం లేదని విమర్శించారు. హెచ్ఎండీఏ పరిధిలో 35 వేల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను అమ్మకానికి పెట్టారని తెలిపారు. ఆ మొత్తాన్ని హైదరాబాద్ అభివృద్ధికి ఉపయోగించలేదని కవిత ఆరోపించారు. హెచ్ఎండీఏకు చైర్మన్‌గా, వైస్ చైర్మన్‌గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని గుర్తు చేశారు. 2017 నుంచి 2021 వరకు 480 కోట్ల రూపాయల పనులను నామినేషన్ పద్ధతిలో కాంట్రాక్టులు ఇచ్చారని కవిత తెలిపారు. రేవంత్ రెడ్డి సీఎం అయిన తర్వాత మరో 1,140 కోట్ల రూపాయలను అదే పద్ధతిలో కాంట్రాక్టులు ఇచ్చారని వెల్లడించారు. ఇది ఆర్థిక శాఖ నిబంధనలకు వ్యతిరేకమని చెప్పుకొచ్చారు. రూ.50 కోట్ల టెండర్ వేస్తే దాదాపు 50 శాతం తిరిగి ప్రభుత్వానికి ఆదాయం వచ్చే అవకాశం ఉంటుందని.. కానీ నామినేషన్ పద్ధతిలో ఇలాంటి లాభం లేకపోవడం అవినీతికి దారితీస్తోందని ఆరోపించారు. నర్సరీ డిపార్ట్‌మెంట్‌లో పని చేస్తున్న 6 వేల మంది స్కిల్డ్ లేబర్‌కు 23,800 రూపాయలు ఇవ్వాల్సి ఉందని కవిత తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్డు వ్యవహారంలో ఒక కంపెనీపై సీఎం రేవంత్ రెడ్డి సిట్ వేయించారని.. తర్వాత ఏమైందో తెలియాలని ప్రశ్నించారు. ఔటర్ రింగ్ రోడ్డులో గత ప్రభుత్వం ఇచ్చిన కాంట్రాక్టును రేవంత్ రెడ్డి సిఎం అయ్యాక కూడా కొనసాగిస్తున్నారని విమర్శిం చారు. దీనిపై ఆరోపణలు చేసిన రేవంత్ దీనిని ఎలా కొనసాగిస్తారని అన్నారు. ప్లానింగ్ డిపార్ట్ మెంట్‌పై ముఖ్యమంత్రి దృష్టి పెడుతున్నారని.. సీఎం దగ్గర బ్యాగులు మోసే వ్యక్తి చెప్పినట్టు మాత్రమే పనులు జరుగుతున్నా యని కవిత ఆరోపించారు. జీహెచ్ ఎంసీ అంటే గుంపు మేస్త్రి పాలనలో జరుగుతున్న మహా అవినీతి అని వ్యాఖ్యానించారు. అవినీతి కోసమే సీఎం 'ఫ్యూచర్ సిటీ' అంటున్నారని కవిత అన్నారు. నెల 25వ తేదీన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 21 కమిటీలు వేశామని కవిత చెప్పారు. 500 మంది వలంటీర్లు సేవలు అందిస్తారని తెలిపారు. మహిళా బిల్లు అమలు కాకపోవడంతో 12 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో మహిళలు నష్టపోయారని చెప్పారు. 2027 జనగణన తర్వాత మహిళా రిజర్వేషన్లు అమలు చేస్తే న్యాయం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతున్నట్లు చెప్పారు. ధర్మపురి అరవింద్‌లో పురుష అహంకారం కనిపిస్తోందని.. ప్రజలు ఆయన్ను ఎప్పుడో మర్చిపోయారని కవిత వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రజల పక్షాన పోరాటం చేస్తున్నాను... ఎవరో చెప్తే పార్టీ పెట్టే స్థాయిలో లేను' అని కవిత స్పష్టం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను కేరళం ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని తాము వీడియో రిలీజ్ చేశామని కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు.

# లెబనాన్‌పై దాడులు.. పెద్దఎత్తున పౌరుల మరణాలపై భారత్ ఆందోళన



న్యూఢిల్లీ: లెబనాన్‌పై ఇజ్రాయెల్ జరుపుతున్న వైమానిక దాడులపై భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ దాడుల్లో పెద్ద సంఖ్యలో పౌరులు మరణించినట్టు వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నట్టు భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఉద్రిక్తలు తగ్గించి సంయమనం పాటించాలని కోరింది. అంతర్జాతీయ చట్టాల గౌరవం, పౌరుల రక్షణ అత్యంత ముఖ్యమని స్పష్టం చేసింది. అమెరికా, ఇరాన్ మధ్య రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చిన ప్పటికీ లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు కొనసాగిస్తోంది. లెబనాన్ ఈ ఒప్పందం పరిధిలోకి రాదని ఇజ్రాయెల్ వాదిస్తోంది. లెబనాన్‌పై దాడులు ఆపకుంటే అమెరికాతో శాంతి చర్చల నుంచి వైదొలుగుతామని ఇరాన్ హెచ్చరిస్తోంది.

**శాంతి, సుస్థిరతకు భంగం: ఎంఈఏ**

'లెబనాన్‌పై దాడుల్లో పెద్దసంఖ్యలో పౌరులు మరణించినట్టు వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. యూఎన్ఐఎఫ్ఐఎల్‌కు ట్రూప్ కంట్రిబ్యూటింగ్ దేశంగా లెబన్‌నాన్‌లో శాంతి, భద్రతలకు భారత్ ఎంతో వెచ్చిస్తోంది. జరుగుతున్న పరిణామాలు మాత్రం ఆందోళన కలిగిస్తున్నాయి. పౌరుల రక్షణ, అంతర్జాతీయ చట్టాలు, దేశాల సౌర్వభౌమాధికారాన్ని గౌరవించాలని కోరుతున్నాం . భారతదేశం ఎప్పుడూ పౌరుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తుంది. లెబనాన్‌లోని భారత పౌరుల భద్రతను అక్కడి ఇండియన్ ఎంబసీ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోంది' అని విదేశాంగ శాఖ కార్యదర్శి రణ్‌ధీర్ జైశ్వాల్ మీడియా సమావేశంలో తెలిపారు.

**మోదీ ఆదేశాలతో గల్ఫ్ దేశాల్లో మంత్రులు**

పశ్చిమాసియాలో పరిస్థితులను జాగ్రత్తగా గమనిస్తున్నామని, గల్ఫ్ ప్రాంతాల్లోని దేశాలతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు సాగిస్తున్నామని జైశ్వాల్ తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆదేశాల మేరకు దేశ ఇంధన భద్రతను పటిష్ఠం చేసేందుకు మంత్రులు గల్ఫ్ దేశాల్లో పర్యటిస్తున్నారని చెప్పారు. విదేశాంగ మంత్రి ప్రస్తుతం మారిషస్‌లో ఉన్నారని, అక్కడి నుంచి 11,12 తేదీల్లో యూఏఈలో పర్యటిస్తారని తెలిపారు. భారత్-యూఏఈ సంబంధాల బలోపేతంపై అక్కడి నాయకులతో చర్చిస్తారని అన్నారు. పెట్రోలియం మంత్రి సైతం ప్రస్తుతం ఖతార్‌లో పర్యటి స్తున్నట్టు చెప్పారు. భారత్‌కు నమ్మకమైన ఇంధన సరఫరాదారుగా ఉన్న ఖతార్ సైతం భారత్‌తో ఇందన సహకారానికి కట్టుబడి ఉన్నట్టు తెలిపిందని వివరించారు.

# రష్యాలో చిక్కుకుపోయిన 26 మంది భారతీయులు.. సుప్రీం కోర్టులో పిటిషన్



రష్యాలో చిక్కుకుపోయిన 26 మంది భారతీయులను స్వదేశానికి సురక్షితంగా తీసుకొచ్చేలా కేంద్రాన్ని ఆదేశించాలని కోరుతూ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిని పరిశీలించిన న్యాయ స్థానం విచారణకు అంగీకరించింది. అయితే, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని వీరిని రష్యాకు పంపించిన కొందరు ఏజెంట్లు.. వారిని తప్పుదోవ పట్టించారనే ఆరోపణ లున్నాయి. ఆ తర్వాత పుతిన్ సైన్యంతో కలిసి ఉక్రెయిన్ యుద్ధంలో పాల్గొనేలా వారిపై ఒత్తిడి తెచ్చారని సమా చారం. రష్యాలో 26 మంది భారతీ యులు చిక్కుకు పోయారని, వారి ఆచూకీ తెలుసు కోవడానికి దౌత్యపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ బాధిత కుటుంబాలు సుప్రీం కోర్టును ఆశ్రయించాయి. మాస్కో నిర్బంధంలో ఉన్న వారి ప్రస్తుత పరిస్థితి ఏంటనే విషయాన్ని తెలియ జేయాలని అందులో పేర్కొన్నాయి. ఉక్రెయిన్‌తో రష్యా చేస్తోన్న యుద్ధంలో వీరు పాల్గొనాల్సి వచ్చిందని.. కొందరు గాయపడటం, మరికొందరు నిర్బంధంలో ఉన్నట్లు తెలిసిందని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. పిటిషనర్ల విజ్ఞప్తిని పరిశీలించిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం.. కేంద్రాన్ని వివరణ కోరింది. ఈ పిటిషన్‌ను పరిశీలించి, కేంద్రం నుంచి సూచనలు తీసుకుంటానని ప్రభుత్వ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు తెలియజేశారు. ఇందుకు అంగీకరించిన న్యాయస్థానం.. ఈ నెల చివరలో దీనిపై విచారణ చేపడతామని తెలిపింది.

# ఉత్తర ప్రదేశ్ ఎస్ఐఆర్ జాబితా : తుది జాబితాలో 84 లక్షల ఓటర్లు చేరిక




లక్నో : ఉత్తరప్రదేశ్ ఎస్ఐఆర్ తుది జాబితాను శుక్రవారం ఆ రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ నవదీప్ రిన్వా విడుదల చేశారు. ఈ సందర్భంగా లక్నోలో లోక్‌భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో రిన్వా మాట్లాడుతూ ఎస్ఐఆర్ ముసాయిదా జాబితా కంటే.. తుది జాబితాలో 84 లక్షల మందికిపైగా ఓటర్లు చేరారని, మొత్తం ఓటర్ల సంఖ్య 13.39 కోట్లకు చేరిందని ఆయన వెల్లడించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ అక్టోబర్ 7 -- 2025 నుంచి ఏప్రిల్ 10 -- 2026 వరకు నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ ప్రక్రియ 75 జిల్లాల్లో 403 అసెంబ్లీ నియోజకవర్గాలు, పోలింగ్ కేంద్రాలను కవర్ చేసిందని ఆయన పేర్కొన్నారు. జనవరి 6 -- 2026న ఎస్ఐఆర్ యుసాయిదా జాబితాను రిన్వా విడుదల చేశారు. ఆ జాబితాలో 12,55,56,025 మంది ఓటర్లున్నారు. ఇందులో 6.88 కోట్ల మంది పురుషులు, 5.67 కోట్ల మంది మహిళలు, 4,199 ట్రాన్స్‌జెండర్ ఓటర్లున్నారు. 18 -- 19 వయసు గల ఓటర్లు 3,33,981 మంది ఉన్నారు. ప్రతి వెయ్యి మంది పురుషులకు 824 మంది మహిళా ఓటర్లు ఉన్నారు.ఇక నేడు విడుదల చేసిన తుది జాబితాలో ఓటర్ల సంఖ్య 13,39,84,792 మంది ఉన్నారు. పురుషుల ఓటర్లు 7,30,71,071 (54 శాతం), మహిళా ఓటర్లు 6,09,09,525 (45.46 శాతం), ట్రాన్స్ జెండర్ ఓటర్లు 4,206 (0.01 శాతం కన్నా తక్కువ) ఉన్నారు. ముసాయిదా జాబితా కంటే తుది జాబితాలో 18-19 వయసు గలవారు 17,63,360కి పెరిగారు. సుమారు 1.32 శాతం పెరిగింది. లింగ నిష్పత్తి కూడా మెరుగుపడింది. ప్రతి వెయ్యి మంది పురుషులకు 834 మంది మహిళా ఓటర్లున్నారు. మొత్తంగా ముసాయిదా జాబితాకు, తుది జాబితాకు 84, 28,767 మంది ఓటర్లు పెరిగారు. పెరిగిన వారిలో పురుషులు 42, 27,902, మహిళలు 42,00, 778 మహిళలు, 87 మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు పెరిగారు. ఇక మొత్తంగా 18 -- 19 వయసు గల వారు 14,239,379 మందికి పెరగగా, లింగ నిష్పత్తి 824 నుంచి 834కి పది పాయింట్ల మేర పెరిగింది. ఓటర్లు ప్రత్యేకించి కొన్ని జిల్లాలో పెరిగారని ఎన్నికల అధికారి వెల్లడించారు. ప్రయాగ్‌రాజ్‌లో 3,29,421, లక్నో 2,85,961, బరేలీ 2,57,000, ఘజియాబాద్ 2,43,666, జౌన్‌పూర్‌లో 2,37,590 మంది ఓటర్లు పెరిగారు. ఈ ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తికావడానికి ఎన్నికల అధికారులు, రాజకీయపార్టీలు, ఓటర్లను సమన్వయం చేసుకోవడం వల్లే ఇది సాధ్యమైందని సిఇఓ రిన్వా తెలిపారు. ఇక ఎస్ఐఆర్ ప్రక్రియలో 75 మంది జిల్లాల ఎలక్షన్ ఆఫీసర్లు (డిఇఓ), 403 ఇఆర్ఓ (ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు), 12,758 అసిస్టెంట్ ఇఆర్ఓలు, 18,026 బిఎల్ఓ సూపర్‌వైజర్లు, 1,77,516 బూత్ లెవల్ ఆఫీసర్లు (బిఎల్ఓ), 5,82,877 మంది బూత్ లెవల్ ఏజెంట్లు పాల్గొన్నారని ఆయన తెలిపారు.

# ప్రతిమ ఫౌండేషన్ మెగా వైద్య శిబిరం

**- ప్రజల నుండి విశేష స్పందన**




**వేములవాడ, ఏప్రిల్ 10: నేటి మన దేశమ్ ప్రతినిధి** ప్రజల ఆరోగ్య పరిరక్షణే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ వేములవాడలో నిర్వహించిన ఉచిత మెగా హెల్త్ క్యాంప్‌కు విశేష స్పందన లభించింది. వేములవాడ లయన్స్ క్లబ్, మాతృశ్రీ హాస్పిటల్ డాక్టర్ చికోటి సంతోష్ కుమార్ సౌజన్యంతో ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మున్నూరు కాపు సత్రంలో నిర్వహించిన మెగా హెల్త్ క్యాంప్ విజయవంతమైంది. ఈ శిబిరంలో అన్ని వైద్య విభాగాల నిపుణులు పాల్గొని సేవలు అందించగా, సుమారు 563 మంది రోగులు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అత్యవసర చికిత్స అవసరమైన 52 మందిని ప్రతిమ హాస్పిటల్‌కు రిఫర్ చేశారు. ఈ సందర్భంగా డా. చెన్నమనేని వికాస్, డా. దీప మాట్లాడుతూ సమాజ సేవే తమ ధ్యేయమని, ఆరోగ్య సేవలు ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవల లోటును తగ్గించేందుకు భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ ప్రెసిడెంట్ డా. శోభారాణి, బీజేపీ టౌన్ ప్రెసిడెంట్ రాపెల్లి శ్రీధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు కొండ దేవయ్య పటేల్, టౌన్ కౌన్సిలర్లు, నాయకులు, ప్రతిమ ఫౌండేషన్ ప్రతినిధులు, వైద్యులు, టెక్నీషియన్లు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యుత్ ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె



**హుస్నాబాద్ ఏప్రిల్ 10 నేటి మనదేశమ్** : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ విద్యుత్ శాఖ డీఈ కార్యాలయం ఎదుట తెలంగాణ విద్యుత్ ఆర్టిసన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు ఆర్టిసన్ ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె మూడవ రోజుకు చేరుకుంది. ఆర్టిసన్ కార్మికుల సమ్మెకు బిఆర్ఎస్ నాయకులు మద్దతు తెలిపారు. తమను సంస్థలో విలీనం చేసుకోవాలనే ప్రధానమైన డిమాండ్ తో సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, సంస్థ యజమాన్యం పట్టించుకోవడంలేదని ఆర్టిసన్ కార్మికులు వాపోయారు. ఆర్టిసన్ ఉద్యోగులను కన్వర్షన్ చేసి సంస్థలో పనిచేస్తున్న ఇతర ఉద్యోగులకు కల్పిస్తున్న అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. చాలీచాలని జీతాలతో వెట్టి చాకిరీ చేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, సంస్థ యజమాన్యం వెంటనే స్పందించి ఆర్టిసన్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.

# వేములవాడలో హీరో సాయి ధరమ్ తేజ్ సందడి

**ఘన స్వాగతం పలికిన కొండ దేవయ్య**



**వేములవాడ, ఏప్రిల్ 10: నేటి మన దేశమ్ ప్రతినిధి** దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ భీమేశ్వర స్వామివారి దర్శనార్థం శుక్రవారం మెగా సినీ హీరో సాయి ధరమ్ తేజ్ విచ్చేశారు. ఆలయ దర్శనానికి ముందు మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన సత్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య ఆయనకు ఘన స్వాగతం పలికి గజమాలతో సత్కరించారు. అనంతరం సాయి ధరమ్ తేజ్‌తో అభిమానులు ఫోటోలు దిగుతూ సందడి చేశారు. కార్యక్రమంలో కరాటే అసోసియేషన్ రాష్ట్ర నాయకుడు అబ్దుల్ మన్నాన్, మెగాస్టార్ చిరంజీవి అభిమాన సంఘం నాయకులు అరుణ తేజ చారి, పప్పీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ ను కలిసిన నూతన జిల్లా కాంగ్రెస్ కమిటీ నాయకులు



**వేములవాడ, ఏప్రిల్ 10: నేటి మన దేశమ్ ప్రతినిధి** కాంగ్రెస్ జిల్లా కమిటీ లో జిల్లా ఉపాధ్యక్షులు గా పులి రాంబాబు , జిల్లా కార్యదర్శి గా దూరిశెట్టి అరుంతేజ చారీ నియమితులయ్యారు. ఈ ఈ సందర్భంగా నియామకమైన రాంబాబు, అరుణ్ తేజ చారీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. తమ నియామకానికి సహకరించిన అది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ లో పిరమహమ్మద్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముప్పిడి శ్రీధర్ ఉన్నారు.

# గోడపత్రులు ఆవిష్కరించిన బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు



**మందమర్రి ఏప్రిల్ 10 నేటి మనదేశమ్ ప్రతినిధి :**ఏప్రిల్ 14వ తేదీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని బహుజన్ సమాజ్ పార్టీ వరంగల్ పార్లమెంట్ కేంద్రం హనుమకొండ కే డి సి గ్రౌండ్ నందు భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమానికి సంబంధించి మంచిర్యాల జిల్లా కేంద్రం చార్వాక ట్రస్ట్ ప్రాంగణం నందు గోడపత్రులను ఆవిష్కరించారు బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు కార్యకర్తలు. ఈ కార్యక్రమం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన, ముఖ్య అతిథి వరికిల్ల మల్లేష్ జోన్ ఇంచార్జి పెద్దపల్లి పార్లమెంట్ సీనియర్ నాయకులు కాదాసి రవీందర్, బెల్లంపల్లి నియోజకవర్గం అధ్యక్షులు దాగం శ్రీనివాస్, బెల్లంపల్లి నియోజకవర్గం ఇంచార్జి గోమాస బ్రహ్మానందం, మందమర్రి మండలం నాయకులు దుర్గం గంగారాం,పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు నర్ల గోపాల్ యాదవ్, నాయకులు ఆర్నకొండ చంద్రయ్య, మంచిర్యాల పట్టణ నాయకులు కుమ్మరి కృష్ణ చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

# భూమిని కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది : జిల్లా కలెక్టర్ కె హైమావతి



**సిద్ధిపేట ఏప్రిల్ 10 నేటి మనదేశమ్ ప్రతినిధి :**హుస్నాబాద్ ఇండస్ట్రియల్ పార్క్ లో భూమిని కోల్పోతున్న బాధిత రైతులకు ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా అండగా ఉంటామని, భూ సేకరణకు రైతులు సహకరించాలని జిల్లా కలెక్టర్ కె హైమావతి తెలిపారు. శుక్రవారం హుస్నాబాద్ సమీకృత కార్యాలయ సముదాయం లోని మీటింగ్ హాల్ లో టిజీఐఐసి ఇండస్ట్రియల్ పార్క్ లో వలన భూమి కోల్పోతున్న అక్కన్న పేట మండలం చౌటపల్లి , జనగామ, తోటపల్లి గ్రామాల రైతులతో భూ సేకరణ ప్రక్రియ గూర్చి జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. హుస్నాబాద్ నియోజకవర్గంలో అక్కన్న పేట మండలంలో చౌటపల్లి , జనగాం, తోటపల్లి గ్రామాల్లో దాదాపు 124 ఎకరాలు భూమి టిజీఐఐసి కి అందించి ఇండస్ట్రియల్ పార్క్ గా అభివృద్ధి చేసి ఈ ప్రాంతంలో పరిశ్రమలు స్థాపనతో ప్రాంత యువతకు ఉద్యోగ ఉపాధి లభిస్తుందని ప్రాంత అభివృద్ధి కోసం భూమిని ఇవ్వడానికి అందరూ సహకారం అవసరం అని తెలిపారు. మీప్రజావసరాల కోసం భూమిని త్యాగం చేస్తున్న మీకు ప్రభుత్వ తరపున దక్కాల్సిన నష్టపరిహారం త్వరగా అందేలా చూస్తామని భూమిని త్వరగా అందించేందుకు రైతులు ముందుకు రావాలని సూచించారు. ప్రభుత్వ నియమావళి ప్రకారం అందరికీ ఆమోద యోగ్యమైన పరిహారం అందిస్తానని హామీ ఇచ్చారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా యోగా తరగతి నిర్వహణ



**కామారెడ్డి,ఏప్రిల్ 10.(నేటి మనదేశమ్ ప్రతినిధి)**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "ప్రజా ప్రణాళిక -- ప్రగతి పాలన 99 రోజుల కార్యాచరణ"లిలో భాగంగా, హోమియోపతి మరియు ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం కామారెడ్డి జిల్లా యోగ కేంద్రంలో యోగా తరగతి కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి అధ్యక్షత వహించగా, ఆర్డిఓ వైవి గిరి, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్, జిల్లా స్థాయి అధికారులు వివిధ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, "ప్రగతి పాలన అనేది కేవలం మౌలిక సదుపాయాల అభివృద్ధి మాత్రమే కాకుండా ప్రజల ఆరోగ్యాభివృద్ధి కూడా. ఆయుష్ వైద్యం, యోగా మన సంస్కృతిలో అంతర్భాగం. వీటిని ప్రతి ఇంటికి చేర్చే బాధ్యత ఆరోగ్య శాఖపై ఉంది" అని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య సంరక్షణలో ఆయుష్ వైద్య విధానాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. యోగా, ఆయుర్వేదం, హోమియోపతి వంటి సంప్రదాయ వైద్య పద్ధతులు ఆరోగ్యాన్ని కాపాడటంతో పాటు జీవనశైలిని మెరుగుపరుస్తాయని,ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ మెగా ఆయుష్ వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సులభంగా వైద్య సేవలు అందించడమే ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశ్యమని వివరించారు. ప్రజలందరూ యోగా వంటి ఆరోగ్యకరమైన అలవాట్లను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి సహకరించాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన అవగాహన సదస్సులో డి ఎం మరియు హెచ్ ఓ మాట్లాడుతూ, ఆయుష్ వైద్య విధానాల్లో హోమియోపతి, ఆయుర్వేదం, యునాని వైద్యాల ప్రాముఖ్యతను వివరించారు. ముఖ్యంగా జీవనశైలి వ్యాధులు ఎన్ సి డి ఎస్ నివారణలో యోగా, ప్రాణాయామం కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.

అనంతరం ఆయుష్ విభాగం యోగా ఇన్స్ట్రక్టర్ ఆధ్వర్యంలో 45 నిమిషాలపాటు యోగా శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఇందులో సూక్ష్మ వ్యాయామాలు, తాడాసనం, వృక్షాసనం, భుజంగాసనం వంటి యోగా ఆసనాలు, అనులోమ-విలోమ, భ్రామరీ ప్రాణాయామాలు మరియు ధ్యానం చేయించబడింది. కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది ప్రతిరోజూ కనీసం 30 నిమిషాలపాటు యోగా చేయాలని, తమ పరిధిలో ప్రజలకు యోగా ప్రాముఖ్యతను తెలియజేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 80 మంది అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మాతృశ్రీ హాస్పిటల్‌లో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరం ప్రారంభం



**వేములవాడ, ఏప్రిల్ 10: నేటి మన దేశమ్ ప్రతినిధి** వేములవాడలోని మాతృశ్రీ హాస్పిటల్, బీఎన్ రావు హెల్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ సహకారంతో గురువారం ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఏప్రిల్ 10 నుంచి ప్రారంభమైన ఈ శిక్షణ శిబిరంలో ప్రతి బ్యాచ్‌కు 15 మందికి కుట్టు మిషన్‌పై శిక్షణ అందించనున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఎన్ఏసి ఫీజులను బిఎన్ రావు హెల్త్ ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ బిఎన్ రావు చెల్లించి శిబిరం నిర్వహణకు సహకరిస్తున్నారు. ఈ సందర్భంగా శిబిరం విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా ప్రపంచ హోమియోపతి దినోత్సవం వేడుకలు, మెడికల్ క్యాంప్ నిర్వహణ



**కామారెడ్డి,ఏప్రిల్ 10.(నేటి మనదేశమ్ ప్రతినిధి)**కామారెడ్డిలో ఎన్జీవోస్ కాలనీలో గల ప్రభుత్వ హోమియోపతి వైద్యశాలలో ఆయుర్వేద హోమియోపతి యునాని వైద్య శిబిరంను 14వ వార్డ్ కౌన్సిలర్ రాంశెట్టి హర్షిత ప్రారంభించారు. ప్రపంచ హోమియోపతి దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ క్యాంప్ చేపట్టి ఉచితంగా మందులు అందించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము నిర్వహిస్తున్న ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా డైరెక్టర్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఆయుష్ మరియు రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ వరంగల్ ఆదేశానుసారము ఈనెల 10వ తేదీన శుక్రవారం నాడు హోమియోపతి, ఆయుష్ డే నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో దీర్ఘకాలిక వ్యాధులు, కీళ్ల వ్యాధులు, మోకాళ్ళ నొప్పులు, చర్మవ్యాధులు మధుమేహము, అర్షమోల, బ్లడ్ ప్రెషర్ మొదలగు దీర్ఘకాలిక అన్ని రకములైన వ్యాధులకు వైద్యులచే పరీక్షించి ఉచితంగా జరిపారు. ఆయుర్వేద, హోమియో, యునాని మందులు అందించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి డి ఎం హెచ్ ఓ డాక్టర్ రవీందర్ గౌడ్, డాక్టర్ వెంకటేశ్వర్లు (ఆయుర్వేదం), డాక్టర్ మాలికా జునైడి (హోమియోపతి ), వైద్యురాలు నహిదా తరుణ్ణం (ఆయుర్వేదం) డాక్టర్ విజయ (యునాని) డాక్టర్ దేవయ్య(ప్రకృతి వైద్యం ) కిషోర్ (ఫార్మసిస్ట్). జ్యోత్స్న( ఫార్మసిస్ట్) సుమలత; రాజన్న, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆ చిన్నారులకు ఉజ్వల భవిష్యత్తు ఉంది.. వారి జ్ఞాపక శక్తి చూసి ఫిదా అయ్యా ఎస్పి

**చిన్నారుల అసాధారణ ప్రతిభ : భగవద్గీత పఠనంలో "ఎలైట్ వరల్డ్ రికార్డ్" సాధించిన అన్నదమ్ములు**



**కామారెడ్డి,ఏప్రిల్ 10.(నేటి మనదేశమ్ ప్రతినిధి)**చిన్నారుల అసాధారణ ప్రతిభ : భగవద్గీత పఠనంలో "ఎలైట్ వరల్డ్ రికార్డ్" సాధించిన అన్నదమ్ములు కురుక్షేత్ర నుండి శృంగేరి వరకు: ఆధ్యాత్మిక వేదికలపై మారుమోగిన కామారెడ్డి చిన్నారుల పేరు,శ్లోకాలతో శ్రద్ధ, జ్ఞాపకశక్తికి నిదర్శనం -- చిన్నారుల ప్రతిభకు ప్రశంసలు. గీతా పఠనంతో గోల్డ్ మెడల్ సాధించిన చిన్నారులను అభినందించిన జిల్లా ఎస్పి యం. రాజేష్ చంద్ర బిక్నూర్ ఎస్సై ఆంజనేయులు కుమారులు కుశాల్ మనోహర్ యాదవ్ మరియు కార్తీక్ మనోహర్ యాదవ్ లు ఆధ్యాత్మిక రంగంలో అద్భుత ప్రగతిని కనబరుస్తున్నారు. వీరు తల్లిదండ్రుల ఆశీర్వాదం మరియు ప్రోత్సాహంతో గత రెండు సంవత్సరాలుగా "గీతా పరివార్" నిర్వహిస్తున్న ఆన్‌లైన్ తరగతుల ద్వారా శిక్షణ పొందుతూ, భగవద్గీతలోని 18 అధ్యాయాలలో గల 700 శ్లోకాలను అనర్గళంగా కంఠతా నేర్చుకున్నారు. వీరి అకుంఠిత దీక్షకు గుర్తింపుగా గోల్డ్ మెడల్ సాధించడమే కాకుండా, ప్రతిష్టాత్మకమైన "గీతావ్రతి"గా గుర్తింపు పొందారు. కర్ణాటక రాజధాని బెంగళూరులో నిర్వహించిన "జ్ఞానస్మృతి" కార్యక్రమంలో తమ ప్రతిభను చాటి "ఎలైట్ వరల్డ్ రికార్డ్" సర్టిఫికేట్‌ను సొంతం చేసుకున్నారు. ఈ చిన్నారుల ప్రతిభ దేశవ్యాప్తంగా ప్రముఖ ఆధ్యాచిన్నారుల ప్రతిభ దేశవ్యాప్తంగా ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రాలలో ప్రశంసలు అందుకుంటోంది. గత ఏడాది జూన్ నెలలో శృంగేరి శారదా పీఠంలో నిర్వహించిన గీతా జ్ఞాన యజ్ఞంలో పాల్గొని, జగద్గురువులు శ్రీ శ్రీ విధుశేఖర భారతీ స్వామి వారి ఆశీస్సులు, ప్రశంసలు అందుకున్నారు. అలాగే ఇటీవల హర్యానా రాష్ట్రంలోని కురుక్షేత్రలో నిర్వహించిన "సహస్ర గీతాపఠన" కార్యక్రమంలో దేశం నలుమూలల నుండి వచ్చిన గీతా పాఠకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా యోగా గురువు బాబా రాందేవ్ మరియు అయోధ్య రామాలయ ట్రస్టు కోశాధికారి గురు గోవింద్ గిరి చేతుల మీదుగా ప్రత్యేక ప్రశంసలు అందుకొని జిల్లా పేరును జాతీయ స్థాయిలో నిలబెట్టారు. చిన్నారులు సాధించిన ఈ అరుదైన విజయాలను తెలుసుకున్న జిల్లా ఎస్పి రాజేష్ చంద్ర వారిని జిల్లా పోలీస్ కార్యాలయానికి పిలిపించుకొని ప్రత్యేకంగా ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా చిన్నారులు ఎస్పి సమక్షంలో భగవద్గీత శ్లోకాలను అత్యంత స్పష్టంగా పఠించారు. చిన్నారులు పఠించిన శ్లోకాలను శ్రద్ధగా విన్న ఎస్పి ,వాటి అర్థాలను అడిగి తెలుసుకోగా.. పిల్లలు ఆ శ్లోకాల అంతరార్థాన్ని ఎంతో అద్భుతంగా వివరించారు. చిన్నారుల ఏకాగ్రతను, జ్ఞాపకశక్తిని చూసి ఎస్పి ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ వారిని మనస్ఫూర్తిగా ప్రశంసించారు. అనంతరం ఎస్.పి. చిన్నారులకు స్వీట్లు తినిపించి, వారి ఉజ్వల భవిష్యత్తు కోసం ఆశీస్సులు అందజేశారు. చిన్న వయసులోనే ఇలాంటి ఉత్తమ మార్గంలో నడిపిస్తున్న తల్లిదండ్రులను అభినందిస్తూ, భవిష్యత్తులో ఈ చిన్నారులు ఉన్నత స్థాయికి ఎదిగి కన్నతల్లిదండ్రుల పేరుతో పాటు కామారెడ్డి జిల్లా పేరును కూడా దశదిశలా చాటాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి కె నరసింహ రెడ్డి, భిక్నూర్ ఎస్.ఐ. ఆంజనేయులు పాల్గొన్నారు. బిక్కనూర్ కామారెడ్డి పట్టణ ప్రజలంతా ఎస్సై ఆంజనేయులు కుటుంబ సభ్యులను అభినందనలతో ముంచెత్తుతున్నారు. ఇలాంటి బిడ్డలను కన్నా తల్లిదండ్రులు అదృష్ట వంతులని పొగుడుతున్నారు.

# భార్య, ఇద్దరు పిల్లల మృతికేసులో భర్త అరెస్ట్

**- 13 ఏళ్లుగా పరారీలో నిందితుడు**



**రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 10: నేటి మన దేశమ్ ప్రతినిధి** ముస్తాబాద్ మండలంలోని మొర్రాయిపల్లి గ్రామానికి చెందిన బోయిని ఆంజనేయులు అనే వ్యక్తిని భార్య, ఇద్దరు పిల్లల మృతికేసులో పోలీసులు అరెస్ట్ చేశారు. 2012లో జరిగిన ఈ ఘటన తర్వాత పరారీలో ఉన్న అతడిని ప్రత్యేక బృందం హైదరాబాద్‌లో అదుపులోకి తీసుకున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం.. ఆంజనేయులు 2007లో భాగ్యలక్ష్మిని వివాహం చేసుకోగా వీరికి ఇద్దరు కుమార్తెలు జన్మించారు. అనంతరం భాగ్యలక్ష్మి మూడోసారి గర్భవతిగా ఉన్న సమయంలో మళ్లీ ఆడబిడ్డ పుడుతుందని అనుమానంతో భర్త, అత్తమామలు ఆమెను మానసికంగా, శారీరకంగా వేధించినట్లు ఆరోపణలు ఉన్నాయి. వేధింపులు తాళలేక భాగ్యలక్ష్మి తన ఇద్దరు కుమార్తెలతో కలిసి ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటనపై అప్పట్లో కేసు నమోదు కాగా ఆంజనేయులు పరారీలోకి వెళ్లాడు. న్యాయస్థానం నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ చేయడంతో జిల్లా టాస్క్‌ఫోర్స్, ముస్తాబాద్ పోలీసులు ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి సాంకేతిక ఆధారాలతో హైదరాబాద్‌లో అతడిని పట్టుకున్నారు. అనంతరం కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించినట్లు ఎస్పీ వెల్లడించారు. తన కూతురు, మనవరాళ్ల మృతికి న్యాయం కోసం 13 ఏళ్లుగా ఎదురుచూస్తున్నానని భాగ్యలక్ష్మి తల్లి ఎల్లవ్వ తెలిపారు. ఇటీవల జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయగా స్పందించి మూడు రోజుల్లోనే నిందితుడిని అరెస్ట్ చేయడం పట్ల పోలీసులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ చూపిన టాస్క్‌ఫోర్స్ ఇన్స్పెక్టర్ నటేష్, ఎస్ఐ గణేష్, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# పీసరి శ్రీనివాస్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు



**శామీర్‌పేట, ఏప్రిల్ 10 నేటి మనదేశమ్ ప్రతినిధి :**దేవరయాంజాల్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పీసరి శ్రీనివాస్‌రెడ్డి జన్మదినం సందర్భంగా మల్కాజ్‌గిరి కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ శామీర్‌పేట్ డివిజన్ దేవరయాంజాల్‌లోని వీర హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. ఆలయ అర్చకులు సీతారామ చార్యులు, ఫణికుమార్ ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకం, ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా పీసరి శ్రీనివాస్‌రెడ్డిని పలువురు నాయకులు శాలువాలతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన గతంలో దేవరయాంజాల్ మాజీ సర్పంచ్‌గా, అల్వాల్ సొసైటీ మాజీ చైర్మన్‌గా, ఉమ్మడి శామీర్‌పేట్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడిగా, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపాధ్యక్షుడిగా సేవలందించి పార్టీకి, ప్రజలకు విశేష సేవలు అందించిన నాయకుడిగా గుర్తింపు పొందారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్టీఏ సభ్యుడు భీమిడి జైపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గోల్డ్ శ్రీనివాస్, రామాలయం మాజీ ధర్మకర్తలు పట్నం నర్సింహారెడ్డి, నానిగళ్ళ హరిగోపాల్, గుడిసేని హరికృష్ణ, మాజీ వార్డు సభ్యులు మనిగొండ శ్యామకుమార్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు సుతారిగుడెం దుర్గయ్య, రాజబోయిన శ్రీనివాస్ యాదవ్, కట్ట శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ కోర్సుల్లో ప్రతిభ చాటిన జగత్‌గిరిగుట్ట మహిళా కళాశాల విద్యార్థినులు




**శామీర్‌పేట, ఏప్రిల్ 10 నేటి మనదేశమ్ ప్రతినిధి :**ఆన్‌లైన్ విద్యా వేదికలో నిర్వహించిన కోర్సులను విజయవంతంగా పూర్తిచేసి ధృవపత్రాలు పొందిన విద్యార్థినులు భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకునే అవకాశాలు విస్తృతంగా ఉన్నాయని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇష్రత్ పేర్కొన్నారు. జగత్‌గిరిగుట్ట శామీర్‌పేట్ మహిళా కళాశాలకు చెందిన నలుగురు విద్యార్థినులు బ్యాంకింగ్, బీమా అంశాలు, కృత్రిమ మేధస్సు ఆధారిత లెక్కల నిర్వహణపై ఎనిమిది వారాల కోర్సులను మెరుగైన శాతంతో పూర్తిచేసి ప్రతిభ చాటారు. ఈ కోర్సుల ద్వారా బ్యాంకింగ్ ప్రాథమికాలు, రిజర్వ్ బ్యాంకు నిబంధనలు, డిజిటల్ బ్యాంకింగ్ విధానాలు, బీమా పాలసీలు, ప్రమాద నిర్వహణ, క్లెయిమ్ పరిష్కారం వంటి అంశాలతో పాటు లెక్కల నిర్వహణలో కృత్రిమ మేధస్సు వినియోగం, ఆర్థిక విశ్లేషణ పద్ధతులు, పన్నుల సిద్ధం, సాంకేతిక వ్యవస్థల సమన్వయం వంటి విషయాల్లో అవగాహన పెంపొందించుకున్నారు. విద్యార్థినుల సాధన వారి భవిష్యత్తుకు బలమైన పునాది అవుతుందని ప్రిన్సిపల్ డాక్టర్ ఇష్రత్ అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ స్రవంతి, అధ్యాపకులు రాజ్యలక్ష్మి, రజని తదితరులు పాల్గొన్నారు.

# సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడితే కఠిన చర్యలు

**కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్ గౌడ్**






**కోరుట్ల,ఏప్రిల్ 10(నేటి మన దేశమ్ ప్రతినిధి)**::సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడితే కఠిన చర్యలు తప్పవని కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్ గౌడ్ హెచ్చరించారు. కోరుట్ల మున్సిపల్ కమీషనర్ రవీందర్ ఆదేశాల మేరకు శుక్రవారం పట్టణంలోని రెస్టారెంట్లు, హోటల్స్, తోపాటు టిఫిన్ సెంటర్లు మున్సిపల్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి వారు వినియోగిస్తున్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్, నిలువ ఉంచిన ఆహార పదార్థాలను స్వాధీన పరుచుకొని 12 వేల రూపాయలు జరిమానాలు విధించడంతో పాటు బట్ట సంచుల వాడకంపై అవగాహన కల్పించారు. .అలాగే దుకాణాదారులకు ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ చేసుకోవాలని చెప్పారు. ఈసందర్భంగా మున్సిపల్ కమీషనర్ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిస్థాయిలో నిషేదించాలి లేనిపక్షణ భారీ జరిమానాలు విధించడంతో పాటు దుకాణాలు సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ట్రేడ్ లైసెన్స్ లేని వారు వెంటనే తీసుకోవాలని సూచించారు. వ్యాపార కార్యకలాపాలతో వెలువడిన చెత్తను తడి, పొడి,హానికరక చెత్తగా వేరు చేసి షాప్ వద్దకు వచ్చే మున్సిపల్ వాహనాలకు అందించాలని తెలిపారు లేనిచో ఎస్ డబ్ల్యు ఎ - 2019 చట్టం ప్రకారం జరిమానా విధించబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు రాజేంద్రప్రసాద్ , ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్, రికార్డ్ అసిస్టెంట్ జగదీష్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్, హేమంత్, జవాన్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# యోగాసనాలు, ధ్యానం

**జీవితంలో భాగం చేసుకోవాలి**
**- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**



**రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 10: నేటి మన దేశమ్ ప్రతినిధి** రోజూ యోగా సాధన చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వారోత్సవాల సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆయుష్ విభాగం ఇతర శాఖల సంయుక్త భాగస్వామ్యంతో యోగాపై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రపంచ హోమియోపతి దినోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం యోగా గురువు యోగాసనాలు వేయించి, ధ్యానం చేయించారు ధ్యానం, యోగాసనాలతో కలిగే లాభాలను వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి మార్చి 6వ తేదీన ప్రజా పాలన –ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. ఇందులో భాగంగా జూన్ 12 వ తేదీ వరకు వివిధ శాఖల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తు న్నామని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాల సందర్భంగా రోగ నిర్ధారణ పరీక్షలు, వైద్య శిబిరాలు, ఆరోగ్య అవగాహన సదస్సులు చేపడుతున్నామని వెల్లడించారు. మన దేశంలో పతంజలి యోగాను ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ రోజూ అరగంట నుంచి గంట సమయం పాటు వ్యాయామం, యోగా సాధన చేయాలని పిలుపునిచ్చారు. దీంతో శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూరుతుందని వివరించారు. దీంతో రోజు వారి పనితీరు, వృత్తి నిర్వహణకు ఉపయోగపడుతుందని తెలిపారు. యోగా జీవితంలో భాగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఎన్నో శారీరక రుగ్మతలు యోగాసనాలు, ధ్యానం సాధనతో దూరమవు తాయని చెప్పారు. యోగా అంటే జీవన విధానమని పేర్కొన్నారు. యోగాసనాలు, ప్రాణాయామం, ధ్యానం ఇతర అన్ని వివరాలతో ఆన్లైన్లో కూడా ఎన్నో వీడియోలు, గురువుల ద్వారా నేర్చుకునే అవకాశం ఉందని తెలిపారు. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆయుష్ కేంద్రాల్లో వీటిపై అవగాహన, శిక్షణ అందిస్తారని వెల్లడించారు. వైద్యులు చికిత్స, మందులతో పాటుగా యోగాసనాలు, ధ్యానం, ప్రాణాయామంతో ఎన్నో ఉపయోగాలు అని ఉన్నాయని చెబుతున్నారని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం ఆయుష్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ముఖ్య అతిథులను సన్మానించారు. ఈకార్యక్రమంలో సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారెడ్డి, ఆర్డీఓ వెంకటేశ్వర్లు, జిల్లా వైద్యాధికారి రజిత, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా మత్స్య శాఖ అధికారి సౌజన్య, డీవైఎస్ఓ రాందాస్, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వరి, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, డిప్యూటీ తహసీల్దార్ భాస్కర్ రెడ్డి, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, నర్సింగ్ కళాశాల విద్యార్థులు, వాకర్స్ అసోసియేషన్ బాధ్యులు, వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

# ఐటీసీ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి.

**టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి.**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: ఏప్రిల్ 10: బూర్గంపహాడ్ (నేటి మన దేశమ్ ప్రతినిధి)**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహడ్ మండలం సారపాక గ్రామ పంచాయతీలో ఉన్న ఐటీసీ పి ఎస్ పి డి.. కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి ఐటీసీ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఐ టి సి కాంట్రాక్ట్ కార్మికుల దీక్షా శిబిరాన్ని సందర్శించి, సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని గత 16 రోజులుగా ఆందోళన నిర్వహిస్తున్నప్పటికీ ఐటీసీ యాజమాన్యం కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. వెంటనే వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఐ టి సి, పి ఎస్ పి డి పేరుతో పంచ్ కార్డు ఇవ్వాలని, కాంట్రాక్ట్ కార్మికులు మరియు ప్లాంటేషన్ కార్మికులకు ఇప్పుడు ఇస్తున్న వేతనాలకు అదనంగా 500 రూపాయలు ఇస్తూ ఈ వేతన ఒప్పందంలో పెంచిన మొత్తం బేసిక్ లో కలపాలని, కాంట్రాక్ట్ కార్మికులకు మొత్తం వేతనంపై ఎటువంటి సీలింగ్ లేకుండా 20% బోనస్ ఇవ్వాలని, సి–4ఎల్ మరియు బి–1ఎల్ గ్రేడ్ లను వెంటనే తీసివేయాలని, వి ఆర్ ఎస్ స్కీం వెంటనే అమలు చేయాలని, ఫైనల్ సెటిల్మెంట్ మరల పునరుద్ధరించాలని, కాంట్రాక్టు కార్మికుల ఉద్యోగ నియామకంలో సీనియార్టీ ప్రకారం పర్మినెంట్ చేయాలని, కాంట్రాక్ట్ కార్మికులకు 26 డ్యూటీలు ఇస్తూ వీక్లీ ఆపులు కూడా వేతనం చెల్లించాలని, ప్లాంటేషన్ కార్మికులకు రవాణా సౌకర్యం మరియు డిస్పెన్సరీ మరియు అంబులెన్స్ సౌకర్యాలు కల్పిస్తూ, క్యాంటీన్ ఏర్పాటు చేయాలని, కాలనీ మెయింటెనెన్స్ లో పనిచేస్తున్న కాంటాక్ట్ కార్మికులకు పంచ్ కార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు మరియు కార్మికులు పాల్గొన్నారు

# జనగణన కార్యక్రమం దేశ అభివృద్ధికి కీలకం

**జనగణన, భూ స్వాధీన పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**కోరుట్ల,ఏప్రిల్ 10(నేటి మన దేశమ్ ప్రతినిధి)::**జనగణన కార్యక్రమం దేశ అభివృద్ధికి కీలకమని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు. జనగణన, భూ స్వాధీన పనులను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు. శుక్రవారం కోరుట్ల ఆర్డీవో కార్యాలయంలో కొనసాగుతున్న జనగణన(సెన్సస్) మరియు భూ స్వాధీన పనులను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత విభాగాల అధికారులతో మాట్లాడి పనుల ప్రగతిని సమీక్షించారు. జనగణన కార్యక్రమం దేశ అభివృద్ధికి కీలకమని పేర్కొన్న కలెక్టర్, ఖచ్చితమైన సమాచారం సేకరణకు అధికారులు కట్టుబడి పని చేయాలని సూచించారు. ప్రతి ఇంటికి చేరుకొని సమగ్ర వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. అలాగే భూ స్వాధీన ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. సంబంధిత భూ యజమానులకు న్యాయం



జరిగేలా చర్యలు తీసుకోవాలని, ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పనుల పురోగతిని పరిశీలించిన అనంతరం, నిర్ణీత కాలపరిమితిలో అన్ని పనులను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అధికారులు సమన్వయంతో పని చేస్తూ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి, తహసీల్దార్ కృష్ణ చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

# శ్రమకు విలువ - కట్టకూరులో ఉపాధి హామీ పనులపై పీడీ ఆకస్మిక తనిఖీ



**మధిర ప్రతినిధి /ముదిగొండ, ఏప్రిల్ 10, నేటి మన దేశమ్.** ముదిగొండ మండలంలోని కట్టకూరు గ్రామంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా పర్యటించి ఉపాధి హామీ పనులను పరిశీలించారు. గ్రామంలో కొనసాగుతున్న పనుల నాణ్యతపై ప్రత్యేకంగా దృష్టి సారించిన ఆయన, కూలీల శ్రమకు తగిన ఫలితం దక్కేలా ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో, పనులకు హాజరయ్యే కూలీల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ, పని ప్రదేశాల్లో తాగునీరు, నీడ వంటి సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. కూలీలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అనంతరం గ్రామ నర్సరీని సందర్శించిన పీడీ, మొక్కల పెంపకం మరియు నిర్వహణ తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. రాబోయే వర్షాకాలం నాటికి లక్ష్యాలకు అనుగుణంగా మొక్కలను సిద్ధం చేసి నాటాలని క్షేత్రస్థాయి సిబ్బందికి మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ పర్యటనలో కట్టకూరు గ్రామ సర్పంచ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి బండి భాస్కర్ రావు, సహాయ పథక అధికారి రమ, సాంకేతిక సహాయకులు, పంచాయతీ కార్యదర్శి మరియు క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

# సంపూర్ణ ఆరోగ్యం యోగాతోనే సాధ్యం

**జీవన శైలిలో యోగ ఒక భాగంగా అలవార్చుకోవాలి**
**ఆరోగ్య సంరక్షణకు యోగ ఎంతో అవసరం**
**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి. రాజ గౌడ్**



**జగిత్యాల, ఏప్రిల్ 10(నేటి మన దేశమ్ ప్రతినిధి)::**సంపూర్ణ ఆరోగ్యం యోగాతోనే సాధ్యం అని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి. రాజ గౌడ్ అన్నారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రపంచ హోమియోపతి దినోత్సవం, ఆయుష్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రం లోని ఉదయం యోగా భవన్ లో యోగా ప్రదర్శన జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి. రాజ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆనంతరం మెగా ఆయుష్ వైద్య శిబిరాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి. రాజ గౌడ్ , జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ సుజాత తో కలిసి ప్రారంభించారు. ఈ శిబిరంలో హోమియోపతి, ఆయుర్వేదం, ఇతర ఆయుష్ వైద్య విధానాల ద్వారా ప్రజలకు ఉచిత వైద్య సేవలు, ఔషధాలు అందించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి. రాజ గౌడ్ మాట్లాడుతూప్రతిరోజు ఉదయం యోగ చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, రోజువారి జీవనశైలిలో యోగ ప్రక్రియను ఒక భాగంగా అలవార్చుకోవాలని అన్నారు. ప్రజల ఆరోగ్య సంరక్షణలో ఆయుష్ వైద్య విధానాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. యోగా, ఆయుర్వేదం, హోమియోపతి వంటి సంప్రదాయ వైద్య పద్ధతులు ఆరోగ్యాన్ని కాపాడటంతో పాటు జీవనశైలిని మెరుగుపరుస్తాయని, ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ మెగా ఆయుష్ వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సులభంగా వైద్య సేవలు అందించడమే ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశ్యమని వివరించారు. ప్రజలందరూ యోగా వంటి ఆరోగ్యకరమైన అలవాట్లను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ సుజాత, అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ శ్రీనివాస్ ,వివిధ జిల్లా స్థాయి అధికారులు, సంబంధిత శాఖ అధికారులు, వైద్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సమతౌల్య ఆరోగ్యానికి హోమియోపతియే మార్గం

**జగిత్యాల శాసనసభ్యులు సంజయ్ కుమార్**



**జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ 10(నేటి మన దేశమ్ ప్రతినిధి):**సమతౌల్య ఆరోగ్యానికి హోమియోపతి మెడిసిన్ ఉత్తమమైన మార్గమని జగిత్యాల శాసనసభ్యులు డా. ఎం. సంజయ్ కుమార్ అన్నారు. మానవుని జీవన విధానంలో యోగ ఒక భాగం కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. శుక్రవారంజగిత్యాల మాతా శిశు ఆసుపత్రిలోప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆయుష్ శాఖ జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో అంతర్జాతీయ హోమియో పతి దినోత్సవం ఆయుష్ డే సందర్భంగా నిర్వహించారు . కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పాల్గొన్నారు. అంతకుముందు హోమియోపతి వైద్య సృష్టి కర్త డా. సి. ఎఫ్. ఎస్. హెన్మాన్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్ర పటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ భారతదేశ సనాతన వైద్యం హోమియోపతి అని పేర్కొన్నారు. ప్రపంచంలో మొదటి కాటరాక్ట్ చికిత్స చేసింది సుస్రుతుడనీ తెలిపారు. రోగం వచ్చాక చికిత్స కంటే రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే ప్రజలకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాల్లన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్,జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిని సుజాత,డిప్యూటీ వైద్యధికారి శ్రీనివాస్, సూపరిండెంట్ డా.కృష్ణ మూర్తి,మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా.సునీల్,,డా.నరేష్,కౌన్సిలర్ లు బోయినిపెల్లి ప్రశాంత్ రావు, దుమాల రాజ్ కుమార్,సర్పంచ్ మోహన్ రెడ్డి, మెప్మ ఏ ఓ శ్రీనివాస్,నాయకులు కోటేశ్వర రావు, ప్రవీణ్ రావు,నాయకులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హోమియోపతితో దీర్ఘకాలిక వ్యాధులు నయం

**-ప్రభుత్వ వైద్యంతోనే సంపూర్ణ ఆరోగ్యం.కలెక్టర్ రాజర్షి షా**



**అదిలాబాద్ ఏప్రిల్ 10 నేటి మనదేశమ్ ప్రతినిధి :**ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి ఆర్థికంగా నష్టపోకుండా, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న మెరుగైన వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని హమాలీవాడ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (యూపీహెచ్సీ)లో హోమియోపతి వైద్య పితామహుడు డాక్టర్ శామ్యూల్ హనీమన్ 271వ జయంతిని పురస్కరించుకుని'ప్రపంచ హోమియోపతి దినోత్సవ'వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్, జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..ఆయుష్ వైద్య విధానాలైన హోమియోపతి,ఆయుర్వేదం,యునానీ,యోగా ద్వారా దీర్ఘకాలిక వ్యాధులకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. ముఖ్యంగా ఎలోపతి మందుల వల్ల దుష్ప్రభావాలు ఎదుర్కొనే వారికి హోమియోపతి ఒక అద్భుతమైన ప్రత్యామ్నాయమని ఆయన వివరించారు. ప్రభుత్వ దవాఖానాలు,బస్తీ దవాఖానాల ద్వారా అందుతున్న ఉచిత సేవలను ప్రతి ఒక్కరూ అందిపుచ్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బండారి అనూష ,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. నరేందర్ రాథోడ్,డాక్టర్ కష్టాల చంద్రశేఖర్,వైద్యులు,అధికారుసిబ్బంది పాల్గొన్నారు.

# నూతన దంపతులకు కౌన్సిలర్ జ్యోతి తిరుపతిరెడ్డి కానుక

**- ప్రతి ఆడబిడ్డ పెళ్లికి రూ.10,016 ప్రకటన**



**వేములవాడ, ఏప్రిల్ 10: నేటి మన దేశమ్ ప్రతినిధి** వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజ్పల్లి గ్రామంలో శుక్రవారం జరిగిన వివాహ వేడుకలో 2వ వార్డు కౌన్సిలర్ ఏనుగు జ్యోతి తిరుపతిరెడ్డి నూతన దంపతులకు పెళ్లికానుకగా రూ.10,016 అందజేశారు. గడ్డం అంతగిరి--రాజేశ్వరి దంపతుల కుమార్తె అఖిల వివాహానికి హాజరైన ఆమె, నూతన వధూవరులను ఆశీర్వదించి నగదు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ వార్డు పరిధిలో జరిగే ప్రతి ఆడబిడ్డ వివాహానికి రూ.10,016 చొప్పున అందజేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గుడిసె శంకర్, మెట్ట దేవానంద్, గుడిసె సదానందం, రేగుల రాజేశం, భూపేందర్ రెడ్డి, చల్ల చంద్రయ్య, గుడిసె నాగరాజు, గుడిసె దాసు, సుద్దాల బాలయ్య, మల్లారపు తిరుపతి, విక్కుర్తి సాయి, సందరగిరి ప్రకాశ్, బావండ్ల శ్రీనివాస్, లింగంపల్లి అంజయ్య, గుండు రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# భర్త జ్ఞాపకార్థం శ్రీ విద్యాభ్యాస పాఠశాల విద్యార్థులకు సహాయం చేసిన సతీమణి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: ఏప్రిల్ 10: పినపాక నియోజకవర్గం (నేటి మన దేశం ప్రతినిధి)**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరుసింగరేణి ఏరియా ఆసుపత్రి ఉద్యోగిని యస్ బి ఉషారాణి ఔదార్యంభర్త జి రమేష్ బాబు జ్ఞాపకార్థం శ్రీ విద్యాభ్యాస పాఠశాలకు యాభై కిలోల బియ్యం, విద్యార్థులకు సహా పంక్తి భోజనాలు, స్వీట్స్ పంపిణీ మణుగూరు సింగరేణి ఏరియా ఆసుపత్రి సీనియర్ స్టాఫ్ నర్స్ ఎస్ బి ఉషారాణి ఆధ్వర్యంలో తన భర్త జి రమేష్ బాబు జ్ఞాపకార్థం శుక్రవారం సంతోష్ నగర్ లోని శ్రీ విద్యాభ్యాస పాఠశాలకు యాభై కిలోల బియ్యాన్ని విద్యార్థులకు సహా పంక్తి భోజనాలు మిఠాయిలు పంచే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు, కార్యక్రమంలో భాగంగా రమేష్ బాబు చిత్రపటానికి నివాళులర్పించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు చదువు బ్రతుక్కి దారి చూపుతుందని విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు కళలలో కూడా రాణించాలని పాఠశాలకు మంచి పేరు తేవాలని ఆమె ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో జి సింధు, కే దివ్య, కె నాగరాజు, ఎస్ శ్రీనివాస్, గోపిశెట్టి పద్మావతి పాఠశాల నిర్వాహకులు బి జగన్మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లింగాపూర్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల లో డ్యూయల్ డెస్క్ బెంచీలు అందజేత



**కామారెడ్డి,ఏప్రిల్ 10.(నేటి మనదేశమ్ ప్రతినిధి)**శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మరియు కె.పి రాజారెడ్డి జనసేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో లింగాపూర్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల లో డ్యూయల్ డెస్క్ బెంచీలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 9 వ వార్డు కౌన్సిలర్ నరేందర్ రెడ్డి, 11 వ వార్డు కౌన్సిలర్ రాణి శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owned by K.S. Rangasayi and published from # 5-5-426, M.J. Road, Hyderabad and
Printed at SKYLINE PRESS, # D.No. 5-5-426, M.J. Road, Hyderabad - 500 001 . Ph: 24734846, 9701891645, E-mail: netimanadesam96@gmail.com